రోజువారీ భక్తి
మీ అనుదిన ప్రవచనాత్మక వాక్యము

సంచిక 1

జనవరి—ఫిబ్రవరి—మార్చి 2025

# శుభసమాచారము

## రోజువారీ

**ఉచితం**

అమ్మకూడదు.

ఈ రోజువారీ సంచిక ఇప్పటికే మా భాగస్వాముల ద్వారా చెల్లింపబడినది, కాబట్టి ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

దప్పిగొనినవానికి చల్లని నీరు ఎట్లుండునో దూరదేశమునుండి వచ్చిన శుభసమాచారము అట్లుండును (సామెతలు 25:25)

Uebert & BeBe
ANGEL



# యూబర్ట్ మరియు బిబి ఏంజెల్

పూర్తి-సమయ పరిచర్యలో విస్తృతమైన అనుభవ సంపదతో, యూబర్ట్ మరియు బిబి ఏంజెల్ గార్లు దేవుని కృప(Euaggelion) యొక్క శుభవార్తను పంచుకోవడంలో మరియు ప్రవచనాత్మక పరిచర్యను ప్రపంచవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడంలో ప్రముఖ స్వరాలుగా ఉద్భవించారు. అత్యధికంగా అమ్మబడుచున్న స్పిరిచ్యువల్ వార్ఫేర్(ఆధ్యాత్మిక యుద్ధం), ప్రేయర్ బ్యాంక్స్(ప్రార్థన బ్యాంకులు), సూపర్ నేచురల్ పవర్ ఆఫ్ ది బిలీవర్(విశ్వాసి యొక్క మానవాతీతమైన శక్తి), గ్రేస్ డ్రివెన్ లైఫ్(కృపతో నడిచే జీవితం) మరియు రోజువారీ భక్తి శుభసమాచారము వంటి ప్రభావవంతమైన రచనల యొక్క రచయితలుగా, వారు క్రైస్తవ సాహిత్యానికి గణనీయమైన రచనలు చేశారు.

వారి దార్శనికత, సృజనాత్మకత మరియు క్రియాశీలక నాయకత్వానికి ప్రసిద్ధి చెందిన యుబెర్ట్ మరియు బిబి ఏంజెల్ గార్లు ఎంతో కోరుకొనబడిన సమావేశ ప్రసంగికులు. ప్రపంచ మార్గదర్శకులుగా మరియు ది గుడ్‌న్యూస్ చర్చి (స్పిరిట్ ఎంబసీ) వ్యవస్థాపకులుగా మరియు ప్రవక్త పదవిని కలిగి ఉన్నవారుగా, వారు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేశారు, శుభసమాచారము యొక్క ప్రత్యక్షత వెల్లడి మరియు దేవుని కృప యొక్క పరివర్తన శక్తిని వ్యాప్తి చేయడంలో వారు అచంచలమైన నిబద్ధతతో నడపబడ్డారు.

## రోజువారీ భక్తి శుభసమాచారము గురించి

ఈ రోజువారీ భక్తి శుభసమాచారము అత్యంత గౌరవనీయమైన క్రైస్తవ వనరు, ఇది సంవత్సరంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక సుసంపన్నతను అందించడానికి జాగ్రత్తగా వ్రాయబడింది. ప్రవక్త యూబర్ట్ ఏంజెల్ గారి ప్రత్యక్షతలు మరియు పరివర్తన బోధనలతో నాటబడి క్రీస్తు-కేంద్రీకృత జీవితం వైపు పాఠకులకు మార్గనిర్దేశం చేయడానికి ఉద్దేశించిన లోతైన అంతర్దృష్టులు, బలమైన ప్రత్యక్షతలు మరియు రోజువారీ ప్రవచన ప్రకటనలను ఇది అందిస్తుంది. త్రైమాసిక ప్రాతిపదికన ప్రచురించబడిన ఈ రోజువారీ భక్తి శుభసమాచారము, ప్రపంచవ్యాప్త పరిధిని కలిగి ఉంది, ఇది భాషాపరమైన అడ్డంకులను అధిగమించడానికి మరియు జీవితాన్ని మార్చే సందేశాలు ప్రపంచవ్యాప్తంగా అందరికీ అందుబాటులో ఉండేలా చూడటానికి బహుళ భాషలలో ఉచితంగా అందుబాటులో ఉంది.



బుధవారం, జనవరి 1

# నాశనమునకు ముందు గర్వము నడచును

1 పేతురు 5:5
చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.

'నాశనమునకు ముందు గర్వము నడచును' అనే సూక్తి క్రైస్తవ మరియు లౌకిక సమాజాలలో సమానంగా ప్రసిద్ధి చెందింది, సాహిత్య గ్రంథాలు, ప్రసంగాలు మరియు పాప్ సంస్కృతి యొక్క ఇతర మాధ్యమాలలో ప్రస్తావించబడింది, దాని మూలం మరియు అర్థం పూర్తిగా బైబిల్ సూత్రాలపై ఆధారపడి ఉంది! మీరు మీ జీవితంలో దేవుని ఆశీర్వాదాలను వాస్తవికం చేసుకోవాలనుకుంటే, మీరు గర్వం లేదా అహంకారంతో ఉండకుండా చూసుకోవాలని బైబిలు చెబుతోంది!

ఈ రోజు చాలా మంది ప్రజలు గర్విష్ఠులుగా ఉండటం అంటే ఏమిటి అనే జ్ఞానం లేకపోవడం వల్ల గర్వంతో నిండిపోతున్నారు. మీరు గర్వంతో నిండి ఉన్నప్పుడు, మీ జీవితంలో పనిచేస్తున్న దేవుని కృపను గుర్తించకుండా మీ స్వంత సామర్థ్యాలపై మీకు మితిమీరిన నమ్మకం ఉంటుంది! పై వచనము దీనికి విరుద్ధంగా, దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును అని మనకు చూపిస్తుంది. మనము నూతన సంవత్సరంలోనికి అడుగుపెడుతున్నప్పుడు, విరుగగొట్టవలసిన అతిపెద్ద సంకెళ్ళు గర్వము అనే సంకెళ్ళు. ఈ సంవత్సరం మీ సాక్ష్యాలను అడ్డుకోవటానికి గర్వాన్ని అనుమతించవద్దు. దీన మనస్సు అను వస్త్రమును ధరించుకొని, సంకెళ్ళు విరుగగొట్టువాని గా మీ సంవత్సరం యొక్క పూర్తి వ్యక్తీకరణను చూడండి.

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ నూతన సంవత్సరములో, దీనమనస్సు నా ఎదుగుదలకు సహాయపడుతుంది! నేను ఎప్పుడు గర్వము నన్ను హరించనివ్వను! నా 2025ను అడ్డుకునేందుకు ఏర్పడిన ప్రతి సంకెళ్లు యేసు నామంలో విరిగిపోయింది!

తదుపరి అధ్యయనం
సామెతలు 16:18

మీ 365 బైబిలు పఠన సవాలును ప్రారంభించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా?
నేటి మీ లేఖనము: ఆదికాండము 1–3



గురువారం, జనవరి 2

# మీ ఉదయాన్ని ఆజ్ఞాపించండి

యోబు 38:12–13
**అరుణోదయము భూమి దిగంతములవరకు వ్యాపించునట్లును, అది దుష్టులను తనలోనుండకుండ దులిపివేయునట్లును, నీ వెప్పుడైన ఉదయమును కలుగజేసితివా? అరుణోదయమునకు దాని స్థలమును తెలిపితివా?**

మీరు మీ ఉదయాన్ని ఆజ్ఞాపించగలరని మీకు తెలుసా? చాలామంది క్రైస్తవులకు, ఈ ప్రశ్న యొక్క నిజాయితీ సమాధానం 'లేదు!' బైబిలులోని అనేక సందర్భాల ద్వారా మీ రోజులను ఆజ్ఞాపించడం ప్రాముఖ్యమని వాక్యం చూపిస్తున్నప్పటికీ, దేవుడు వారిలో ఉంచిన శక్తిని గుర్తించకుండా చాలామంది ఇప్పటికీ గుడ్డిగా తమ జీవితాలను సాగిస్తున్నారు. దేవుని బిడ్డగా, మీరు మీ భవిష్యత్తులో అడుగు పెట్టక ముందే దానిని తీర్చిదిద్దే శక్తిని ఆయన మీకు ఇచ్చాడు. అయితే, మీ ఉదయాన్ని ఆజ్ఞాపించడానికి బదులుగా, మీరు మేల్కొన్న మరుక్షణమే సందేశాల కోసం మీ ఫోన్ తనిఖీని మీ ప్రాధాన్యతగా చేసుకున్నప్పుడు ఈ శక్తి పూర్తిగా గ్రహించలేరు!

ఈ రోజు నుండి, దేవుడిచ్చిన ఈ సామర్థ్యాన్ని మీ ఉదయపు దినచర్యలో ఒక ముఖ్యమైన అంశంగా చేసుకోండి. మీరు మీ రోజులను ఆజ్ఞాపిస్తున్నప్పుడు, మీ భవిష్యత్తు కోసం మీరు మార్గాన్ని నిర్దేశించడమే కాకుండా, శత్రువులు మీకు హాని చేసే అవకాశం రాకముందే మీరు వారి సంకెళ్ళను విరుగగొట్టుచున్నారు మరియు వారి ప్రణాళికలను నిరాశ పరుస్తున్నారు!

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు నుండి, దేవుడిచ్చిన ఈ సామర్థ్యాన్ని మీ ఉదయపు దినచర్యలో ఒక ముఖ్యమైన అంశంగా చేసుకోండి. మీరు మీ రోజులను ఆజ్ఞాపిస్తున్నప్పుడు, మీ భవిష్యత్తు కోసం మీరు మార్గాన్ని నిర్దేశించడమే కాకుండా, శత్రువులు మీకు హాని చేసే అవకాశం రాకముందే మీరు వారి సంకెళ్ళను విరుగగొట్టుచున్నారు మరియు వారి ప్రణాళికలను నిరాశ పరుస్తున్నారు!

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 5:3

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 4–7



శుక్రవారం, జనవరి 3

# మోకరిల్లిన శత్రువు

ఫిలిప్పీయులకు 2:10-11
అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను.

మీరు మీ జీవితంలో ఎదుర్కొనే అన్ని పరిస్థితులు, అవి పరలోకంలో ఉన్నా, భూమిమీద లేదా భూమి కింద ఉన్నా, ప్రభువైన యేసుక్రీస్తు నామమునకు మోకరించాలని బైబిల్ చెబుతోంది. అయినప్పటికీ, చాలా మంది క్రైస్తవులు యేసు నామాన్ని ఉపయోగించిన అనేక సందర్భాలను ఉదహరించవచ్చు, వారి పరిస్థితులు మారలేదు లేదా మరింత అధ్వాన్నంగా దిగజారాయి! దీనికి కారణం, అసలు అనువాదంలో 'నామము' అంటే అనోమా, అంటే స్వభావం లేదా వ్యక్తిత్వం అని అర్థం. చాలామంది దేవుని నామమును పిలుస్తున్నారు, కానీ వారి జీవితాలు ఏ రకంగానూ దైవభక్తిని ప్రతిబింబించవు.

ప్రభువైన యేసుక్రీస్తు నామము మీరు కేవలం సంకెళ్లను విరగగొట్టడానికి ఉపయోగించే సంకేతపదం కాదు కానీ మీరు పొందుకోవాలి అని ప్రయత్నిస్తున్న శక్తికి మీ జీవితం ఒక అద్దం లాగా ఉండాలి. దేవుని బిడ్డగా, మీరు క్రీస్తు స్వభావానికి అనుగుణంగా ఉండేలా నిర్ధారించుకోండి మరియు మీ జీవితంలో మోకరిల్లిన శత్రువును మీరు చూస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నా జీవితం సజీవ దేవుని ప్రతిబింబం. ఈ రోజు, నేను ప్రభువు నామాన్ని ఆయన స్వభావంలో పిలుస్తున్నాను, మరియు విరిగిపోవాల్సిన అన్నీ సంకెళ్ళు లేదా బంధకాలు ఈ రోజు విరిగిపోతున్నాయి! ఆమెన్.

తదుపరి అధ్యయనం
రోమీయులకు 14:11

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 8:1-11:9



శనివారం, జనవరి 4

# దేవుని యొక్క తప్పిదము కాదు

యిర్మీయా 1:5
గర్భములో నేను నిన్ను రూపింపకమునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడకమునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని.

మీరు దేవుని యొక్క తప్పిదము కాదు! చాలా మంది ప్రజలు తమ విలువను, వారు ఈ లోకంలోకి వచ్చిన పరిస్థితులను బట్టి లేదా వారు ఎదుర్కొన్న వాతావరణానికి అనుగుణంగా రోజువారీ జీవితాలను గడుపుతారు. అయినప్పటికీ దేవుని వాక్యము, మీరు రూపింపబడకముందే, మీ జీవితానికి ఒక స్వాభావికమైన విలువ ఇవ్వబడిందని మనకు చూపిస్తోంది. పై వచనములో, దేవుడు యిర్మీయాతో మాట్లాడుతున్నట్లు మనం చూస్తాము, తాను గర్భములో రూపింపబడకముందే జనములకు ఒక ప్రవక్తగా నియమించబడ్డారని దేవుడు అతనికి వెల్లడి పరుస్తున్నారు! అదేవిధంగా మీరు భౌతికంగా జన్మించక ముందే, దేవుడు తన వాక్యము ద్వారా మీ జీవితంపై ఉంచిన విలువను వ్యక్తపరిచాడు.

దేవుని బిడ్డగా, దేవుడు ఇప్పటికే మీ జీవితంపై ఉంచిన విలువను గుర్తించి మరియు ఆ ప్రకారం నడవాల్సిన బాధ్యత మీపై ఉంది! మీరు సంకెళ్ళను విరుగగొట్టేవారు మరియు ఆపలేని శక్తి నిలయం! మీలో ఉన్న దేవుని వరంతో ధైర్యపరచబడండి మరియు మునుపెన్నడూ లేని విధంగా దేవుని ఆశీర్వాదాలను మీరు ఈ సంవత్సరం చూస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక తప్పిదము కాదు! దేవుడు నన్ను స్వాభావిక విలువతో ఒక ప్రత్యేకమైన బహుమతిగా రూపొందించాడు. నేను నిర్భయంగా ఉన్నాను. దేవుడు నాలో నివసిస్తున్నాడు, ఈ రోజు నేను దీనిని నా సఫలత కొరకు యేసు నామములో ఉపయోగిస్తాను!

తదుపరి అధ్యయనం
కీర్తనలు 139:14

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 11:10-14:13



ఆదివారం, జనవరి 5

# అతనికి కేవలం మూడు రోజులు ఇవ్వండి

లూకా 22:53-54
**నేను అనుదినము మీచెంత దేవాలయములో ఉన్నప్పుడు మీరు నన్ను పట్టుకొనలేదు; అయితే ఇది మీ గడియయు అంధకార సంబంధమైన అధికారమును అనెను. వారాయనను పెట్టి యీడ్చుకొనిపోయి ప్రధానయాజకుని యింటిలోనికి తీసికొనిపోయిరి. పేతురు దూరముగా వారి వెనుక వచ్చుచుండెను.**

యేసుక్రీస్తు అప్పగించబడి మరియు ఆయనను నిర్బంధించిన తర్వాత పై వచనం అనుసరిస్తుంది. ఆ నిమిషంలో ఒక ఆధ్యాత్మిక సత్యం బహిర్గతమవుతుంది! ప్రభువైన యేసు, "ఇది మీ గడియయు అంధకార సంబంధమైన అధికారమును" అని అనెను. శత్రువులు తాము గెలిచామని భావించిన ఒక సందర్భాన్ని ప్రభువైన యేసు అంగీకరించడం లోతైనది కాదా? దేవుని దివ్య ప్రణాళికలో వారు తమ పాత్రలను పరిపూర్ణంగా పోషించారని వారికి పెద్దగా తెలియదు. కేవలం మూడు రోజుల్లో, పునరుత్థానమైన, మహిమపరచబడిన దేవుని కుమారుడు, ఆయనకు వ్యతిరేకంగా ప్రణాళికలు రచించిన వారితో సహా అందరికీ కనిపించేలా ప్రదర్శించబడ్డాడు!

మీ జీవితంలో కొన్నిసార్లు, శత్రువు గెలిచినట్లు అనిపించే పరిస్థితులలో మిమ్మల్ని మీరు కనుగొనవచ్చు. అయినప్పటికి ఆ గడియయు అంధకార సంబంధమైన అధికారమును, మీ పదోన్నతి కొరకు ఒక పెద్ద ప్రణాళికలో భాగంగా ఉన్నాయి! దేవుణ్ణి విశ్వసించండి మరియు ఆయన మీ జీవితాన్ని పూర్తిగా మెరుగైన దాని కొరకు మార్చడాన్ని సాక్ష్యమివ్వండి! మృత్యువును దాని ముఖంలోకి చూస్తూ దానిని జయించిన దేవునిపై విశ్వాసం కలిగి ఉండండి. మునుపెన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం సంకెళ్ళు విరిగిపోవడం మీరు చూస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

మండుతున్న జ్వాలల నుంచి లేచిన నిప్పురవ్వలా, నేను ఈ సంవత్సరం కొత్త శిఖరాలకు చేరుకుంటున్నాను. నా గమ్యాన్ని విఫలము చేయడానికి ఉద్దేశించిన శత్రువు యొక్క ఏ ప్రణాళికైనా ఈ రోజు నిశ్శబ్దం చేయబడింది! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 30:11-12

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 14:14-18:8




సోమవారం, జనవరి 6

# విస్మయాలు లేవు

కీర్తనలు 91:11-12
**నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్నుగూర్చి తన దూతలను ఆజ్ఞాపించును;నీ పాదములకు రాయి తగులకుండవారు నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొందురు**

దేవుడు మీరు జీవించాలని ఉద్దేశించిన జీవితం, శత్రువుల ఏ దాడి కుడా మిమ్మల్ని విస్మయానికి గురి చేయలేని జీవితమని నేను మీకు చెబితే? ఒక క్రైస్తవునిగా, మీరు ఎప్పటికీ దెయ్యం యొక్క దాడులకు అంధుడిగా ఉండలేరు. దేవుడు తన దూతలకు మీ గురించిన బాధ్యతలు అప్పగించాడు, అంటే కీడు నుండి మీ శాశ్వత రక్షణను నిర్ధారించడానికి వారు నిరంతరం పనిచేస్తున్నారు!

సజీవుడైన దేవుని బిడ్డగా, భయము లేదా ఆందోళన వంటి విషయాలు మీ రోజులను కృంగదీయడానికి మీరు ఎన్నడూ అనుమతించలేరు, ఎందుకంటే దేవుడు మీ జీవితానికి సంబంధించిన ప్రతి విషయంలోనూ భద్రతా జాగ్రత్తలను తీసుకున్నాడు. మీరు భయంతో జీవితాన్ని గడుపుతున్నప్పుడు, క్రీస్తులో మీకు దేవుడు అనుగ్రహించిన రక్షణను మీరు బలహీన పరుచుచున్నారు మరియు దెయ్యం మిమ్మల్ని ఉపయోగించుకోవడానికి అవకాశమిస్తున్నారు. మనము ఒక ప్రవచించిన సంవత్సరములో ఉన్నాము, సంకెళ్ళు మీ ఆజ్ఞకు విరగడం తప్ప వేరే మార్గం లేదు. అత్యున్నత స్థాయి భద్రతా వ్యవస్థ కంటే మరింత అప్రమత్తంగా ఉన్న దేవుడిని మీరు సేవిస్తున్నారనే నిరంతర వాస్తవంలో నడవండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఎన్నడూ అంధత్వంలో వుండను, భయము మరియు ఆందోళన నా జీవితాన్ని ఎప్పుడూ బాధించవు. నా కోసం నిరంతరం 24/7 పని చేసే దేవుని దేవదూతలు ఉన్నారు. నేను ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే దేవుడిని సేవిస్తున్నాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 3:3

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 18:9-21:21



నేటి మీ లేఖనము: ఆదికాండము 18:9–21:21

# ద్రాక్షతోటలో తీగెలు

యోహాను 15:5
ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.

దేవుని బిడ్డగా, మీరు ఒక పరిపూర్ణ ద్రాక్షావల్లితో అనుసంధానించబడిన ఒక తీగె! వృక్ష శాస్త్ర అధ్యయనంలో (మొక్కలు మరియు వాటి పర్యావరణం యొక్క పరిశోధన), ద్రాక్షావల్లి దాని తీగెల యొక్క సఫలత కొరకు నీరు మరియు పోషకాలను అందిస్తుంది. అదేవిధంగా, శాశ్వత ద్రాక్షావల్లియైన యేసుక్రీస్తు యొక్క తీగెలుగా, ఆయన తన పిల్లలకు జీవ జలమును మరియు మన శరీరములో స్వస్థతను అనుగ్రహిస్తాడు! మీరు ఎవరి ద్రాక్షావల్లికి చెందినవారో తెలిస్తే, అనారోగ్యం లేదా వ్యాధులు మీ శరీరాన్ని బాధించడాన్ని మీరు అనుమతించరు. క్రీస్తు జీవము మీలో ఉందని బైబిలు చూపిస్తుంది; కాబట్టి, శత్రువు మిమ్మల్ని ఏమి చేయడానికి ప్రయత్నిస్తాడో అని భయపడవద్దు.

బైబిలులో, అపొస్తలుడైన పౌలు ఈ రోజు లేఖనాన్ని ప్రతిధ్వనిస్తున్నాడు: "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను." ఒక తీగెగా, దేవుడు తనకు ఇచ్చిన బలమువలన ఏదైనా చేయగల సామర్థ్యం తనకు ఉందని అతను గుర్తించాడు. మీరు ఎవరితో అనుసంధానించబడ్డారో గుర్తించడం ద్వారా ఈ రోజు మీ అపరిమిత అవకాశాలను మరియు శక్తిని గ్రహించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను దేవుని శాశ్వత ద్రాక్షావల్లిలో ఒక తీగెను; నా బలమునకు ఆధారం ఆయన నుండి వస్తుంది. ఈ రోజు నా మార్గములో నాకు ఎదురయ్యే ఏ సవాలు గురించి నేను ఆందోళన చెందను. యేసుక్రీస్తు అనే గొప్ప ద్రాక్షావల్లితో నేను మంచిగా అనుసంధానించబడి ఉన్నాను!

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 4:13

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 21:22–24:27



బుధవారం, జనవరి 8

# సమస్తమును మహిమ కొరకు

1 కొరింథీయులకు 10:31
**కాబట్టి మీరు భోజనముచేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి.**

ఈ వచనము ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులలో చాలా ప్రసిద్ధి చెందినప్పటికీ, చాలామంది దీనిని ఆచరణలో పెట్టలేకపోతున్నారు! లేఖనం చాలా సులభంగా కనిపించినప్పటికీ, చాలా శక్తివంతమైన మరియు లోతైన సందేశాన్ని కలిగి ఉంది; ఆయన మహిమ కొరకు సమస్తమును సమర్పించడానికి మీరు నిజంగా నిర్ణయం తీసుకున్నారా? దేవుని మహిమ కొరకు మీ జీవితాన్ని జీవించడం అనేది చర్చి కార్యక్రమాలలో పాల్గొనడం లేదా ప్రతి ఆదివారం ఆరాధనలకు హాజరుకావడం కంటే ఎక్కువ, అది మీ జీవితంలోని ప్రతి అంశంను క్రీస్తు అధికారమునకు సమర్పించడానికి ఎంచుకోవడం!

బైబిలులోని అనేక సందర్భాలు ఇలా చూపిస్తున్నాయి, మీరు దేవునికి సమర్పించనిది ఏది అయినా, దానిని దయ్యం ఉపయోగించి మీ గమ్యాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తుంది! మీ ఆసక్తులలో, వివాహంలో, వ్యాపారంలో, మీకు సంబంధించిన ఏ విషయంలోనైనా దేవుణ్ణి భాగస్వామ్యం చేయడం ఆచరణలో పెట్టండి. అలా చేయడం ద్వారా, మీరు అన్ని రకాల బంధకాలను విరుగగొట్టే సామర్థ్యాన్ని పొందుతారు మరియు శత్రువు మిమ్మల్ని తారుమారు చేయడం లేదా మీపై దాడి చేయడానికి ఎటువంటి అవకాశం ఇవ్వరు.

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు నేను నా సమస్త జీవితాన్ని దేవునికి సమర్పించాలని నిర్ణయించుకున్నాను. ఇది మొదలుకొని, నేను చేసే ప్రతి పని ఆయన మహిమ కొరకు మాత్రమే. నా ప్రణాళికలను దేవునికి తెలియజేయడం ద్వారా నా విజయం ఖాయం.

**తదుపరి అధ్యయనం**
సామెతలు 16:3

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 24:28-26:35



గురువారం, జనవరి 9

# మీ హృదయాన్ని వినండి

యిర్మీయా 17:9
**హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?**

మీ హృదయాన్ని వినండి లేదా మీ హృదయాన్ని అనుసరించండి వంటి మాటలు విస్తృతంగా ప్రసిద్ధి చెందినప్పటికీ, అవి బైబిల్ సంబంధమైనవి కాదని, అవి క్రీస్తుతో మీ నడకలో మీకు సహాయపడవు అని తెలుసుకోవడం ఆశ్చర్యకరంగా ఉండవచ్చు! ఇటువంటి సామెతలు దేవుడు మీలో ఉంచిన శక్తిని తగ్గించడానికి సాహిత్యం, పాటలు లేదా కవిత్వంగా ఈ లోక సంబంధమైన మాధ్యమాల ద్వారా నెట్టబడతాయి. పై వచనము, హృదయము అన్నిటికంటె, అవును కొన్ని కాదు లేదా చాలా కాదు, కానీ అన్నింటికీ మించి మోసపూరితమైనది అని తెలియజేస్తోంది.

దేవుని బిడ్డగా, మీరు మీ హృదయాన్ని మీ జీవిత ఎంపికలపై లేదా సంక్షోభాల ప్రతిస్పందనలపై నిర్దేశించడానికి మీరు అనుమతించరు. హృదయము ఘోరమైన వ్యాధికలది మరియు మీరు దానిని వింటే, మీకు తెలియకుండానే శత్రువు యొక్క ప్రణాళికకు మిమ్మల్ని మీరు అప్పగించుకుంటారు. బదులుగా, జీవితంలోని సుఖదుఃఖాలను అధిగమించడానికి మార్గదర్శకుడుగా మీలో ఉన్న దేవుని ఆత్మచే నడిపించబడండి. ప్రభువును మరియు ఆయన వాక్యాన్ని మాత్రమే అనుసరించుట నేర్చుకొనండి, మరియు హృదయ భావాలు లేదా భావోద్వేగాలచే ఆధిపత్యం లేని జీవితాన్ని గడపండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నాలో ఉన్న దేవుని ఆత్మ ద్వారా మాత్రమే నడిపించబడాలని ఎంచుకున్నాను మరియు నేను మోసమును తిరస్కరిస్తున్నాను. ఈ రోజు నా మార్గంలో నిలబడటానికి ధైర్యం చేసే ప్రతి పర్వతము యేసు యొక్క శక్తి ద్వారా తొలగించబడింది. నేను దైవిక మార్గదర్శకత్వంలో నడుస్తూ ప్రతి అవరోధాన్ని మరియు శత్రు ప్రణాళికను అణచివేస్తున్నాను. యేసు శక్తివంతమైన నామములో విజయము నాదే! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 32:8

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 27-29



శుక్రవారం, జనవరి 10

# హింసించబడ్డారు కానీ ప్రసిద్ధి కాలేదు

గలతీయులకు 1:10
ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించు కొన జూచుచున్నానా దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరు చున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును.

నేడు చాలా మంది ప్రసిద్ధి పొందేందుకు లేదా తమను ఇష్టపడేలా, ఇతరులను సంతృప్తి పరచడానికి అలవాటు పడుతున్నారు. అయితే మునుపటి దినాలలో, చాలామంది అపొస్తలులు, ప్రవక్తలు మరియు క్రైస్తవ ప్రపంచంలో గౌరవించబడిన బైబిలులోని వ్యక్తులు దేవునిపై విశ్వాసం కలిగి ఉన్నందుకు తీవ్రంగా హింసించబడ్డారు! విస్తృతంగా ప్రసిద్ధి చెందడం చెడు కానప్పటికీ, మీరు పొందే ప్రఖ్యాతి క్రీస్తు శరీరములో మీరు చేసిన ప్రభావితం ద్వారా పొందండి.

అపొస్తలుడైన పౌలు రోమా చెరలో ఉన్నప్పుడు అనేక క్రొత్త నిబంధన గ్రంధాలను వ్రాశాడు. యిర్మీయా తన ప్రవచనాల కొరకు నిరంతరం దాడి చేయబడ్డాడు మరియు ద్వేషించబడ్డాడు, తనకు సన్నిహితులైనవారిచే కూడా. యోహాను ప్రకటన గ్రంధాన్ని పత్మాసు ద్వీపములో బందీగా ఉన్నప్పుడు వ్రాశాడు. ఈ బైబిలు వీరులు కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, వారి యొక్క ప్రాబల్యం వేల సంవత్సరాలు కొనసాగింది! దేవుడితో మీ నడక ప్రజాదరణ పోటీ కాదు; అది నశించిపోతున్న లక్షలాది మంది ఆత్మలపై నిజమైన ప్రభావాన్ని చూపే అవకాశం. మీ సమాజంలో, పనిప్రాంతంలో లేదా పాఠశాలలో సంకెళ్ళను విచ్ఛిన్నం చేయండి. యేసుక్రీస్తు కొరకు మార్పు తీసుకురావడానికి ఈ రోజును ఎంచుకోండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను సంకెళ్ళను విరుగగొట్టడానికి మరియు జీవితాలను మార్చడానికి ఉద్దేశించబడ్డాను. జనులు నాలోని దేవుని వరమును సాక్ష్యమిస్తారు మరియు నేను పరలోకంలో ఒక ప్రముఖుడిని. ఆయన కృపతో నేను ప్రతికూల పరిస్థితులను జయించి, అనేకులను రక్షణ వైపు నడిపిస్తాను. యేసు నామములో ఆయన రాజ్యము కొరకు విజయము మరియు ప్రభావమును ప్రకటిస్తున్నాను. ఆమెన్!

**తదుపరి అధ్యయనం**
1 థెస్సలొనీకయులకు 2:4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 30:1–31:42



శనివారం, జనవరి 11

# సత్యము తప్ప మరేమీ లేదు

యోహాను 17:17
**సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము.**

దేవుని ఉనికిని రుజువు చేయడానికి బైబిల్లో ఏ వచనమూ ప్రయత్నించదు ఎందుకంటే ఇది ఒక సత్యము! మీరు నమ్మకపోతే, దీనికి విరుద్ధంగా నిరూపించాల్సిన బాధ్యత మీపై ఉంది. దేవునిలో లేదా ఆయన మార్గాల్లో నడచుట విషయానికి వస్తే, మీరు సత్యాన్ని పరీక్షించరని మీరు తెలుసుకుంటారు; మీరు దానిని అనుసరిస్తారు! మీరు వ్యాయామ శాలలోకి ప్రవేశించినప్పుడు, మీరు బరువులతో వ్యాయామం చేయడం వల్ల మీ కండరాలు అభివృద్ధి చెందుతాయో లేదో అని తనిఖీ చేయరు. అది తెలిసే మీరు లోపలికి ప్రవేశిస్తారు! మీరు బరువులను పరీక్షించరు; బదులుగా, మీరు బరువుల గురించి నేర్చుకున్నదాన్ని అనుసరిస్తారు.

"దేవుడు దేవుడైతే, ఆయన నన్ను స్వస్థపరచాలి", లేదా "దేవుడు అలా చేస్తాడో లేదో చూడటానికి నేను ప్రార్థిస్తున్నాను" వంటి మాటలు చర్చిలో సర్వసాధారణంగా మారాయి. దేవుని వాక్యము సత్యము తప్ప మరేమీ కాదని మీరు గ్రహించినప్పుడు, సందేహం తొలగిపోతుంది! ఈ రోజు ఈ వాస్తవంలో నడుచుకోవడానికి ఎంచుకోండి, మరియు మీరు విరుగగొట్టడానికి ప్రయత్నిస్తున్న అతిపెద్ద సంకెళ్ళు వేడి కత్తితో కోయబడిన వెన్న వలె పడిపోవడాన్ని మీరు చూస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుని వాక్యము పరిపూర్ణ సత్యము! మార్పులేని ఈ వాక్యము ద్వారా, ప్రతి సంకెళ్ళను ఇప్పుడే విరిగిపోమని యేసు నామములో నేను ఆజ్ఞాపిస్తున్నాను! ప్రతి బంధకం నుంచి విముక్తి నాదే; స్వస్థత నా శరీరం నుండి ప్రవహిస్తుంది. నాకు విరోధముగా రూపించబడిన యే ఆయుధమును వర్ధిల్లదు, న్యాయవిమర్శలో నాకు వ్యతిరేకంగా లేచే ప్రతి నాలుక ఖండించబడుతుంది. నేను దైవానుగ్రహం, సమృద్ధి ఆశీర్వాదాలు మరియు అద్భుతమైన విజయాలతో నడుస్తాను. యేసు నామములో రోజు ముగిసే నాటికి నేను సాక్ష్యమిస్తాను!

**తదుపరి అధ్యయనం**
యోహాను 14:6

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 31:43-34:31



ఆదివారం, జనవరి 12

# దేవుని సాక్షుల రక్షణ

ఆదికాండము 12:3
నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమియొక్క సమస్తవంశములు నీయందు ఆశీర్వదించబడునని అబ్రాముతో అనగా

నేరస్తుల న్యాయ మరియు చట్ట అమలులో, సాక్షుల రక్షణ అనే కార్యక్రమం ఉంది! సాక్షుల రక్షణ, లేదా అమెరికాలో ఉన్న WITSEC, ప్రమాదంలో ఉన్న సాక్షులను రక్షిస్తుంది. ఈ కార్యక్రమంలో, శత్రువు యొక్క దృష్టి నుండి మిమ్మల్ని దాచడానికి మీకు ఒక కొత్త గుర్తింపు ఇవ్వబడుతుంది; ఇది ప్రతీకారం లేదా హాని భయం లేకుండా సాక్ష్యం చెప్పడానికి సాక్షులను ప్రోత్సహిస్తుంది.

దేవుని బిడ్డగా, మీరు ఆయన మహిమకు సాక్షులు! మీరు మీ జీవితాన్ని ఆయనకు ఇచ్చినప్పుడు, మీరు ఒక నూతన గుర్తింపును పొందారు మరియు శత్రువు దృష్టి మళ్ళించబడింది. దేవుని మహిమకు సాక్షిగా, అబ్రాహాముకు వ్యతిరేకంగా పోరాడినవారు దైవిక ప్రతీకారాన్ని ఎదుర్కొన్నారు, మరియు ఆయనను ఆశీర్వదించినవారు ఆశీర్వదించబడ్డారు. అదేవిధంగా, మీరు పరలోకరాజ్యం యొక్క 24/7 నిఘా క్రింద ఉన్నారు. మీకు ఎవరూ హాని చేయలేరని తెలుసుకొని దేవుని యొక్క కృపను గురించి స్వేచ్ఛగా సాక్ష్యమివ్వండి. ప్రతి సంకెళ్ళను విరుగగొట్టండి, భయము నుండి విముక్తి పొందండి; అపవాది ఇప్పుడు మిమ్మల్ని పట్టుకోలేడు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను దేవుని యొక్క సాక్షుల రక్షణ కార్యక్రమంలోకి ప్రవేశించాను. నేను దేనికి భయపడాలి? నా పాత గుర్తింపు తుడిచివేయబడింది, మరియు శత్రువు యొక్క కళ్ళు నా జీవితం నుండి మళ్ళించబడ్డాయి! దేవుని దివ్య రక్షణలో నేను తాకబడనివాడను. ఆయన దూతలు నన్ను చుట్టుకొనియున్నారు ఆయన అనుగ్రహం నాకు ముందు నడుచుచున్నది. నాకు ఎటువంటి హాని జరగదని తెలుసుకొని, దేవుని మంచితనానికి సాక్ష్యమివ్వడానికి నేను ధైర్యాన్ని ప్రకటిస్తున్నాను. నేను ప్రశాంతంగా, విజయంతో మరియు అచంచలమైన ఆత్మవిశ్వాసంతో నడుస్తాను. నా జీవితం ఇప్పటి నుండి సాఫీగా సాగుతోంది. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
రోమీయులకు 8:31

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 35:1-37:24



సోమవారం, జనవరి 13

# నిన్నటి రోజు గడిచిపోయింది

యెషయా 43:18-19
**మునుపటివాటిని జ్ఞాపకము చేసికొనకుడి; పూర్వకాలపు సంగతులను తలంచుకొనకుడి. ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను.**

మీరు నిన్నటి రోజును మార్చలేరు, కానీ మీ రేపటిని మార్చగల ఏదో ఒకటి ఈరోజు మీరు చేయవచ్చు! మీరు గతంలో చేసిన తప్పులను మార్చలేనప్పటికీ, భవిష్యత్తులో కొత్త అవకాశాలను తీసుకురావడానికి ఈ రోజు మిమ్మల్ని మీరు పునఃస్థాపించుకోవచ్చు. దేవుడు ఒక నూతనక్రియ చేయుచున్నాడు, మరియు ఆయన స్వరాన్ని వినడం మీ కర్తవ్యం! మీ జీవితానికి దేవుని ఉద్దేశ్యం ఉందని నమ్మండి! మీరు ఒక తల్లిదండ్రుల తప్పిదము అయి ఉండవచ్చు, కానీ మీరు దైవిక తప్పిదము కాదు. మీరు మనుష్యులచే విసర్జింపబడి మరియు తిరస్కరించబడి ఉండవచ్చు, కాని దేవుడు మిమ్మల్ని ఎన్నడూ మరియు ఎప్పుడు తిరస్కరించడు. ఆయన మీరు జన్మించకముందే మీ విజయానికి తగిన ఏర్పాట్లు చేశాడు.

గతాన్ని గతంలో విడిచిపెట్టడం నేర్చుకోండి! మీరు ఎవరో మీ తప్పులు నిర్వచించడాన్ని నిరాకరించండి. మీరు క్రీస్తులో ఒక నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో సమస్తము క్రొత్త వాయెను. మీరు మీ గతం నుండి ఏ సంకెళ్లతో నడుస్తున్నారో, వాటిని ఇప్పుడు విరుగగొట్టండి. మీరు సంకెళ్లు విరుగగొట్టువారు.

ప్రవచనాత్మక ప్రకటన
దేవుడు నా జీవితంలో ఒక నూతనక్రియ చేశాడు! నా గతం ఇక ఉనికిలో లేదు; నిన్న ఎప్పుడో గడిచిపోయింది. హల్లెలూయా! నేను అసమాన పురోగతి మరియు అపారమైన ఆశీర్వాదాలను పలుకుతున్నాను. 2025, యేసు నామములో నా విజయవంతమైన భవిష్యత్తును తీసుకురా! ఆమేన్.

**తదుపరి అధ్యయనం**
2 కొరింథీయులకు 5:17

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 37:25-40:8



మంగళవారం, జనవరి 14

# జ్ఞానములోని శక్తి

Hosea 4:6 (KJV)
హోషేయా 4:6
నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండ నేను నిన్ను విసర్జింతును; నీవు నీ దేవుని ధర్మశాస్త్రము మరచితివి గనుక నేనును నీ కుమారులను మరతును.

క్రీస్తు తన వాక్యములో చెప్పిన విషయాలన్నిటిలో సగటు క్రైస్తవుడు కేవలం పైపైన మాత్రమే పొందు కోవడం మిమ్మల్ని ఆశ్చర్యపరచవచ్చు. కారణం ఏమిటంటే: చాలా మంది దానిని అస్సలు చదవరు! ఈ రోజు మీరు ఎదుర్కొంటున్న 100% సమస్యలకు సమాధానం ఆయన వాక్యములో ఉంది, కానీ మీరు దానిని చదవనంత వరకు, మీరు అవిశ్వాసుల మాదిరిగా సమస్యలను ఎదుర్కొంటూనే ఉంటారు. దేవుడు మనకు చెప్తున్నాడు, తన ప్రజలు జ్ఞానములేనివారై నశించిపోతున్నారని, అపవాది శక్తిమంతుడు కావడం వల్ల లేదా తన పిల్లలు పాపం చేయడం వల్ల కాదు కానీ ఆధ్యాత్మిక సత్యాల గురించిన అజ్ఞానం వల్ల మాత్రమే.

ఇది సంకెళ్ళు విరుగగొట్టువాని యొక్క సంవత్సరము కానీ ఆ వాస్తవికతను గ్రహించాలంటే దేవుని వాక్యము అవసరం. ఈ రోజు, దేవుని వాక్యాన్ని ప్రతిరోజూ చదవాలని నిర్ణయం తీసుకోండి, దాని యొక్క పరివర్తన శక్తి ద్వారా ప్రతి పదం, అక్షరం, పదబంధంతో మీ జీవితాన్ని మార్చడానికి అనుమతించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను దేవుని వాక్యాన్ని ప్రేమిస్తున్నాను! ఈ సంవత్సరం నా విజయం దేవుని వాక్యము యొక్క లోతైన జ్ఞానం మీద ఆధారపడి ఉంది. దేవుని వాక్యము నుండి నా జీవితానికి లోతైన అవగాహన, జ్ఞానము మరియు ప్రత్యక్షతలు పలుకుతున్నాను. నేను మానవాతీతమైన శక్తి, అచంచల విశ్వాసం, అపరిమితమైన కృపను పొందుకుంటున్నాను. దేవుని వాగ్దానాలు ప్రత్యక్షమవడాన్ని నేను చూస్తున్నాను, మరియు నేను ఇప్పటి నుండి నా జీవితంలో ఆయన మంచితనము మరియు శక్తికి సాక్ష్యమిస్తున్నాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 4:12

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 40:9–42:28



బుధవారం, జనవరి 15

# మీరు కలల వేటగాడు కాదు

గలతీయులకు 2:20
నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను.

యేసు క్రీస్తు మీ కలలను నిజం చేయడానికి రాలేదు! ప్రతిరోజూ ప్రజల కలలను నెరవేర్చినందుకు ఆయనను మనం స్తుతిస్తున్నాం, కృతజ్ఞతలు తెలుపుతున్నాం, అయితే, మన జీవితాల్లో ఆయన పాత్రను లేఖనాలు ఎలా ప్రదర్శిస్తాయో అర్థం చేసుకోవడానికి ఇది ఒక చిన్న స్థాయి. దేవుడు మిమ్మల్ని సంతృప్తి పరచడానికి జీవించడం లేదు; బదులుగా, మీరు ఆయనను సంతృప్తి పరచడానికి జీవిస్తున్నారు. దేవుని బిడ్డగా, మీరు ఆయనను మీపై ప్రభువుగా గుర్తించాలి!

మీ జీవితమును గురించిన మీ కోరికలన్నీ దేవుని చిత్తానికి అనుగుణంగా ఉండే స్థితికి చేరుకోవాలి. పౌలు "ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు!" అని చెప్పగలిగే స్థాయికి చేరుకున్నాడు. తన జీవితంపై క్రీస్తు నాయకత్వాన్ని గుర్తించిన ఫలితంగా, క్రీస్తు తన కోరికలను అతని ద్వారా అమలు చేస్తున్నారని మరియు నెరవేరుస్తున్నాడని ధైర్యంగా చెప్పగలిగాడు. మీరు కలల వేటగాడు కాదు; శత్రువుల బారి నుండి మిమ్మల్ని రక్షించిన వ్యక్తిని సంతృప్తి పరచడానికి మీరు జీవితాన్ని గడుపుతున్నారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నా జీవితంలోని ప్రతి అంశానికి దేవుడే ప్రభువు! నా కోరికలన్నీ ఆయన కోరికలే. నేను ఆయన రాయబారిగా ఉండటానికి ఆశీర్వదించబడ్డాను, ఆయన చిత్తాన్ని నెరవేర్చే అధికారం నాకు ఉంది. ఆయన ఉద్దేశం నన్ను నడిపిస్తుంది, ఆయన ఆత్మ నాకు మార్గనిర్దేశం చేస్తుంది, ఆయన ప్రేమ నన్ను బలపరుస్తుంది. నేను చేసే ప్రతిపనిలో ఆయనను మహిమపరచడానికే జీవిస్తాను!

**తదుపరి అధ్యయనం**
కొలొస్సయులకు 3:3-4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 42:29-45:15



గురువారం, జనవరి 16

# ప్రార్థన శక్తిని కలిగివుంది

ఫిలిప్పీయులకు 2:13
**ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే.**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది క్రైస్తవులకు, ప్రార్థన అనేది నిద్రించడానికి లేదా భోజనానికి ముందు చెప్పబడే ఒక అర్థరహిత ఆచారంగా మారింది. ఇది దేవుడు ఉద్దేశించిన దానికంటే మించినది కాదు! ప్రార్థన అనేది దినములో అన్ని సమయాలలో చేయవచ్చని, బైబిలులో దేవుడు తెలియజేస్తున్నాడు. మీరు మీ పనికి వెళ్తున్నా, భోజనం చేస్తున్నా, లేదా టీవీ చూస్తున్న, ప్రార్థించకూడని సమయం అంటూ ఏది లేదు!

ఈ రోజు వాక్యము, మీలో జరుగుతున్న ఒక నిర్దిష్టమైన 'కార్యము' గురించి మాట్లాడుతుంది అది మీరు దేవునికి అత్యుత్తమంగా ఉండేందుకు వీలు కల్పిస్తుంది. ప్రార్థించమని మిమ్మల్ని బలవంతం చేస్తున్న దేవుని శక్తిని నిర్లక్ష్యం చేయవద్దు. మీరు నిర్లక్ష్యం చేస్తున్నప్పుడు, ప్రార్థన నుండి మిమ్మల్ని దూరం చేసే శక్తి కూడా ఉందని తెలుసుకోండి. దైవత్వంతో సంభాషించడంలో రూపాంతరం చెందే శక్తి ఉందని దెయ్యానికి తెలుసు; అందుకే అలా చేయకుండా మిమ్ములను అడ్డుకోవడానికి ఏమైనా చేస్తాడు! ప్రార్థనలోని శక్తిని గుర్తించండి, మరియు సంకెళ్ళు చచ్చిన ఈగల్లాగా పడుట మీరు సాక్ష్యమివ్వండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ప్రార్థిస్తున్నప్పుడు, సంకెళ్ళు ఒకదాని తరువాత ఒకటి విరిగిపోతున్నాయి. ఆత్మలు దేవుని రాజ్యంలోకి ప్రవేశిస్తున్నాయి, మరియు దేశ నాయకులు మార్చబడుతున్నారు. నా ప్రార్థనలో శక్తి ఉంది, మరియు నేను ఆజ్ఞాపించే ప్రతిదీ నెరవేరుతుంది! దేవుని సంకల్పం నా ద్వారా నెరవేరుతుంది, మరియు నా జీవితంలోని ప్రతి అంశంలోనూ ఆయన దయా సంకల్పము నెరవేరుతోంది. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
యాకోబు 5:14-16

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 45:16-48:7



శుక్రవారం, జనవరి 17

# సేవకుడి ఆకాంక్ష

యెషయా 54:16-17
ఆలకించుము, నిప్పులూది తన వృత్తికి తగినట్టుగా పనిముట్టుచేయు కమ్మరిని సృజించువాడను నేనే నాశనము చేయుటకై పాడుచేయువాని సృజించువాడను నేనే. నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు న్యాయవిమర్శలో నీకు దోషారోపణచేయు ప్రతివానికి నీవు నేరస్థాపన చేసెదవు యెహోవాయొక్క సేవకుల నీతి నావలన కలుగుచున్నది; ఇది వారి స్వాస్థ్యము,ఇదే యెహోవా వాక్కు.

దేవుడు వాక్యములో, ఆయన సేవకులు ఈ జీవితంలో ఏమి ఆశించాలో ఖచ్చితంగా వివరించాడు! అయినప్పటికీ, చాలామంది క్రైస్తవులు తమ అను దిన జీవితంలో ఈ ప్రయోజనాలను అనుభవించడం లేదు. దీనికి సాధారణమైన కారణం, చాలామంది క్రీస్తులోని తమ వారసత్వాన్ని తెలుసుకోవడానికి ఆయన వాక్యాన్ని తగినంతగా చదవడం లేదు! మీరు తిరిగి జన్మించిన మరుక్షణం, క్రీస్తు మీకు అనుగ్రహించిన సమస్తము ఆయన వాక్యంలో స్పష్టంగా వ్రాయబడి ఉంది. ఈ రోజు మరింత లోతుగా పరిశీలించండి మరియు ఆయన మిమ్మల్ని ఎవరినిగా సృష్టించాడు అనే వాస్తవంలో నడవండి.

దేవుని బిడ్డగా, నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు మరియు న్యాయవిమర్శలో నీకు దోషారోపణచేయు ప్రతివానికి నీవు నేరస్థాపన చేసెదవు! ఇది దేవుని సేవకుడి ఆకాంక్షగా ఉండాలి. మీరు సంకెళ్ళు విరుగగొట్టువారు; ఈ సంవత్సరం సాధారణమైన వాటి కొరకు ఆశించకుండా, అసాధారణమైన జీవితాన్ని జీవించడం ప్రారంభించండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నాకు లేదా నా కుటుంబానికి ఏ ఆయుధమూ హాని కలిగించదు! నన్ను నిందించువారు అబద్ధికులుగా తొలగించబడుదురు. నేను దేవుని యొక్క తిరుగులేని వాక్యములో నాటబడి ఉన్నాను, మరియు ఆయన దైవిక సంరక్షణ ద్వారా, నేను ఏ దాడికైనా అజేయుడిని. దేవుని వాగ్దానాలు నా కవచం, ఆయన విశ్వాస్యత నా కోట మరియు శత్రువు యొక్క ప్రతి ప్రణాళిక విఫలమైంది! ఆమేన్.

**తదుపరి అధ్యయనం**
యోహాను 10:28-30

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ఆదికాండము 48:8-50:26; నిర్గమకాండము 1



శనివారం, జనవరి 18

# దిద్దుబాటు యొక్క ప్రాముఖ్యత

హెబ్రీయులకు 12:6

**నా కుమారుడా, ప్రభువుచేయు శిక్షను తృణీకరించకుము ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తానుస్వీకరించు ప్రతి కుమారుని దండించును**

రు ఎప్పుడైనా కలుసుకునే అత్యంత దయ్యుముపట్టిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఉపదేశమును ద్వేషించు వ్యక్తి! దేవుడు తాను ప్రేమించు వానిని శిక్షించును అని పై లేఖనం చెబుతోంది. మీ పాస్టరు, అపొస్తలుడు, ప్రవక్త లేదా విశ్వాసిగా మీరు గౌరవించే వ్యక్తి ఎవరైనా మిమ్మల్ని సరిదిద్దడానికి భయపడితే మీరు చాలా ప్రమాదకరమైన మరియు అస్థిరమైన స్థితిలో ఉన్నారు. దిద్దుబాటు అనేది మీ జీవితంలోని కష్టాలను, మీ పరిస్థితికి సంబంధించిన మరింత వాక్యము తెలిసిన వారి ద్వారా చూడడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

దేవుడు నాయకులను మీకు సహాయం చేయాలనే ఏకైక ఉద్దేశ్యంతో వారి స్థానాల్లో ఉంచారు! మీ స్వంత తప్పిదములు లేదా అభివృద్ధి పొందవలసిన అంశాలను గుర్తించకుండా గర్వము మిమ్మల్ని ఆపడానికి అనుమతించవద్దు. మనస్తాపం చెందడానికి బదులుగా, దిద్దుబాటును స్వాగతించడం నేర్చుకోండి మరియు దేవునితో మీ నడక అద్భుతరీతిగా మెరుగుపడటం చూడండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను దిద్దుబాటును స్వాగతిస్తున్నాను! నా ప్రయోజనము కొరకు పాస్టర్లు మరియు నాయకులు వారి స్థానాల్లో నియమించబడ్డారు. నేను తప్పు చేస్తానేమో అని వారు భావించినప్పుడు ఒక నాయకుడు నాకు సహాయము చేయడానికి ముందుకు వచ్చినప్పుడు నేను మనస్తాపం చెందను. నేను జ్ఞానమును మరియు మార్గదర్శకత్వాన్ని స్వీకరిస్తున్నాను, అది నా అభివృద్ధికి మరియు పరిపక్వతకు దారితీస్తుంది. దిద్దుబాటు ద్వారా, నేను బలపరచబడ్డాను, శుద్ధి చేయబడ్డాను మరియు దేవుని పరిపూర్ణ చిత్తానికి అనుగుణంగా ఉన్నాను. నేను పొందుకునే ప్రతి దిద్దుబాటు నన్ను ఉన్నత స్థాయికి మరియు దేవునితో లోతైన సాన్నిహిత్యానికి నడిపిస్తుందని ప్రకటిస్తున్నాను. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
సామెతలు 12:1

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 2:1–5:9




ఆదివారం, జనవరి 19

# నన్ను నేను ప్రోత్సహించుకుంటున్నాను

1 సమూయేలు 30:6
దావీదు మిక్కిలి దుఃఖపడెను. మరియు తమతమ కుమారులనుబట్టియు కుమార్తెలనుబట్టియు జనులకందరికి ప్రాణము విసికినందున రాళ్లు రువ్వి దావీదును చంపుదము రండని వారు చెప్పు కొనగా దావీదు తన దేవుడైన యెహోవానుబట్టి ధైర్యము తెచ్చుకొనెను.

బైబిలులో, రాజైన దావీదు అనేక ఆధ్యాత్మిక మరియు భౌతిక దాడులను ఎదుర్కొన్నాడు. అన్ని సమయాలలో, అతను దేవుని నుండి తప్ప మరెవరి నుండి ప్రేరణ లేదా ప్రోత్సాహం కొరకై చూడలేదు. అతను ఎదుర్కొన్న కొన్ని పరిస్థితులు అతని మరియు అతని రాజ్య పతనానికి దారి తీయగలవని అనేక కీర్తనలలో స్పష్టంగా కనిపిస్తుంది. అయినప్పటికీ ప్రతిసారీ, అతను దేవునిపట్ల ఆయనకున్న ప్రేమ మరియు భక్తి ద్వారా ప్రోత్సహించబడ్డాడు మరియు ప్రేరేపించబడ్డాడు.

ఒక క్రైస్తవుడిగా, మీకు కావలసినవన్నీ దేవునిలో ఉన్నవి అనే వాస్తవంలో నడవండి. మీరు మీ జీవితంలో పోరాటాలను ఎదుర్కొన్నప్పుడు, "నేను నిస్సహాయంగా ఉన్నాను" అని చెప్పడానికి బదులుగా, దావీదు వలె, "నీవు నాతో ఉండగా, నేను ఏ కీడుకు భయపడను" అని చెప్పండి. శత్రువు మీ శాంతికి భంగం కలిగించడానికి ప్రయత్నించినప్పుడు, మీ DNAలో సంకెళ్ళను విరుగగొట్టే సామర్థ్యాలు ఉన్నాయని తెలుసుకొని బలంగా నిలబడండి. ఈ రోజు దేవునిలో మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకొనండి మరియు ముందుకు సాగండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నా DNA నాకు తెలుసు. నేను సర్వశక్తిమంతుడైన యెహోవాకు చెందినవాడిని, మరియు ఆయన ఆత్మ నిరంతరం నాలో ఉంది. నేను ఎదుర్కొనే ప్రతి సవాలు, నా జీవితంలో ఆయన శక్తిని వ్యక్తీకరించడానికి ఒక అవకాశం అని తెలుసుకొని, నేను ప్రభువు నుండి బలాన్ని మరియు ధైర్యాన్ని పొందుకొంటున్నాను. నేను విజయం సాధించాను, అధికారం పొందాను మరియు ఆపలేనివాడిని, మరియు యేసు నామములో నా రోజు ఉత్తమమైనది కాకుండ ఉండదు! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 13:1–6

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 5:10–8:15



సోమవారం, జనవరి 20

# మీరు చేయాల్సిందల్లా అడగడమే.

యోహాను 14:13-14
**మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును.**

నేటి లేఖన భాగములో ఉన్న అందము దాని లోతైన అర్థంలో కనిపిస్తుంది. 'అడగండి' అని చెప్పినప్పుడు, దేవుడు క్రియ జరిగించాలని ప్రార్థించడం కాదు. బదులుగా కోరడం, అభ్యర్థించడం, స్వీకరించడం అని అర్థం లేదా మీరు కోరుకున్నదాన్ని జరగాలని డిమాండ్ చేయడం! మీరు అనారోగ్యాన్ని ఎదుర్కొంటున్నప్పుడు చింతించకండి; "యేసు నామములో నా స్వస్థతను నేను స్వీకరిస్తున్నాను" అని చెప్పండి లేదా మీకు ఆర్థిక కొరత ఉన్నప్పుడు అవిశ్వాసుల్లా ఏడవకండి బదులుగా, "యేసు నామములో నేను నా ఐశ్వర్యములను స్వీకరించుచున్నాను" అని చెప్పండి.

తిరస్కరణకు భయపడకుండా దుకాణం కిటికీలో ఉన్న సరికొత్త బొమ్మను అడగడానికి పిల్లవాడు ఆత్మవిశ్వాసంతో వారి తల్లిదండ్రులను సమీపించినట్లు, దేవునిని సంప్రదించి మీకు ఏది అవసరమో దానిని పొందండి. ఆయన అత్యంత అంకితభావం, అనుభవజ్ఞులైన తల్లిదండ్రుల కంటే ఎక్కువ ప్రేమ మరియు సమర్థతగలవాడు. దేవుడు మీకు సహాయము చేయాలని కోరుకుంటున్నాడు; మీరు చేయాల్సిందల్లా అడగడమే.

## ప్రవచనాత్మక ప్రకటన

నా జీవితంలోని ప్రతి అంశములో పునరుద్ధరణను నేను స్వీకరిస్తున్నాను, ఎందుకంటే దేవుడు నేను ఆనందించడానికి అన్నిటినీ సమృద్ధిగా ఇచ్చాడు. నేను దైవిక ఏర్పాటు మరియు పరిపూర్ణ ఆరోగ్యంతో నడుస్తానని ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. యేసు నామములోని అధికారం ద్వారా, నా జీవితములో ప్రతి అవసరత తీరాలి మరియు ప్రతి దైవిక కోరిక నెరవేరాలి అని నేను ఆజ్ఞాపిస్తున్నాను! ఆమెన్!

**తదుపరి అధ్యయనం**
1 కొరింథీయులకు 3:21-23

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 8:16-11:10



మంగళవారం, జనవరి 21

# ఆయనయందు నిలిచి ఉండండి

యోహాను 15:4

**నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు.**

మీ జీవితంలో అద్భుతాలు నిరంతరం జరగాలంటే మీరు క్రీస్తులో ఉండాలి అనే భావన ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది మరియు తరచుగా చెప్పబడింది, అయినప్పటికీ ఇది ఎందుకు లేదా ఎలా జరుగుతుందో చాలా మందికి అర్థం కాలేదు. దీనికి కారణం చాలా సులభం: మీరు దేవుని బిడ్డగా ఉన్నప్పుడు, మీరు విజయం కొరకు నిర్మించబడ్డారు. ఆయనయందు విశ్వాసముంచువారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి అని బైబిలు చెప్తుంది!

దీని అర్థం, మీరు మీ జీవితంలో దేవుని స్వరము నుండి ప్రక్కకు తొలగినప్పుడు, మీరు తిరిగి జన్మించిన మరుక్షణం ఆయన మీపై ఉంచిన అపరిమితమైన అనుగ్రహం నుండి మిమ్మల్ని మీరు తొలగించుకుంటారు. మీరు ఫలించడానికి తయారు చేయబడ్డారు! మీరు అంధకార రాజ్యాన్ని విడిచిపెట్టినప్పుడు, మీరు జీవితాన్ని సులభమైన పద్ధతిలో స్వీకరించారు! ఆయనయందు నిలిచి ఉండండి!

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు ఫలప్రదమైన రోజు. క్రీస్తు నాయందు నివసించుచున్నాడు; నేను ఎలా వృద్ధి చెందకుండా మరియు విస్తరించకుండా ఉండగలను? నా జీవితంలోని ప్రతి అంశమూ దైవిక ఉత్పాదకతతో నిండి ఉందని నేను ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. నా ఆలోచనలు, చర్యలు మరియు మాటలు దేవుని చిత్తానికి అనుగుణంగా ఉన్నాయి, అవి సమృద్ధి ఫలితాలను ఇస్తున్నాయి. యేసు నామములో ఫలప్రదము ఇప్పుడే రా! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
రోమీయులకు 8:28

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 12:1-14:20




బుధవారం, జనవరి 22

# దీపమును తిరిగి వెలిగించండి

కీర్తనలు 119:105
నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది.

ఈ ప్రపంచం మహా అంధకారముతో ఆవరించబడి ఉంది మరియు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు నిస్సహాయత యొక్క భావనను అనుభవించడం చాలా సులభం. బైబిలు అంతటా, దేవుని వాక్యము ఒక వెలుగుగా వివరించబడింది, అనగా దేవుని బిడ్డగా మీరు ఎన్నడూ అనిశ్చితమైన భావాలతో బాధపడడానికి మిమ్మల్ని మీరు అనుమతించకూడదు. మీ జీవితంలో మార్గనిర్దేశం లోపించిందని లేదా గ్రుడ్డిగా సంచరిస్తున్నట్లు మీకు అనిపించినప్పుడు, దీపమును తిరిగి వెలిగించడానికి అది సరైన సమయం!

మీ జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు దేవుని వాక్యపు వెలుగు మీకు మార్గ నిర్దేశం చేయడానికి సమయాన్ని వెచ్చించక పోవడమే కారణం. జీవితంలోని ఇబ్బందులను అధిగమించడానికి దేవుని వాక్యము మీ GPSగా ఉండనివ్వండి. ఈ రోజు మీ భవిష్యత్తు పటాన్ని రూపొందించడానికి ఆయన వాక్యము యొక్క పరివర్తన శక్తిని అనుమతించండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నా జీవితానికి మార్గనిర్దేశం ఉంది; నేను ఎప్పటికీ ఓడిపోలేను! నేను దేవుని వాక్యమును వర్తింపజేయడం ద్వారా నా జీవితంలోని ప్రతి దీపమును వెలిగించుకుంటున్నాను. నా అడుగులు దైవిక జ్ఞానం ద్వారా మార్గ నిర్దేశం చేయబడుతున్నాయి మరియు నా మార్గము దేవుని సత్యము ద్వారా ప్రకాశించబడుతుందని నేను ప్రకటిస్తున్నాను. ప్రతి సవాలు దైవిక పరిష్కారాలను ఎదుర్కొంటుంది మరియు ప్రతి గందరగోళము స్పష్టతతో భర్తీ చేయబడుతుంది. దేవుని వాక్యము నాకు నిరంతర మార్గదర్శకం అని తెలుసుకొని, అచంచలమైన విశ్వాసంతో నడుస్తాను. యేసు నామములో నా కుటుంబమును భయపెట్టే ప్రతి విధమైన అంధకారమును నేను వెళ్లగొడుతున్నాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 18:28

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 14:21–17:16



గురువారం, జనవరి 23

# అందమైన స్వరసమ్మేళనం

లూకా 22:32
నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను.

వాయిద్య బృందం అనేది సాధారణంగా తంతి వాయిద్యాలు, ఇత్తడి వాయిద్యాలు, చెక్క వాయిద్యాలు మరియు పెర్కషన్ విభాగాలతో కూడిన వాయిద్యాల యొక్క పెద్ద సేకరణ, ఇందులో వందమందికి పైగా సంగీత విద్వాంసులు కలిసి పనిచేయవచ్చు. ప్రతి వాయిద్యానికి ప్రత్యేకమైన ధ్వని మరియు స్వరం ఉన్నప్పటికీ, అవి కలిసి ఒక అందమైన స్వరసమ్మేళనమును రూపొందిస్తాయి! ఒక వాయిద్య బృందం వలె నేడు క్రైస్తవం, ఈ లోకంలోని దుష్ట శక్తులకు వ్యతిరేకంగా ఐక్యతతో ముందుకు సాగడం చాలా ముఖ్యం.

దేవుని బిడ్డగా, మీ జీవితానికి సంబంధించిన దేవుని ప్రణాళికను మాత్రమే కాకుండా, మీ చుట్టు ఉన్న క్రైస్తవుల కొరకు ఆయన ప్రణాళికలను గుర్తించండి. మీరు క్రీస్తులో మీ తోటి సోదరులు మరియు సోదరీమణుల కొరకు ప్రార్థించినప్పుడు, అది బలపరిచే శక్తిని కలిగి ఉంటుందని పై వచనం మనకు తెలియజేస్తుంది! ఈ అంత్య దినాల్లో, ఇతరులను వారి విశ్వాసములో ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. మీ చుట్టూ ఉన్న వారి వ్యక్తిగత లక్ష్యం మీకు భిన్నంగా ఉన్నప్పటికీ, ఈ రోజు వారి పట్ల ఐక్యత మరియు ప్రేమ యొక్క స్థిరమైన స్ఫూర్తితో ముందుకు సాగండి!

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ అందమైన స్వర సమ్మేళనములో నా పాత్రను నేను అర్థం చేసుకున్నాను! ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు యేసు నామములో, మొత్తం క్రైస్తవ సామ్రాజ్యము కొరకు దేవుని ప్రణాళికతో స్థిరంగా ముందుకు సాగాలని నేను ప్రార్థిస్తున్నాను! భూమిపై దేవుని ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి మనము ఐక్యంగా, బలంగా, విజయవంతంగా కలిసి పనిచేస్తున్నామని నేను ప్రకటిస్తున్నాను. మనమందరము కలిసి ఆయన మహిమను విస్తరింపజేసి, ఆయన వెలుగును లోకంలోని చీకటి మూలలకు తీసుకువస్తాము. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
1 కొరింథీయులకు 12:12–13

**365 రోజుల బైబిల్ పఠన సవాలు**
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 18:1–21:21




శుక్రవారం, జనవరి 24

# ఎదుగుదల కొరకు వెలుగును స్వీకరించడం

కీర్తనలు 119:130
**నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును అవి తెలివిలేనివారికి తెలివి కలిగించును**

ఒక మొక్క ఎదుగుదలకు ప్రాథమిక అంశం వెలుగు! కిరణజన్య సంయోగక్రియ యొక్క అద్భుతాన్ని ఊహించండి: ఒక మొక్క గాలి నుండి బొగ్గుపులుసు వాయువు మరియు భూమి నుండి నీటిని తీసుకుంటుంది, తరువాత సూర్యరశ్మి సహాయంతో, ఈ మూలకాలను చక్కెర మరియు ప్రాణవాయువుగా మారుస్తుంది. చక్కెర మొక్కకు పోషణ అందిస్తూ దాని ఎదుగుదలకు ఆజ్యం పోస్తుంది, అదే సమయంలో శ్వాస కొరకు మనము ఆధారపడే ప్రాణవాయువును తిరిగి గాలిలోకి విడుదల చేస్తుంది.

క్రీస్తుకు మీ జీవితము ఇవ్వడం, విజయానికి పునాది మరియు విత్తనాలను వేయడం, ఒక మొక్క వలె మీ ఎదుగుదలకు ఏకైక అవకాశం వెలుగును పొందడం! లేఖనాలను చదువుతున్నప్పుడు, ఆయన వాక్యపు వెలుగు మీ ఆత్మలోకి ప్రవేశిస్తూ, మీ జీవితములో అవసరమైన ఎదుగుదలకు కారణమౌతుంది. ఒక క్రైస్తవుడిగా, నేడు దేవుని వాక్యము యొక్క జీవితాన్ని మార్చే శక్తిని గుర్తించండి మరియు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిని అనుభవించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

సంకెళ్ళు విరుగగొట్టువాని యొక్క సంవత్సరము నా ఆధ్యాత్మిక ఎదుగుదలకు ముఖ్యమైన సంవత్సరము. యేసు నామములో దేవునితో ఉన్నత స్థాయి సహవాసమును నేను ప్రవచిస్తున్నాను! ఆయన వాక్యము నా మార్గమును ప్రకాశింపజేయుచున్నది మరియు నేను జ్ఞానము, బలము, కృపతో ఎదుగుతున్నానని నేను ఆజ్ఞాపిస్తూ ప్రకటించుచున్నాను. నా ఆత్మ పోషించబడుతుంది మరియు నా జీవితం ఆయన వెలుగు ద్వారా రూపాంతరం చెందుతుంది. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 119:105

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 21:22-25:9



శనివారం, జనవరి 25

# కాలయాపన స్తబ్దతకు దారితీస్తుంది

**యాకోబు 4:17**
**కాబట్టి మేలైనదిచేయ నెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును.**

కాలయాపన మీ ఆశీర్వాదములను నిరోధిస్తుంది! మీరు క్రియలుగల దేవుడిని సేవిస్తున్నారు, మరియు ఆయన బిడ్డగా, దేవుడు మిమ్మల్ని చర్య లేదా క్రియ జరిగించమని పిలిచినప్పుడు, మీరు ఆ చర్యను చేయనందున శత్రువుల దాడులకు లొంగిపోవడానికి మిమ్మల్ని మీరు అనుమతించలేరు! నేటి వాక్యములో, మేలైనది చేయ నెరిగియు ఆలాగు చేయకుంటే అది పాపము అని చెప్పేంత వరకు లేఖనాలు వెళ్ళాయి!

బైబిలులోని ప్రతి సేవకుడు పరలోకంలో ప్రసిద్ధి చెందారు ఎందుకంటే వారు దేవుడు పిలిచిన విధంగా పనిచేయాలని ఎంచుకున్నారు. గొల్యాతును చంపడానికి ముందు దావీదు కాలయాపన చేస్తే కలిగే పరిణామాలను మీరు ఊహించగలరా? లేద మోషే ఐగుప్తును విడిచిపెట్టకుండ ఇంకా ఇశ్రాయేలీయులను ఎక్కువ కాలం బానిసలుగా వదిలివేస్తే? మీరు చర్యలు తీసుకోకపోవడం మీకు మాత్రమే కాదు, అది మీ సమాజాన్ని కూడా స్తబ్దతకు దారితీస్తుంది! దేవుడు మిమ్మల్ని విజయం సాధించడానికి సరైన ప్రదేశంలో ఉంచాడు; మీరు చర్య తీసుకోవాలా వద్దా అనేది మీ ఇష్టం. ఈ సంవత్సరం యొక్క ప్రవచనానికి అనుగుణంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది; ప్రతి విధమైన కాలయాపన సంకెళ్లను విరుగగొట్టండి మరియు స్తబ్దత గాలిలో అదృశ్యమవుతుంది.

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు, దేవుడు నాకు చెప్పిన ప్రతిదాన్ని నేను అమలు చేస్తాను. ఆయన కృప ద్వారా నిర్ణయాత్మక చర్యలు తీసుకునే అధికారం నాకు లభించింది. అందువలన, నేను కాలయాపన సంకెళ్లను విరుగగొట్టి, ధైర్యముగా మరియు విశ్వాసముతో ముందుకు సాగుతాను. నేను మంచి చేయడంలో వెనుకడుగు వేయను, మరియు నా జీవితము నుండి స్తబ్దతను నేను ఇప్పుడే పోగొట్టుచున్నాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఎజ్రా 10:4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 25:10–27:21



ఆదివారం, జనవరి 26

# నీవేల నాకు మొఱ పెట్టుచున్నావు?

నిర్గమకాండము 14:15-16
**అంతలో యెహోవా మోషేతో—నీవేల నాకు మొఱ పెట్టుచున్నావు? —సాగిపోవుడి అని ఇశ్రాయేలీయులతో చెప్పుము. నీవు నీ కఱ్ఱను ఎత్తి ఆ సముద్రమువైపు నీ చెయ్యి చాపి దాని పాయలుగా చేయుము, అప్పుడు ఇశ్రాయేలీయులు సముద్రముమధ్యను ఆరిన నేలమీద నడిచిపోవుదురు.**

లక్షలాది మంది క్రైస్తవులతో ఉన్న అతి పెద్ద సమస్య ఏమిటంటే, వారు దేవుడు ఏదైనా చేయాలని ఎదురు చూస్తున్నారు, అయితే ఆయన వారి జీవితాల్లో తన వాక్యమును అమలు చేయడానికి ప్రతి వనరును వారికి ఇచ్చాడు! పరిస్థితులు మంచిగా లేనప్పుడు చాలామంది "ఓ ప్రభువా, నేను ఇబ్బందుల్లో ఉన్నాను దయచేసి ఈ సంకెళ్లను నాశనం చేయండి" అని దేవునికి మొఱపెడతారు! అయితే ఆయన మీ వైపు తిరిగి చూస్తూ, ఈ సంవత్సరం మీకు ఇవ్వబడిన ప్రవచనాన్ని మీరు ఎందుకు ఆచరణలో పెట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు.

మోషే ఎర్రసముద్రము చేరుకుని, తన ముందు ఉన్న జలములను మరియు తన వెనుక ఉన్న ఐగుప్తీయులను చూచి ప్రభువునకు మొఱపెట్టడం ప్రారంభించాడు. దేవుడు, "నీవేల నాకు మొఱ పెట్టుచున్నావు? దానిని పాయలుగా చేయుము!" అని ప్రతిస్పందించాడు. మోషేపై ఆయన ఉంచిన శక్తి అతనికి విజయం సాధించడానికి సరిపోతుందని దేవునికి తెలుసు, అయితే మోషే ఈ వాస్తవికతలో నడవలేదు. దేవుడు చర్య తీసుకోవాలి అని వేచి ఉండకండి; ఆయన వాక్యము ప్రకారము మీరు చర్య తీసుకోవాలని ఆయన వేచి ఉన్నాడు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ధైర్యంగా నా అధికారంలోకి అడుగుపెట్టి, 'ముందుకు పోవు దినము' అని ఈరోజు ప్రకటిస్తున్నాను. నాలో ఉన్న దేవుని శక్తి ద్వారా, నేను ప్రతి అవరోధాన్ని అధిగమించి విజయంతో నడుస్తాను. ఇది ఒక క్రీడ మరియు నేను స్పష్టమైన విజయాన్ని ప్రవచిస్తున్నాను! హల్లెలూయా.

**తదుపరి అధ్యయనం**
లూకా 10:19

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 28-29



సోమవారం, జనవరి 27

# ఎప్పటికీ మారని విధిని మార్చేవాడు

యాకోబు 1:17
శ్రేష్ఠమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనా గమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు.

ఈ లోకంలో ఉన్న వారి కంటే దేవుని బిడ్డగా మీకు ఉన్న అత్యధిక ప్రయోజనం ఆయన కృప యొక్క భద్రత మరియు మీ పట్ల ప్రేమ! ప్రజలు చీకటి రాజ్యాన్ని విడిచిపెట్టి వెలుగు రాజ్యంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి అపవాది అలసిపోకుండా పనిచేస్తున్న కాలంలో మనం జీవిస్తున్నాం. మునుపెన్నడూ లేనంతగా ఇప్పుడు ప్రపంచం మార్పులేని అస్థిర స్థితిలో ఉంది, మారుతున్న ఆర్థిక వ్యవస్థల నుండి మొత్తం ప్రభుత్వాలు కూలిపోవడం వరకు!

అయినప్పటికీ, మనము సేవించే దేవుడు ఎప్పటికీ మారని విధిని మార్చేవాడని లేఖనాలు మనకు చూపిస్తున్నాయి. పై వచనములో, దేవుడు ఏ చంచలత్వమైనను గమనా గమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేనివాడుగా వర్ణించబడ్డాడు! దేవుని బిడ్డగా, మిమ్మల్ని ఒక దృఢమైన ప్రదేశంలో దేవుడు ఉంచాడని గుర్తించండి మరియు ప్రపంచం యొక్క అస్థిర స్వభావం మీ స్వభావం కాదు!

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుడు ఎప్పటికీ మారని విధిని మార్చేవాడు! క్రీస్తులో, నేను దృఢంగా ఉన్నాను, నీతిలో స్థాపించబడ్డాను. ప్రపంచం ఎదుర్కొంటున్న ఏ సంక్షోభం నాకు లేదా నా కుటుంబానికి హాని కలిగించేంత బలమైనవి కావు. నా జీవితం దేవుని మార్పులేని వాగ్దానాలతో స్థిరపడిందని నేను ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను, మరియు నేను దైవిక స్థిరత్వం, శాంతితో నడుస్తాను. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
యెషయా 54:14

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 30–32



మంగళవారం, జనవరి 28

# మీరు బుల్లెట్ ప్రూఫ్ కంటే ఎక్కువ

యెషయా 43:2
నీవు జలములలో బడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును నదులలో బడి వెళ్లునప్పుడు అవి నీమీద పొర్లిపారవు. నీవు అగ్నిమధ్యను నడచునప్పుడు కాలిపోవు, జ్వాలలు నిన్ను కాల్చవు

సజీవుడైన దేవుని బిడ్డగా, మీరు బుల్లెట్ ప్రూఫ్ కంటే ఎక్కువ! మీరు ఈ లోకపు ప్రమాదాల నుండి వేరు చేయబడ్డారు మరియు మీకు ఏదీ కూడా ఏ విధంగానూ హాని కలిగించని స్థితిలో ఉంచబడ్డారు. మీరు ఈ వాస్తవంలో నడిచినప్పుడు, భయం మీ జీవితంపై దేవుడు ఉంచిన శక్తిని ఎన్నటికీ హరించదు లేదా తగ్గించదు. ఇది మీ రక్షణ కొరకై దేవుడు ఇచ్చిన హామీ!

ఆర్థిక మాంద్యం మధ్య కూడా పేదరికం మిమ్మల్ని తాకదు! ప్రాణాంతకమైన తెగుళ్లు లేదా వ్యాధి మధ్యలో కూడా, మీరు రోగనిరోధక శక్తిని కలిగి ఉంటారు. సంకెళ్ళు విరుగగొట్టే మీ యొక్క సామర్థ్యాలను అత్యంత కఠినమైన సంకెళ్ళు కూడా అడ్డుకోలేవు. ఇది మీ కొరకు దేవుడు ఉద్దేశించిన జీవితం, పరిస్థితులకు మించిన జీవితం. దేవుడు ఎల్లప్పుడూ మీతో ఉన్నారు, నేడు ఈ వాస్తవంలో నడవండి; మీరు బుల్లెట్ ప్రూఫ్ కంటే ఎక్కువ!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను బుల్లెట్ ప్రూఫ్ కంటే ఎక్కువ! నా సంరక్షణ, ఆరోగ్యం మరియు శ్రేయస్సు కొరకైన దేవుని హామీ ఆయన పరిపూర్ణ వాక్యములో ఉంది. సజీవుడైన దేవుడు నాతో ఉన్నాడు కాబట్టి ఏ ఆయుధమూ నాకు హాని చేయదు. నేను దైవిక రోగనిరోధక శక్తితో నడుస్తానని ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను, నాకు వ్యతిరేకముగా ఉన్న ప్రతి బెదురు రద్దు చేయబడింది. నేను అన్ని పరిస్థితులలోనూ వర్ధిల్లుతున్నాను మరియు దేవుని అంతులేని అనుగ్రహం నన్ను ఆవరించియున్నది. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 23:4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 33:1–35:29



బుధవారం, జనవరి 29

# అత్యుత్తమమైన దాని కొరకు ధరించుకొన్నారు

గలతీయులకు 3:26-27
**యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు.**

డిజైనర్ దుకాణాల ప్రపంచంలో ఫ్యాన్సీ దుస్తులు మరియు ఫ్యాషన్, నేటి పాప్ సంస్కృతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది, దేవుని బిడ్డగా, మీరు భూమిపై మీ అలమర లేదా బీరువా కంటే మీ 'విశ్వాస అలమర' పై ఎక్కువగా పనిచేస్తున్నారని మీరు నమ్మకంగా చెప్పగలరా? నేటి వచనము, మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు అని చెబుతోంది! ఒక విశ్వాసిగా, మీరు పరిశుద్ధమైన జీవితాన్ని జీవించాలి. మీరు వాస్తవంగా నీతిని ధరించినప్పుడు, మీ దుస్తులు ధరించే విధానం లేదా ఇతరులకు కనిపించే విధానం మరియు మీ ప్రవర్తనలో, మీ సంభాషణలలో, మీరు మాట్లాడే మాటలలో, ఎవరూ చూడనప్పుడు మీరు చేసే పనులలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. మీరు క్రీస్తు యొక్క జీవితాన్ని ధరించినప్పుడు, మీ సర్వస్వము క్రీస్తుదే!

మీరు తిరిగి జన్మించినప్పుడు, మీ పాత జీవితం మీలో ఉన్న తండ్రి జీవితంతో భర్తీ చేయబడింది. మీ సర్వస్వము దేవుని జీవముతో నింపబడియున్నది. మీరు నడుస్తున్నప్పుడు, అది క్రీస్తు నడకగా ఉండాలి. మీరు మాట్లాడేటప్పుడు, అది క్రీస్తు మాట్లాడుతున్నట్లు ఉండాలి. ఎందుకు? ఎందుకంటే మీరు ఆయన జీవాన్ని ధరించుకొనియున్నారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను నీతిని ధరించి ఉన్నాను! నా జీవితం క్రీస్తుకు చెందినది. నా జీవితం యొక్క ప్రతి అంశం సజీవుడైన దేవుని నూతన జీవంతో నింపబడి ఉంది. నేను క్రీస్తు వలె నడుస్తాను మరియు మాట్లాడతాను, ఆయన ప్రేమ, జ్ఞానము మరియు శక్తిని ప్రసరింపజేస్తాను. ఆయన కృపకు నేను సజీవ సాక్ష్యం! ఆమేన్.

**తదుపరి అధ్యయనం**
రోమీయులకు 13:14

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 35:30-37:2



గురువారం, జనవరి 30

# భూమి యొక్క అన్ని అద్భుతాలు

కీర్తనలు 139:14
నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను నీ కార్యములు ఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది.

ఎత్తైన పర్వతాలు గొప్ప నిర్మాణాలను సృష్టించగల దేవుని సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. ఎవరెస్టు పర్వతము ఇరవై తొమ్మిది వేల అడుగులకు పైగా చేరుకుంటుంది. జీవవైవిధ్యం మరియు సంక్లిష్టతతో నిండిన అమెజాన్ వర్షారణ్యం కొన్ని వేల జంతువులకు ఆశ్రయముగా ఉంది, ఏదైనా సమృద్ధితో అభివృద్ధి చేయగల ఆయన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. మానవ మెదడులోనే 86 బిలియన్ల నాడీకణాల ఉన్నాయి, అవి ట్రిలియన్ల కొద్దీ నాడీ కేంద్రకాలతో అనుసంధానించబడి ఉన్నాయి. ఇది దేవుని శక్తిని ప్రదర్శిస్తుంది– అత్యుత్తమ శాస్త్రవేత్త కూడా దీనిని ప్రతిబింబించలేనంత అద్భుతమైన శక్తి!

మీ జీవితమే ఖచ్చితమైన సృష్టికర్తకు నిదర్శనం. దేవుడు మీ జీవితానికి అంతర్గత విలువను ఇచ్చాడు; బైబిలు మిమ్మల్ని, భయముతో అద్భుతంగా కలుగజేయబడ్డారు అని పిలుస్తోంది! ఆయన బిడ్డగా, ఆయన మిమ్మల్ని ఎవరు అని పిలిచారో దానిని మార్చడానికి, తక్కువ ఆత్మగౌరవం వంటి విషయాలను అనుమతించవద్దు. భూమి యొక్క అన్ని అద్భుతాలు దేవుడు మీపై ఉంచిన విలువకు సరిపోవు. ఈ రోజు, క్రీస్తులో మీరు ఎవరు అనే వాస్తవంలో నడవడం నేర్చుకోండి మరియు మీలో, సంకెళ్ళు విరుగగొట్టువానిని వృద్ధి చెందడం మీరు చూస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

ప్రపంచంలోని అతిపెద్ద అద్భుతాలలో, నేను దేవుని యొక్క అత్యుత్తమమైన వాడిని. ఆయన నా జీవితంపై ఉంచిన విలువ నాకు తెలుసు; కాబట్టి, ఈ రోజు విజయం ఖచ్చితంగా ఉంది. అపజయానికి నా జీవితంలో స్థానం లేదు. నేను దైవిక అనుగ్రహంతో మరియు ఆపబడ లేని ఆశీర్వాదాలతో నడుస్తాను. నేను దేవుని యొక్క అద్భుతమైన కళాఖండం మరియు నేను చేసే ప్రతి పనిలో ఆయన మహిమను ప్రతిబింబిస్తాను. అపజయమా? ఎక్కడ? ఎలా? హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
యిర్మీయా 32:17

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 38:1-40:16



నేటి మీ లేఖనము: నిర్గమకాండము 38:1–40:16

# కృపతో కప్పబడి ఉన్నారు

2 తిమోతి 1:9
మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు, అనాదికాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడి నదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను.

దేవుని కృప మిమ్మల్ని ప్రత్యేకంగా ఉంచుతుంది! అది మీ జీవితానికి గౌరవము, ప్రతిష్ట మరియు స్వాతంత్ర్యాన్ని తెస్తుంది. మీరు దేవుని కృప యొక్క లబ్ధిదారునిగా ఉన్నప్పుడు, మీరు పాపము మరియు అపరాధము యొక్క బానిసత్వం నుండి విముక్తి పొందారు! మీరు చీకటి రాజ్యాన్ని విడిచిపెట్టి క్రీస్తు యేసులోని నిత్య విశ్రాంతిలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్న మరుక్షణం, మీరు కృపతో కప్పబడ్డారు! దేవుని కృప మీకు చాలునని తెలిసికొన్నప్పుడు, మీరు జీవితంలోని సవాళ్లతో ఎప్పుడూ విసుగు చెందరు.

కృప అనేది మీకు మరియు మీ చుట్టూ ఉన్నవారికి ఖచ్చితమైన విజయాన్ని నిర్ధారించడానికి రూపొందించిన ఒక ఆత్మయ సాంకేతికత. ఈ కృప మీలో బలంగా ఎదిగి, అనారోగ్యము యొక్క సంకెళ్ళను, పేదరికము యొక్క సంకెళ్ళను, ప్రతికూలత యొక్క సంకెళ్ళను, నిరాశ సంకెళ్ళను, విడాకులు మొదలైన వాటిని యేసు నామములో నాశనం చేయడానికి కారణమవుతుంది! గుర్తుంచుకోండి, ఈ సంవత్సరము మీ కొరకు ప్రత్యేకంగా రూపొందించబడింది, సంకెళ్ళు విరుగగొట్టువాడా; ఇప్పుడు విజయం సాధించు.

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుని కృపను ధరించుకొని, నేను ఈ రోజు ఒక పెద్దన మరియు మెరుగైన రూపంలో నా ఇంటి నుండి బయటకు వస్తున్నాను. దేవుడి కృప నన్ను నూతన శిఖరాలకు నడిపిస్తుంది మరియు అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. నేను ఆయన శక్తికి ఒక పాత్రను, ప్రతి అవరోధాన్ని అధిగమించి అసాధారణమైన వాటిని సాధిస్తున్నాను. యేసు నామములో ఈ నూతన సంవత్సరములో ఆయన రాజ్యము కొరకు నేను సాహసకార్యాలు చేస్తాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 4:16

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 40:17–38; లేవీయకాండము 1–4



శనివారం, ఫిబ్రవరి 1

# అవగాహన అనేది వాస్తవం

సామెతలు 23:7
అట్టివాడు తన ఆంతర్యములో లెక్కలు చూచుకొనువాడు తినుము త్రాగుము అని అతడు నీతో చెప్పునే గాని అది హృదయములోనుండి వచ్చు మాట కాదు.

"అవగాహన అనేది వాస్తవం" అనే సామెత మీకు తెలిసి ఉండవచ్చు. మీరు జీవితంలో విషయాలను చూసే విధానమును బట్టి మీ వైఖరి ఆధారపడి ఉంటుంది మరియు మీ వైఖరి మీ ఎదుగుదలను నిర్ణయిస్తుంది! ప్రపంచం సంక్షోభంలో ఉండవచ్చు మరియు ప్రతి ఒక్కరూ కష్ట సమయాల గురించి విచారిస్తూ ఉండవచ్చు. మీరు వారితో ఏడవ వచ్చు లేదా ఆ పరిస్థితులలో అవకాశాలను చూసి వాటిని సద్వినియోగం చేసుకునే కొద్ది మందిలో ఒకరు కావచ్చు. కోవిడ్-19 'మహమ్మారి' సమయంలో కొంతమంది గణనీయమైన ఆర్థిక నష్టాలతో బాధపడ్డారు, కానీ మరికొందరు వారి సంపదను అభివృద్ధి చేసుకున్నారు. మీరు దానిని ఎలా అవగాహన చేసుకున్నారు?

పై లేఖనము చెప్తుంది, ఒక మనిషి తన హృదయంలో ఎలా ఆలోచిస్తాడో, అతను అదే అయి ఉంటాడు! మీ మనసులోని ఆలోచనలే మీ జీవితము యొక్క భౌతిక వ్యక్తీకరణ. ఒకవేళ మీ జీవితము మీకు నచ్చకపోతే, ఈ రోజు మీరు కోరుకున్న విధంగా ఆలోచించడం ప్రారంభించే రోజు. మీ జీవితానికి రూప శిల్పి మీరే. ఆశీర్వాద స్పృహతో ఉండటం ప్రారంభించండి మరియు త్వరలోనే మీరు వాటిలో నడుస్తున్నట్లు కనుగొంటారు. ఇతరులు చూడలేని అవకాశాలను మీరు చూడటం ప్రారంభిస్తారు. వారు పడిపోవడం ఖాయం అని చెప్పినప్పుడు, యేసు నామములో మీరు మాత్రము ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక విజేతను. తుఫానుపై ఎగురుతున్న పక్షి రాజు వలె నేను సవాళ్లను అధిగమిస్తాను! యేసు నామములో నేను చూసే అవకాశాలను నేను సద్వినియోగం చేసుకుంటాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
మత్తయి 19:26

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 5-7



ఆదివారం, ఫిబ్రవరి 2

# ఆరాధనకు స్వేచ్ఛ

యోహాను 4:23
**అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలమువచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు;**

మన కొరకు ఇది చేయమని మరియు అది చేయమని మనము తరచుగా దేవుణ్ణి అడుగుతుంటాం, అయితే ఈ లేఖనంలో మనం చూడగలిగినట్లయితే, దేవుడు కోరుకునేది ఇంకేదో ఉంది. ఆయన సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడైన దేవుడు, ఆల్ఫా మరియు ఒమేగా, అయినప్పటికీ మీ ఆరాధన ద్వారా మాత్రమే నింపగల శూన్యతను ఆయన తనలో ఉంచుకున్నారు. మీరు ఆరాధించకుండా ఉన్నప్పుడు, ఆయన కోరుకున్నదాన్ని తిరస్కరిస్తూ మీ కోరికలను ఆయన నెరవేర్చాలని ఆశిస్తున్నారు.

మన ప్రభువైన యేసుక్రీస్తు మన కొరకు ఆ సిలువపై మరణించినప్పుడు, అతిపరిశుద్ధ స్థలము నుండి మనలను వేరుచేసిన తెర రెండుగా చినిగెను, తద్వారా తండ్రితో మనకు ప్రత్యక్ష ప్రవేశము కల్పించారు! ఆయన హృదయము లోకి ప్రవేశించి మనము ఆయనను ఆరాధించడానికి మనకు సాధ్యం చేశారు.

ఈ లోకపు చింతలను, హడావిడి మరియు గందరగోళాన్ని పక్కన పెట్టి రాజుల రాజును ఆరాధించండి. ఆయనతో నాణ్యమైన సమయాన్ని గడపండి, ఏమీ అడగకుండా కేవలం ఆయనను ఆరాధించండి. మీరు ఎక్కడ ఉన్నా, మీ ఆత్మకు ఎల్లప్పుడూ ఆరాధించే స్వేచ్ఛ ఉంది. దేవుడిచ్చిన ఆధిక్యతను ఉపయోగించుకోండి మరియు ఈ రోజు ఆయనను అత్యుత్తమముగా ఆరాధించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను సింహాసనముపై నా దృష్టిని ఉంచి, ప్రభువు చేసిన ప్రతిదాని కొరకు  నేను ఎల్లప్పుడూ ఆయనను స్తుతిస్తాను. నా జీవితములో ఆయన గురించి నాకున్న అవగాహన గొప్పగా ఉంది మరియు యేసు నామములో నేను ఎదుర్కొంటున్న సవాళ్ల కన్నా ఆయన గొప్పవాడు! ఆమేన్.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 4:16

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 8:1–11:8



సోమవారం, ఫిబ్రవరి 3

# ఆయన విశ్రాంతిలో ప్రవేశించండి

హెబ్రీయులకు 4:11
**కాబట్టి అవిధేయతవలనవారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము.**

లేఖనాలను చదివేటప్పుడు తొందరపడకండి. మీ సమయాన్ని తీసుకోండి మరియు అవి నాటబడేలా అనుమతించండి. నేటి లేఖనం చెబుతుంది, మనము చేయవలసిన ఏకైక పని క్రీస్తు విశ్రాంతిలో ప్రవేశించడము. మీరు ఆయనలో ఉన్నప్పుడు, మీరు కృపను వరముగా పొందుతారు,

అది మీ విశ్వాసము ప్రకారం సమస్తమును చేయడానికి మీకు అధికారము ఇస్తుంది. మీరు ప్రయాస పడాల్సిన అవసరం లేదు ఎందుకంటే, ఇది ఇకపై మీ ప్రయత్నం కాదు కానీ మీలో పని చేసే ఆయన కృప. ఇదే మేము ప్రకటించే సువార్త లేదా శుభ సమాచారము! పౌలు తనతోటి అపొస్తలులందరి కంటే ఎక్కువ ప్రయాసపడితిని, అయిననూ ప్రయాసపడినది నేను కాదు, నాకు తోడైయున్న దేవుని కృపయే అని చెప్పాడు (1 కొరింథీయులకు 15:10).

ప్రభువైన యేసు: ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగ జేతును అని చెప్పాడు (మత్తయి 11:28). ప్రయాసపడకండి, మీ స్వంత సామర్థ్యంతో పనులు చేయడానికి ప్రయత్నించడం మానేయండి. మనము ఆయన విశ్రాంతిలో ప్రవేశించకపోతే, దేవుడు తమను పోషించగలడని విశ్వసించడంలో వారు విఫలమైనందున అరణ్యంలో నశించిన వారివలె అవుతామని లేఖనం హెచ్చరిస్తుంది. వారి ఉదాహరణను అనుసరించడం నిరాకరించండి. మీ భారాలను ఆయనపై ఉంచండి; ఆయనను నమ్మండి మరియు ఆయనను మీ పట్ల శ్రద్ధ వహించనివ్వండి. ఆయన మీ వెన్నంటే ఉన్నాడు, కాబట్టి ఆయనలో విశ్రాంతి పొందండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒంటరిగా ప్రయత్నము చేసేందుకు మానుకున్నాను. నేను నా భారాలను నా ప్రభువైన యేసుక్రీస్తు ముందు ఉంచాను. నేను ఆయన విశ్రాంతిలో ప్రవేశించాను; నేను చేసే ప్రతి కార్యము పరిశుద్ధాత్మచే ఆధారితమైనది! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
2 కొరింథీయులకు 3:5

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 11:9–13:39



మంగళవారం, ఫిబ్రవరి 4

# తాజా ఆపరేటింగ్ సిస్టమ్

రోమా 12:2
మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

మీరు పట్టణంలో సరికొత్త మరియు ఉత్తమమైన సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసారా? కమ్యూనికేషన్ లేదా సమాచార మార్పిడి అనేది మెరుపు-వేగంతో ఉంటుంది మరియు సెంట్రల్ సర్వర్‌లతో నేరుగా ఉంటుంది. ఇది బహిరంగ మార్గం ద్వారా కావచ్చు, కానీ గుప్తీకరించబడిన మార్గం (భాషలు) ద్వారా ఇది మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా ఉంటుంది.

2 కొరింథీయులు 5:17 చెప్పుంది: ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను. ఇది మీరు మీ కంప్యూటర్ను శుభ్రంగా తుడుచుకున్నట్లే. గొంగళి పురుగు అందమైన సీతాకోకచిలుకగా ఎలా రూపాంతరం చెందుతుందో, అదే విధమైన రూపాంతరం జరగాల్సిన అవసరం ఉందని ఈ రోజు లేఖనము మనకు చెబుతోంది. ఇది మీ మనస్సు నూతనమగుట ద్వారా జరుగుతుంది. మీరు తిరిగి జన్మించిన మరుక్షణం, మీ ఆత్మ ఒక నూతన సృష్టము, డౌన్ లోడ్ చేయబడిన తాజా ఆపరేటింగ్ సిస్టమ్. కంప్యూటరు మాదిరిగానే, డౌన్ లోడ్ చేసుకున్న సాఫ్ట్ వేర్ పనిచేయాలంటే తప్పనిసరిగా ఇన్ స్టాల్ చేసుకోవాలి. ఈ ఇన్ స్టలేషన్ ప్రక్రియ మీ మనస్సు నూతనమగుట, ఇది మీ మనస్సు ద్వారా రూపాంతరాన్ని తెస్తుంది. మీరు బైబిలు అనే మీ కార్యాచరణ మాన్యువల్ ను ఎంత ఎక్కువగా అధ్యయనం చేస్తారో అంత త్వరగా మీ రూపాంతర ప్రక్రియ జరుగుతుంది!

## ప్రవచనాత్మక ప్రకటన

వాక్యము నన్ను రూపాంతరపరుస్తు, యేసుక్రీస్తులో ఉన్న నూతన వాస్తవాలు మరియు సామర్థ్యాలను మేల్కొలుపుతోంది. యేసు నామములో నేను ఎప్పటికీ దిగజారను లేదా క్రింద స్థాయికి వెళ్ళను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
2 కొరింథీయులకు 3:18

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 13:40-14:57



బుధవారం, ఫిబ్రవరి 5

# నిశ్శబ్దంగా ఉండండి

మార్కు 4:39
అందుకాయన లేచి గాలిని గద్దించి—నిశ్శబ్దమై ఊరకుండుమని సముద్రముతో చెప్పగా, గాలి అణగి మిక్కిలి నిమ్మళమాయెను.

జీవితంలో అప్పుడప్పుడూ రకరకాల తుఫానులు వస్తుంటాయి, అది క్యాన్సర్ గడ్డను కనుగొన్నారని వైద్యుల నివేదిక చెప్పడం లేదా ఉద్యోగము నుండి తొలగించబడడం. అటువంటి సమయంలో మీపై మీరు జాలితో నిరాశలో మునిగిపోవడం మరియు మిమ్మల్ని 'విడిచిపెట్టినందుకు' దేవుడిని నిందించడం కూడా సులభం.

ప్రభువైన యేసుక్రీస్తు అటువంటి పరిస్థితులలో ఎలా ప్రతిస్పందించాలో మనకు సరైన ఉదాహరణను ఇచ్చారు. బైబిలు చెప్తుంది: అలలు కొట్టినందున దోనె నిండిపోయెను, అయినప్పటికీ వారు ప్రభువును మేల్కొలిపే వరకు ఆయన గాఢనిద్రలో ఉన్నాడు! ఆయన లేచి, నిబ్బరంగా, ప్రశాంతంగా మరియు స్థైర్యముతో నోరు తెరచి, తాను చూడాలనుకున్నదాన్ని ఆజ్ఞాపించాడు! భయపడి ఏడ్చే బదులు, దేవుని జ్ఞానానికి మించి తనను తాను హెచ్చించుకోవడానికి ప్రయత్నించే ప్రతి పరిస్థితిని మీరు లేచి ఎదుర్కోవాలి. క్రీస్తులో మీ అధికార స్థానం నుండి మాట్లాడండి మరియు మీ జీవితంలో శాంతి భద్రతలను పునరుద్ధరించమని ఆజ్ఞాపించండి. క్రీస్తులో మీరు ఎవరో తెలుసుకొని, మీ చుట్టూ ఉన్న తుఫానులతో సంబంధం లేకుండా, మీలో మీరు ఎల్లప్పుడూ శాంతిని కలిగి ఉంటారు, ఇది మీ జీవితంలో ఏ తుఫానుకైనా శాంతిని ఆదేశించడం సులభం చేస్తుంది.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఈ రోజు లేచినప్పుడు, నాకు వ్యతిరేకముగా వీచే ప్రతి గాలిని నేను గద్దిస్తున్నాను. ప్రతి పరిస్థితిలో నేను శాంతిని ఆజ్ఞాపిస్తున్నాను. నా జీవితము యేసు నామములో శాంతితో నిండియున్నది! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 4:6–7

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 15:1–18:18



గురువారం, ఫిబ్రవరి 6

# ఆధ్యాత్మిక తరంగం

1 కొరింథీయులకు 14:10
**లోకమందు ఎన్నో విధములగు భాషలున్నను వాటిలో ఒకటైనను స్పష్టముకానిదై యుండదు.**

ప్రతి శబ్దము వెనుక ఒక అర్థము ఉంది. మీరు పలికే ప్రతీ మాటకు ఒక ప్రభావం ఉంటుంది అది సానుకూలమైన లేదా ప్రతికూలమైన, మీరు ఉద్దేశపూర్వకంగా చెప్పినా చేప్పకపోయినా, మీ మాటలు ఆత్మీయ లోకంలోని విషయాలను కదిలిస్తాయి మరియు అవి మీ జీవితంలో వ్యక్తమవుతాయి. మీరు ఉన్న స్థితి మీరు మాట్లాడుతున్న మాటల ఫలితమే.

మనము తరంగాలు లేదా సైమాటిక్స్ గురించి మాట్లాడినప్పుడు, ఇది భౌతికంగా కనబడే ధ్వని మరియు ప్రకంపనల యొక్క అధ్యయనం. తేనెపట్టును చూడండి అది సమర్థత కొరకు ఒకదానితో ఒకటి పేర్చబడిన సంపూర్ణ ఆకారపు షడ్భుజులను కలిగి ఉంటుంది. తేనెటీగలకు పనిముట్లు లేకపోయినా, అవి ఏదో విధంగా నిర్మిస్తాయి. ధ్వని ప్రకంపనలు విభిన్న నమూనాలను ఉత్పత్తి చేస్తాయని తరంగాలు చూపించాయి. తేనెటీగలు ఎగురుతున్నప్పుడు, అవన్నీ ఒకే సందడి ప్రతిధ్వని తరంగాలు ఉత్పత్తి చేస్తాయి, ఆ ప్రతిధ్వని తరంగాలు తేనెగూడు నమూనాను ఉత్పత్తి చేస్తుంది. ఇప్పుడు, తేనెటీగలు అవి ఉత్పత్తి చేసే ధ్వనితో తమ ఇంటిని నిర్మించుకోగలిగితే, తిరిగి జన్మించి, పరిశుదాత్మతో నింపబడి, బాషలతో మాట్లాడుతూ, బైబిలును ప్రస్తావించే క్రైస్తవుడైన మీరు ఇంకెంత చేయగలరు? మీరు మీ జీవితానికి రూపశిల్పి, కాబట్టి మీ జీవిత రూపం మీకు నచ్చకపోతే, మీరు చూడాలనుకుంటున్న జీవితాన్ని సృష్టించే ధ్వనిని ఉత్పత్తి చేయడం ప్రారంభించండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను నా స్వంత జీవితానికి రూప శిల్పిని. నేను మాట్లాడుతున్నప్పుడు నేను సృష్టిస్తున్నాను. నేను నా శరీరంలో దైవిక ఆరోగ్యాన్ని మాట్లాడుతున్నాను; నేను శ్రేయస్సును మాట్లాడతాను; నేను యేసు నామములో శాంతి మరియు ఆనందాన్ని మాట్లాడుతున్నాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
సామెతలు 18:21

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 18:19-21:24



శుక్రవారం, ఫిబ్రవరి 7

# ఒక రాయి మరియు కఠినమైన ప్రదేశానికి మధ్య

అపొస్తలుల కార్యములు 16:25-26
అయితే మధ్యరాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి; ఖయిదీలు వినుచుండిరి. అప్పుడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగెను, చెరసాల పునాదులు అదరెను, వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను, అందరి బంధకములు ఊడెను.

మీరు ఒక రాయి మరియు కఠినమైన ప్రదేశం మధ్య చిక్కుకున్నప్పుడు, మీకు బయటపడే మార్గం కనిపించనప్పుడు, మీరు అన్ని ప్రయత్నాలు చేసినా అన్నీ కోల్పోయినట్లు అనిపించినప్పుడు, లేదా వైద్యులు తాము ఏమీ చేయలేమని చెప్పినప్పుడు మరియు న్యాయాధికారులు మీ తలుపు తట్టినప్పుడు, ఆశలన్నీ కోల్పోయినట్లుగా అనిపిస్తుంది.

పౌలు మరియు సీలను వివస్త్రన చేసి, తీవ్రంగా కొట్టి, చెరసాలలో వేసి మరియు కాళ్లకు ఇనుప సంకెళ్లు వేసి బిగించిన తర్వాత వారు ఎలా స్పందించారో చూడండి. వారు దేవుని పని చేసినందుకు దోషులు! నిందించడానికి బదులుగా, వారు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి! మీరు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, మీరు చేయవలసిందల్లా నవ్వడం, ప్రతికూల పరిస్థితులలో సంతోషంగా ఉండటం మరియు సర్వశక్తిగల ప్రభువును పాడుచు స్తుతించడం! యెరికో గోడలు కూడా స్తుతితో కూలిపోయాయి. కాబట్టి ఆనందించుడి, సంతోషించుడి, దెయ్యాన్ని పరుగెత్తించండి మరియు చాలా సరదాగా ఉండండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఎప్పటికీ ఓడిపోలేను మరియు నేను ఎప్పటికీ దిగజారలేను లేదా క్షీణించను. దేవుడు నాతో ఉన్నందున నేను విపత్కర పరిస్థితులలోను నవ్వుతాను మరియు యేసు నామములో పైకి లేస్తాను!

తదుపరి అధ్యయనం
యెహోషువ 6:20-21

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 22-23



శనివారం, ఫిబ్రవరి 8

# చలించబోము

1 పేతురు 5:8
నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

క్రీస్తులో మీరు ఎవరై ఉన్నారనే దాని గురించిన సమాచారం లేకుండా నష్టపోవడాన్ని, శత్రువు సద్వినియోగం చేసుకుంటాడు! చిన్నప్పుడు, మేము ఒకరినొకరు దాక్కుని అవతలి వ్యక్తిని భయపెట్టడానికి ప్రయత్నించే ఆటలు ఆడటం నాకు గుర్తుంది. దెయ్యం అదే చేస్తుంది. మీరు వణుకుతారా లేదా అని చూడటానికి సింహంలా నటిస్తాడు. ఒక వైద్యుని నివేదిక రూపంలో మీరు మోస్తున్న బిడ్డ బతికే అవకాశం లేదని రావచ్చు లేదా మీ వీసా తిరస్కరణకు గురైందని రావచ్చు. మీరు ఎలా స్పందిస్తారో చూడటానికి అతను ప్రయత్నిస్తున్నారు. మీకు ఆ పరిస్థితిని గురించి వాక్యము ఏమి చెప్తుందో తెలియకపోతే, అతడు మిమ్మల్ని ఆ రోజు ఒక ఆట ఆడతాడు!


అందుకే నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి అని లేఖనము చెబుతుంది. మీరు ఎల్లప్పుడూ మీ రక్షణను ఉంచుకోవాలి, తద్వారా మీరు అతనికి ఎప్పుడూ అవకాశం ఇవ్వరు. దేవుని వాక్యముతో పోషించబడడం ద్వారా మీరు అలా చేస్తారు. ఈ రోజు, వాక్యముతో పోషించబడండి మరియు మీ ప్రార్థనా జీవితాన్ని ఎన్నడూ అశ్రద్ధ చేయవద్దు, తద్వారా శత్రువు తన ఉత్తమమైన పిడిగుద్దులు విసిరినప్పుడు, తండ్రి అయిన దేవుడు మీ కొరకు రాసిన మీ చెక్కును నగదుగా మార్చుకోవడానికి మీరు బ్యాంకుకు నవ్వుతూ వెళతారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను క్రీస్తు అనే బండపై దృఢంగా నాటబడ్డాను. యేసు నామములో విపత్కర పరిస్థితులలో నేను చలించను, కలవరపడను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
2 తిమోతి 1:7

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 24:1–26:13





# మీలో ఉన్న దిగ్గజాన్ని మేల్కొల్పండి

రోమా 8:19
**దేవుని కుమారుల ప్రత్యక్షతకొరకు సృష్టి మిగుల ఆశతో తేరిచూచుచు కనిపెట్టుచున్నది.**

సంఖ్యాకాండము 13:23లో ఉన్న వాక్యమును మీరు చూడాలని నేను కోరుకుంటున్నాను, "వారు ఎష్కోలు లోయలోనికి వచ్చి అక్కడ ఒక్క గెలగల ద్రాక్ష చెట్టుయొక్క కొమ్మనుకోసి దండెతో ఇద్దరు మోసిరి. మరియు వారు కొన్ని దానిమ్మపండ్లను కొన్ని అంజూరపు పండ్లను తెచ్చిరి." అనాకీయులు అనే ఉన్నత దేహులు, ద్రాక్ష ను అంత పెద్దవిగా పండించడానికి నీరు పుష్కలంగా లభించేలా ఒక భారీ పరికరం అభివృద్ధి చేయగలిగారు, వారు ఒక్క ద్రాక్ష గెలను ఇద్దరు వ్యక్తులు మరియు సిబ్బంది మోసుకొని వెళ్ళడానికి అవసరపడ్డారు అంటే అద్భుతం కాదా? ఈ ప్రాంతం ఎంతో పాడిగా ఉంటుంది!

నేటి ప్రాధమిక లేఖనం చెబుతోంది, మీరు కలిగి ఉన్న సృజనాత్మక శక్తిని మేల్కొల్పడానికి సృష్టి అంతా వేచి ఉందని. మీరు ఎలా పనిచేస్తారో మరియు అనుకూలించని పరిస్థితులతో సంబంధం లేకుండా మీ కొరకు పని చేయడానికి మీ వాతావరణాన్ని ఎలా మార్చుకోవచ్చో మీరు కనుగొంటారు. మీరు చూడండి, సృష్టి అంతా మీ స్వరాన్ని వినాలని ఆదేశించబడింది. అది మీ ఆదేశాల కొరకు వేచి ఉంది. కాబట్టి మీలోని దిగ్గజాన్ని మేల్కొల్పండి మరియు మీరు కోరుకున్న ఫలితాలను చూడడానికి పరిస్థితులతో మాట్లాడండి. దేవదూతలు కూడా మీ ఆజ్ఞల కొరకు వేచి ఉన్నారు, ఎందుకంటే హెబ్రీయులకు 1:14 ప్రకారము, వారు మీకు సేవ చేయడానికి పంపబడ్డారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నాలోని దిగ్గజం మేల్కొని ఉన్నాడు; భూమి నా కోసం ఉత్పత్తి చేస్తోంది. పరిస్థితులు ఎలా ఉన్నా యేసు నామములో నాకు అసాధారణమైన ఫలితాలు ఉన్నాయి!

**తదుపరి అధ్యయనం**
2 కొరింథీయులకు 5:17

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: లేవీయకాండము 26:14-27:34; సంఖ్యాకాండము 1:1-41



సోమవారం, ఫిబ్రవరి 10

# విలాసవంతమైన జీవితం

యోహాను 10:10
**దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

ఈ లేఖనాన్ని చూడండి: ప్రభువైన యేసు ఇంతకంటే స్పష్టమైన చిత్రాన్ని చిత్రించలేదు. దెయ్యం మీ గురించిన ప్రతిదీ నాశనం చేసి మిమ్మల్ని చంపాలనుకుంది, కాని ప్రభువు మన స్థానంలో బాధపడ్డారు, తద్వారా మనకు జీవం మాత్రమే కాదు, అది మరింత సమృద్ధిగా ఉండాలని. మనము విలాసవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన కోరుకుంటున్నారు!

మీరు జీవితంలో అత్యుత్తమంగా ఉండాలని ప్రభువు కోరుకుంటున్నాడని మీరు అర్థం చేసుకోవాలి మరియు దాని గురించి గొప్ప విషయం ఏమిటంటే ఆయన ఇప్పటికే మూల్యం చెల్లించారు. బైబిలు చెబుతోంది, **"దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు"** (1 కొరింథీయులకు 2:9). కాబట్టి మీరు వాక్యము చదువుతున్నకొలది క్రీస్తులో మీ సంపదలను కనుగొనడం ప్రారంభించండి! వెదకుడి, మీకు దొరకును. ఇది ఒక నిధి వేట లాంటిది, మరియు వాక్యమే నిధి పటం. ఈ రోజు మరియు ప్రతిరోజూ వాక్యము చదవండి. జీవితమునకు మరియు దైవభక్తికి సంబంధించిన అన్ని విషయాలతో దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించాడని గ్రహించండి. యేసు నామములో మీకు ఏ మంచి విషయమునకు లోటు ఉండకూడదు!

**ప్రవచనాత్మక ప్రకటన**
నేను విజయం సాధించాను! మనోహర స్థలములలో నాకు పాలు ప్రాప్తించెను, అవును, యేసు నామములో నాకు మంచి వారసత్వం ఉంది! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
సామెతలు 10:22

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 1:42–3:32



మంగళవారం, ఫిబ్రవరి 11

# బాధ మిమ్మల్ని బలంగా మార్చదు

మత్తయి 7:24-27
కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పునచేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు. మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను, అప్పుడది కూల బడెను; దాని పాటు గొప్పదని చెప్పెను.

ప్రజలు తరచుగా బాధ మిమ్మల్ని బలంగా మారుస్తుందని చెబుతారు. కానీ, అది అలా కాదు. తుఫాను వచ్చి బండ మీద కట్టిన ఇంటిని, ఇసుక మీద కట్టిన ఇంటిని కొట్టెను అని చదివాం. ఒకవేళ బలపడాలన్నది లక్ష్యమైతే, తుఫాను తర్వాత రెండు ఇళ్లు బలంగా నిలబడాలి, కానీ ఇసుక మీద కట్టిన ఇల్లు కూలిపోయింది.

జీవితంలో తుఫానులు మిమ్మల్ని బలవంతులు చేయడానికి రావు, అవి క్రీస్తులో మీ పునాది ఎంత బలంగా ఉందో పరీక్షించడానికి వస్తాయి! మీరు మీ ఉద్యోగం నుండి తొలగించబడినప్పుడు మరియు మీరు బహిష్కరణను ఎదుర్కొంటున్నప్పుడు లేదా ప్రియమైన వ్యక్తి మరణించినప్పుడు మీ ఒప్పుకోలు మారుతుందా? మీరు ఇంకా స్తుతిస్తూ పాడుతూ ఉంటారా లేదా మీరు కంగారు పడి కుప్పకూలిపోతారా? మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి మరియు వాక్యములో స్థిరపడండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను బండ మీద కట్టబడిన ఇంటిలా ఉన్నాను. క్రీస్తే నా దృఢమైన బండ, ఆయనలో నేను స్థిరంగా నాటబడి నిలుచున్నాను. యేసు నామములో నేను ఎప్పటికీ కదిలించబడను!

**తదుపరి అధ్యయనం**
గలతీయులకు 4:19

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 3:33-5:22



బుధవారం, ఫిబ్రవరి 12

# కృపలో నిలిచియుండే పౌరుడు

గలతీయులకు 2:16
మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసు క్రీస్తునందు విశ్వాసముంచియున్నాము; ధర్మశాస్త్రసంబంధ క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా.

మీరు నివసిస్తున్న దేశ పౌరుడిగా, మీ నుండి ఒక ప్రవర్తనా నియమావళి ఆశించబడుతుంది. మీరు వాటిలో దేనినైనా ఉల్లంఘిస్తే, పాలక అధికారులు తగినట్లు భావించిన పర్యవసానాలను ఎదుర్కొనే నిర్దిష్ట నియమనిబంధనలు ఉన్నాయి. కానీ మీరు సీయోను కొండకు వచ్చారు మరియు మీరు వేరొక నియమాల ప్రకారం జీవిస్తున్నారు!

మీరు తిరిగి జన్మించిన క్షణం, చీకటి సంబందమైన రాజ్యం నుంచి వెలుగు సంబందమైన రాజ్యంలోకి అనువదించబడ్డారు. ఇక్కడ, మీరు ధర్మశాస్త్రం ద్వారా సమర్థించబడటానికి పని చేయరు. మీరు చేయలేరు! వాస్తవానికి, మీరు చేయలేరని నిరూపించడానికి ధర్మశాస్త్రం వచ్చింది. మీరు ధర్మశాస్త్ర విషయమై చనిపోయినవారు మరియు మీరు ఇప్పుడు జీవిస్తున్న జీవితం, క్రీస్తు విశ్వాసము ప్రకారము జీవిస్తున్నారు! మీరు ఇప్పుడు మీరు కృపలో ఉన్నారు, ధర్మశాస్త్రంలో కాదు! ఇది మేము ప్రకటించే శుభసమాచారము(సువార్త)!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను, ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు జీవించుచున్న జీవితము యేసు నామములో దేవుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను.

**తదుపరి అధ్యయనం**
గలతీయులకు 3:10-14

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 5:23-7:59



గురువారం, ఫిబ్రవరి 13

# ఆధ్యాత్మిక శక్తివంతుడు

1 కొరింథీయులకు 2:16
ప్రభువు మనస్సును ఎరిగి ఆయనకు బోధింప గలవాడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము.

ఈ లేఖనములో చెప్పబడుతున్న దానిని మీరు గ్రహించడానికి ప్రయత్నించినప్పుడు మనస్సు కదిలింపబడుతుంది. "ప్రభువు మనస్సును ఎరిగిన వారెవరు? దృశ్యమైనవి మరియు అదృశ్యమైన సమస్తమును సృష్టించిన క్రీస్తు మనస్సును ఎలా తెలుసుకోనగలరు?" అనే ప్రశ్నతో ప్రారంభమవుతుంది.

అయితే ఈ ప్రశ్నార్థకంలో ఆగిపోకండి, ఎందుకంటే మనకు క్రీస్తు మనస్సు ఉందని చెప్పబడింది! ఇది మిమ్మల్ని హల్లెలూయా అని అరుస్తూ దూకేలాగా చేయకపోతే, మరి ఏది మిమ్మల్ని అలా చేస్తుందో నాకు తెలియదు! మీరు క్రీస్తు మనస్సును కలిగి ఉన్నారు. మీరు ఇప్పటికే కలిగి ఉన్నారు! మీరు క్రీస్తు మనస్సును అర్థం చేసుకోవడానికి అధ్యయనం చేయడం లేదు. ఇప్పుడు, మీరు ఆయనను అధ్యయనం చేస్తున్నది, మీకు ఉన్న సామర్థ్యాన్ని మీరు తెలుసుకోని దానిని ఉపయోగించడానికి. శూన్యము నుండి ఆకాశములను, భూమిని సృష్టించినవాని మనస్సును ఊహించుకోండి, నీటి మీద నడిచినవాడు, గుడ్డివాని కళ్ళు తెరిచినవాడు, దెయ్యాలను వెళ్లగొట్టినవాడు, చనిపోయినవారిని లేపినవాడు, ఇంకా, ఇంకా, ఇంకా–ఆ మనసు మీలోనే ఉంది. ఈ వాస్తవికతకు మేల్కొనండి మరియు మీరు తిరుగులేని శక్తిగా, ఒక ఆధ్యాత్మిక శక్తివంతులుగా ఉంటారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను క్రీస్తు మనస్సును కలిగి ఉన్నాను. నేను ఆ వాస్తవికతకు మేల్కొన్నాను. నేను ఒక ఆపలేని శక్తివంతుడిని. యేసు నామములో నా మార్గంలో ఉన్న ఏదైనా సవాలు లేదా అడ్డంకిని నేను అణచివేస్తున్నాను!

**తదుపరి అధ్యయనం**
యెషయా 55:8-11

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 7:60-10:10



శుక్రవారం, ఫిబ్రవరి 14

# సంతోషకరమైన హృదయము

సామెతలు 17:22
**సంతోషముగల మనస్సు ఆరోగ్యకారణము. నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును.**

మీరు మీ శరీరంలో అత్యాధునిక వైద్య సదుపాయంతో తిరుగుతున్నారని మీకు తెలుసా? మీకు అవసరమైనవన్నీ మీ దగ్గరే ఉన్నాయి-ఊహించదగిన ఏదైనా వ్యాధికి నివారణ కూడా. కాబట్టి ప్రశ్న ఏమిటంటే, మీరు అనారోగ్యంగా ఉన్నారా? బైబిలు ఇక్కడ చెబుతుంది నవ్వు ఉత్తమమైన ఔషధమని. అయితే ఇది కేవలం నవ్వు మాత్రమే కాదు. ఇది ప్రభువునందు ఆనందించడం. ఈ రకమైన ఆనందం మీ చుట్టూ జరిగే సంఘటనలపై ఆధారపడి ఉండదు, కానీ మీ ఆత్మలో నుండి ఉద్భవిస్తుంది.

బైబిలు కూడా చెబుతోంది, "యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు" (నెహెమ్యా 8:10). ప్రభువు నుండి వచ్చే ఆనందం ద్వారా మీరు మీ బలాన్ని పొందుతారు. అంతేకాకుండా, "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పీయులకు 4:4) అని కూడా చెబుతుంది. బైబిలు చాలాసార్లు చింతించకుండా, ఆనందంగా ఉండమని చెబుతోంది, ఎందుకంటే అది మీ శ్రేయస్సుకు ప్రాముఖ్యం. ఇది అక్షరాలా ఔషధం లాంటిది.

దెయ్యానికి తెలుసు, అతను చేయాల్సిందల్లా మీ ఆనందాన్ని హరించడం మరియు మీ బలాన్ని తీసివేయడం. దేవుని వాగ్దానాలపై స్థిరంగా ఉండండి, ఎల్లపుడూ ఆనందించండి మరియు మీ శరీరాన్ని పునరుద్ధరించుకుంటూనే అన్ని అవగాహనలకు మించిన శాంతి మీకు ఎల్లప్పుడూ ఉంటుంది!

## ప్రవచనాత్మక ప్రకటన

యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు. ఈ లోకంలో ఏదీ కూడా నా ఆనందాన్ని దూరం చేయదు. నేను ప్రభువునందు ఆనందించుటవల్ల నా శరీరము పునరుత్తేజం పొందుచున్నది. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
1 థెస్సలొనీకయులకు 5:16

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 10:11-13:16



శనివారం, ఫిబ్రవరి 15

# మీకు మీరే ప్రోత్సాహకరంగా మాట్లాడండి

ఫిలేమోనుకు 1:6
క్రీస్తునుబట్టి మీయందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై నీవు అనుభవపూర్వకముగా ఎరుగుటవలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలయునని వేడుకొనుచున్నాను.

మీతో మీరు తరచుగా మాట్లాడుకోవడం మంచిది. మీరే మీ స్వంత శిక్షకుడు, ఆటగాడు, మరియు ప్రోత్సాహకుడు. మీరు విజయం సాధించారని, మీరు ధనవంతులని, మీకు దైవిక ఆరోగ్యం ఉందని మీతో మీరు చెప్పండి, మీరే అసలైన డీల్!

పై లేఖనం చాలా శక్తివంతమైనది మరియు మీరు నిశ్చింతగా గమనించవలసిన అవసరం ఉంది. మీలో క్రీస్తు యేసు ద్వారా ఇప్పటికే ఉన్న ప్రతి మంచి విషయాన్ని మీరు గుర్తించి మరియు పూర్తి జ్ఞానాన్ని కలిగి ఉన్నప్పుడు మీ విశ్వాసం యొక్క సంభాషణ ప్రభావవంతంగా మారుతుందని మనకు చెబుతుంది. ఒక్క నిమిషం నాతో ఉండండి, 'పాలివారగుట లేదా కమ్యూనికేషను' అనే మాటకు కోయినోనియా అంటే సహవాసం, భాగస్వామ్యం, సాన్నిహిత్యం అని అర్థం. 'అనుభవపూర్వకముగా' అనే మాటకు ఎనర్జీస్, అంటే శక్తివంతంగా ఉండటం. చివరగా, 'ఎరుగుటవలన' అనే మాటకు ఎపిగ్నోసిస్, ఇది పూర్తి మరియు ఖచ్చితమైన ప్రత్యక్షత జ్ఞానం. మరో మాటలో చెప్పాలంటే, మీరు తిరిగి జన్మించినప్పుడు మీలో ఇప్పటికే ఉన్నదాన్ని పూర్తిగా గుర్తించినప్పుడు మీ విశ్వాసం కార్యరూపం దాలుస్తుంది.

కాబట్టి, ఒక ప్రత్యేకమైన విషయానికి సంబంధించి మీ గురించి వాక్యము ఏమి చెబుతుందో మీకు మీరే చెప్పుకోవడం ప్రారంభించండి. అద్దంలోకి చూస్తూ, మీకు క్రీస్తు మనస్సు ఉందని, అసాధారణ వ్యూహకర్త యొక్క మనస్సు ఉందని చెప్పండి. మీ మనస్సును దేనిపై ఉంచినా మీరు ఎప్పటికీ విఫలం కారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నాలోని ప్రతి మంచి విషయాన్ని క్రీస్తులో నేను అంగీకరిస్తున్నాను మరియు నా విశ్వాసాన్ని నేను ధైర్యంగా ప్రదర్శిస్తున్నాను. నేను గొప్పగా మాట్లాడతాను; నేను గొప్పగా నడుస్తాను ఎందుకంటే నేను యేసు నామములో గొప్పవాడిని!

తదుపరి అధ్యయనం
ఫిలిప్పీయులకు 4:8-9

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 13:17-15:21



ఆదివారం, ఫిబ్రవరి 16

# మీ సేకరణలను సేకరించే సమయం

సామెతలు 13:22
**మంచివాడు తన పిల్లల పిల్లలను ఆస్తికర్తలనుగా చేయును పాపాత్ముల ఆస్తి నీతిమంతులకు ఉంచబడును.**

ఈ లేఖన భాగము ఒక అందమైన చిత్రాన్ని చిత్రిస్తుంది, కానీ అదే సమయంలో, కేవలం తమ అవసరాలను తీర్చుకోగల కొంత మందికి మరియు తీర్చుకోలేని వారికి ఇది చాలా నిరుత్సాహంగా ఉంటుంది. ఒక మంచి మనిషిగా అర్హత సాధించాలని మరియు తమ పిల్లలు, మనవళ్లు జీవితంలో ఎప్పుడూ ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఎవరు కోరుకోరు?

బైబిలు పూర్తి చేయ లేనిది ఎన్నడూ ప్రారంభించదు. పాపాత్ముల ఆస్తి నీతిమంతులకు ఉంచబడును అని వాక్యం మనకు చెబుతోంది. మీరు క్రీస్తును స్వీకరించినప్పుడు మీరు నీతిమంతులుగా తీర్చబడ్డారు, కాబట్టి పాపాత్ముల ఆస్తి మీరు సేకరించడానికి ఉంచబడింది. మొండి పట్టుదలతో బయటకు వెళ్లి దేవుని బిడ్డగా మీకు న్యాయంగా దక్కాల్సిన వాటిని స్వంతం చేసుకోండి.

పరలోకరాజ్యము బలాత్కారముగా పట్టబడుచున్నది, బలాత్కారులు దాని నాక్రమించుకొనుచున్నారు (మత్తయి 11:12). కాబట్టి సంపద మీ ఒడిలో పడుతుందని ఎదురుచూస్తూ కూర్చోకండి. వెళ్ళి పొందుకునే(go-getter) వాడిగా ఉండండి, బయటకు వెళ్లి ఇప్పటికే ఉంచబడిన సంపదను సేకరించడానికి వలలు వేయడం ప్రారంభించండి. వ్యాపారం లేదా ఏదైనా చేయండి, తద్వారా మీరు మీ సంపదను సేకరించవచ్చు.

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుని బిడ్డగా, నేను నా హక్కును వినియోగించుకుంటాను మరియు అతిపెద్ద సంపద బదిలీని నమోదు చేస్తాను. నా వ్యాపారం అభివృద్ధి చెందుతోంది. యేసు నామములో అనేక నూతన ఆదాయ మార్గాలు నా ముందుకు వస్తున్నాయి!

**తదుపరి అధ్యయనం**
2 రాజులు 7:5-8

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 15:22-16:50



సోమవారం, ఫిబ్రవరి 17

# కొండమీదనుండు పట్టణము

మత్తయి 5:14
**మీరు లోకమునకు వెలుగైయున్నారు; కొండమీదనుండు పట్టణము మరుగై యుండనేరదు.**

మీరు ఆశ్చర్యపడవచ్చు మరియు ఫిర్యాదు కూడా చేయవచ్చు, ప్రజలు ఎల్లప్పుడూ తమ సమస్యలను పరిష్కరించడానికి మీ వద్దకు వస్తుంటారని, డబ్బును అప్పుగా తీసుకోవడానికి లేదా మీకు ఇప్పటికే పరిష్కరించడానికి మీ స్వంత సమస్యలు ఉన్నప్పటికి సలహా కోసం అడుగుతారని.

ఈరోజు వాక్యము యొక్క రెండవ భాగాన్ని మీరు చూడాలని నేను కోరుతున్నాను. అది మనల్ని కొండ మీద మరుగై యుండలేని పట్టణంతో పోలుస్తుంది. చూడండి, మీ జీవితంలో దేవుని ఆశీర్వాదాలు కనిపించడం ప్రారంభించినప్పుడు మీరు మరుగై యుండలేరు. "నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము" అని కూడా చెబుతోంది (1 తిమోతి 4:15). ఒక పట్టణము వ్యాపార కేంద్రంగా, రోజువారీ అవసరాలకు వనరుగా పనిచేస్తుంది. ప్రజలు జీవనోపాధి కొరకు పట్టణాలకు ప్రయాణిస్తుంటారు. ఇది ఎటు వెళుతుందో మీరు చూస్తున్నారా?

సహాయము కొరకు ప్రజలు మీ వద్దకు వచ్చినప్పుడు ఆశ్చర్యపడకండి; మన వెలుగు మరియు జీవనోపాధికి ప్రాధమిక మూలమైన క్రీస్తులో మీరు అనుసంధించబడ్డారు గనుక మీరు వారికి ఒక పట్టణం లాంటి వారు. వారు మిమ్మల్ని ఒక పరిష్కార కేంద్రంగా చూస్తారు, కాబట్టి మీ కుటుంబానికి యోసేపుగా ఉండండి మరియు వారిని పేదరికం నుండి బయటకు నడిపించండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను లోకమునకు వెలుగైయున్నాను. నేను ఒక పరిష్కార కేంద్రం. నేను నా తరాన్ని పేదరికం నుండి బయటికి నడిపించేవాడిని, యేసు నామములో వారు నా జీవితంలో సాక్ష్యంగా చూచిన దానివల్ల నేను సేవించే దేవుని గురించి వారు తెలుసుకుంటారు!

**తదుపరి అధ్యయనం**
యోహాను 7:38

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 17-20






# అంతిమ ఖజానా

లూకా 12:33
మీకు కలిగినవాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతగిలని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించు కొనుడి; అక్కడికి దొంగరాడు, చిమ్మెటకొట్టదు

ఇదిగో చూడండి: మనకు అతిపెద్ద బ్యాంకుకు ప్రవేశం ఉంది మరియు అది మాంద్యం-లేనిది! దానిలోకి ఏ దొంగ కూడా చొరబడే సాహసం చేయని ఉన్నత-సాంకేతిక, అత్యాధునిక భద్రతా లక్షణాలు కలిగి ఉంది. 2008 లో, ప్రపంచం భారీ మాంద్యాన్ని అనుభవించింది మరియు ప్రజలు బ్యాంకులలో ఉంచిన జీవిత పొదుపుతో సహా అనేక రకాల నష్టాలను ఎదుర్కొన్నారు.

కానీ మనము ఈ లోకానికి చెందిన వారము కాదు. దేవుని రాజ్య పనికి మనము ఇవ్వడం ద్వారా మన నిధులను పరలోకంలో భద్రపరచడానికి, సర్వ భద్రమైన పరలోక ఆర్థిక సంస్థకు మనకు ప్రత్యేక ప్రవేశం ఉంది. ఇది అత్యంత అధిక రాబడులతో మరియు భక్షకుల నుండి హామీ భద్రత కలిగిన పెట్టుబడి. మీరు అధిక రాబడిని పొందడమే కాకుండా పరలోకంలో ఉన్న మీ నిధితో పాటు మీ హృదయం కూడా అనుసరిస్తుంది. అంటే మీరు మీ నిధితో పాటు మీ హృదయాన్ని కూడా యాంత్రికంగా దేవునికి ఇస్తున్నారని దీని అర్థం. ఇప్పుడు, మీ హృదయం దేవునితో ఉన్నప్పుడు, అది మీ ఊహకు మించిన రీతిలో స్పందించేలా ఆయనను ప్రేరేపిస్తుంది. కాబట్టి మీ నిధిని పరలోకంలో భద్రపరచడం ఒక సంప్రదాయముగా చేసుకోండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను పరలోక బ్యాంకు యొక్క ప్లాటినం కార్డు సభ్యుడిని; నేను క్రమముగా జమచేసే వ్యక్తిని; ఇవ్వడం నా సాంప్రదాయం; నేను ఒక దేవుని రాజ్య వ్యసనపరుడిని మరియు యేసు నామములో నా ఉపసంహారణలు లెక్కించ లేనంతగా ఉన్నాయి! ఆమెన్.

తదుపరి అధ్యయనం
2 కొరింథీయులు 9:7-8

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 21-23



బుధవారం, ఫిబ్రవరి 19

# వాక్య పండితులుగా మారండి

2 తిమోతి 2:15
**దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము.**

ఒక తిరిగి జన్మించిన దేవుని బిడ్డగా, మీరు వెంటనే సీయోను పౌరులుగా మారారు. ఈ రాజ్యం దాని స్వంత నియమాల ప్రకారం పనిచేస్తుంది కాబట్టి అది పౌరులు కాని వారికి మూర్ఖత్వం అని బైబిలు చెబుతోంది. అంటే ఈ నూతన రాజ్యము గురించి నేర్చుకోవాల్సింది చాలా ఉందని దీని అర్థం.

మనము ప్రవర్తనా నియమావళిని నేర్చుకోవడం తప్పనిసరి అయినప్పటికీ దానితో వచ్చే ప్రయోజనాలను మనం పూర్తిగా ఉపయోగించుకోవడానికి రాజ్య సూత్రాల గురించి అవి ఎలా పనిచేస్తాయి మరియు వాటి పౌరునిగా ఉండడం ఎందుకు అవసరమో అనే విషయాల గురించి కూడా బాగా తెలుసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ జ్ఞానం, మీరు ఈ గడియకు సంబంధించిన సందేశాన్ని పంచుకోవడానికి మరియు సవాలు చేయబడిన చోట మీ విశ్వాసాన్ని సమర్థించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తును మీరు స్వీకరించిన క్షణం, మీరు లోకములోకి వెళ్ళడానికి అధికారము గల అభ్యర్థిగా ఉన్నారు. కాబట్టి, మీరు వాక్యాన్ని అధ్యయనం చేయడం మరియు వాక్య పండితులుగా మిమ్మల్ని మీరు చూపించుకోవడం అవసరం. మీరు అలా చేస్తున్నప్పుడు, మీలోని శక్తిని కూడా మీరు బహిర్గతం చేస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక వాక్య పండితుడిని. నాకు వాక్యంపట్ల శీఘ్ర అవగాహన ఉంది మరియు నేను శుభ సమాచారము(సువార్త) పంచుకునే వారితో స్పష్టంగా చెప్పగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాను. నేను వాక్యములో మరింత లోతుగా వెళ్తున్నపుడు, యేసు నామములో నా ప్రాంతాలు విస్తరిస్తున్నాయి!

**తదుపరి అధ్యయనం**
2 తిమోతి 4:2

**365 రోజుల బైబిల్ పఠన సవాలు**
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 24:1-26:34



గురువారం, ఫిబ్రవరి 20

# ఖాళీ సమయ సమావేశాలు

మత్తయి 14:23
ఆయన ఆ జనసమూహములను పంపివేసి, ప్రార్థనచేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను.

ప్రభువైన యేసు ఈ లోకంలో పరిచర్య చేస్తున్న సమయంలో, ఆయన ఎప్పుడూ ప్రార్థనలో సమయాన్ని గడపడానికి ప్రశాంతతను మరియు నిశ్శబ్దాన్ని కనుగొనగల కొండలకు ఆయన తరచుగా వెళ్ళేవారని మీరు గమనిస్తారు. ఆయన ప్రార్థనలో శక్తిని పొందుటకు చుట్టుపక్కల ప్రజల హడావుడి మరియు సందడి నుండి తనను తాను దూరంగా ఉంచుకున్నారు. ఆయన పూర్తి అధికారముతో తిరిగి వచ్చి, వింతైన అద్భుతాలు చేయడం, దెయ్యములను వెళ్లగొట్టడం మరియు తుఫానులను ఆగమని ఆజ్ఞాపిస్తారు.

మీరు మీ ఆత్మను ఎంత తరచుగా రీఛార్జ్ చేస్తారు? పరిశుద్ధాత్మతో నిశ్శబ్ద సహవాసం చేసే క్షణాలు మీ ఆధ్యాత్మిక ఎదుగుదలకు మరియు ఆయనతో పరిచయానికి చాలా ముఖ్యమైనవి. విజ్ఞాపనలతో కూడిన ప్రార్థనా సమయం గురించి నేను మాట్లాడటం లేదు, నేను మాట్లాడుతున్నది కేవలం సహవాసం కోసమే. కీర్తనలు 46:10 ఇలా చెప్తుంది, "ఊరకుండుడి నేనే దేవుడనని తెలిసికొనుడి." మీరు అవగాహనకు మించిన గొప్ప ప్రశాంతతతో కప్పబడి ఉన్నారు తద్వారా మీరు బయటకు వచ్చినప్పుడు మీ వాతావరణాన్ని నిశ్చలంగా ఉండమని ఆదేశించవచ్చు, ఎందుకంటే ప్రభువైన యేసు తుఫానును శాంతపరిచినట్లే మీలో ఉన్నదాన్ని మీరు బయటకు తీస్తారు. ప్రార్థనలో తరచుగా ఖాళీ సమయ సమావేశాలు ఉండేలా చూసుకోండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను నా జీవితంలో శాంతి మరియు ప్రశాంతతను ఆజ్ఞాపిస్తున్నాను. నా చుట్టూ ఉన్న గందరగోళంతో సంబంధం లేకుండా, నేను స్థిరంగా దేవుని వాక్యములో నాటబడి ఉన్నాను మరియు పరిశుద్ధాత్మ శక్తితో శక్తివంతంగా ఉన్నాను!

**తదుపరి అధ్యయనం**
1 కొరింథీయులు 14:2-4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 26:35-28:31



శుక్రవారం, ఫిబ్రవరి 21

# దేవుని చిత్తానికి ప్రతిరూపాలు

అపొస్తలుల కార్యములు 12:5
**పేతురు చెరసాలలో ఉంచబడెను, సంఘమయితే అతనికొరకు అత్యాసక్తితో దేవునికి ప్రార్థనచేయుచుండెను.**

దేవుడు ఆదామును సృష్టించినప్పుడు, అతనికి ఈ లోకంలో ఉన్న ప్రతిదానిపై పాలించే మరియు ఆధిపత్యం వహించే అధికారాన్ని ఇచ్చాడు. తర్వాత ప్రభువైన యేసు వచ్చి అదేవిధంగా పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది అని చెప్పెను. తర్వాత శత్రువును జయించుటకు అతనిపై సర్వాధికారమును ఇస్తూ సర్వ లోకానికి వెళ్ళమని ఆయన మనలను ఆజ్ఞాపించెను.

దేవుని విషయానికొస్తే, ఈ లోకంలో మనం ఆధిపత్యం చెలాయించడానికి అవసరమైన శక్తి మరియు అధికారము ఆయన మనకు ఇచ్చారు. మీరు ముందు కొన్ని వచనాలను చదివితే, హేరోదు అప్పుడే యాకోబును చంపాడు మరియు ఇప్పుడు పేతురును బంధించి అతన్ని చంపడానికి ముందుకు వచ్చాడని మీరు చూస్తారు. ఈసారి సంఘము మేల్కొని అత్యాసక్తితో ప్రార్థించెను. వారు పరిస్థితిపై దేవుని చిత్తాన్ని ప్రార్థించడానికి మరియు అమలు చేయడానికి తమ బాధ్యతను నిర్వర్తించారు. దేవుని చిత్తాన్ని అమలు చేసే బాధ్యత మీపై ఉంది. పేతురును చెరసాల నుండి రక్షించడానికి సంఘము ప్రార్థన చేసి పరలోకము యొక్క శక్తులను విడుదల చేసినట్లే, ప్రార్థించండి మరియు మీ జీవితంలో పరలోక శక్తులను విడుదల చేయండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను నా జీవితంపై దేవుని చిత్తాన్ని ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. నా జీవితంలోని ప్రతి అంశంలో ఆధిపత్యం వహించడానికి నేను నా అధికారాన్ని ఉపయోగిస్తాను. యేసు నామములో నా శరీరానికి స్వస్థత చేకూర్చడానికి మరియు నాకు ఆర్థిక వనరులను తీసుకురావడానికి నేను దేవదూతలను మోహరిస్తున్నాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 1:14

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 29:1–31:47



శనివారం, ఫిబ్రవరి 22

# మొదటి ప్రేమ

ప్రకటన 2:4
**అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది.**

మీరు చేస్తున్న దేవుని పనిలో దేవుడిని నిర్లక్ష్యం చేసేంత బిజీగా ఉండటం చాలా సులభం అని మీకు తెలుసా? మీరు దేవుని యొక్క మంచి సేవకున్ని అని మిమ్మల్ని మీరు నమ్ముతారు మరియు గర్వపడతారు కూడా, ఎల్లప్పుడూ సంఘ కార్యకలాపాల ప్రణాళికలను చేస్తూ, సమాజాలలోకి వెళ్తూ, వృద్ధులు మరియు అనాథలను సందర్శిస్తూ, సంఘంలో సేవ చేయడం మరియు మరెన్నో.

కానీ ఈ లేఖన భాగములో మనము దేవుడు ఏ దృష్టితో చూస్తున్నారో తెలుసుకుంటాము. సంఘము చేస్తున్న గొప్ప పనిని ఆయన ప్రశంసిస్తున్నారు కాని ప్రభువుతో వారి నడకలో ఉన్న పెద్ద లోపాన్ని త్వరగా ఎత్తి చూపారు. ఆయన "మొదట నీకుండిన ప్రేమను నీవు మరచితివి" అని అనెను. దీనిని ఊహించుకోండి, "మీరు నన్ను మరిచితిరి, తిరిగి రండి" అని ప్రభువు స్వయంగా చెబుతున్నారు. ఇది మీకు మీరే గుర్తుంచుకుంటారా లేదా మీ మొదటి ప్రియుడు లేదా ప్రియురాలిని మాత్రమే మీరు గుర్తుంచుకుంటారా?

ఈ రోజు, మీ హృదయాన్ని మరల ఆయన వైపు తిప్పండి, ఆ మొదటి ప్రేమకు తిరిగి వెళ్ళండి. మీరు ఆయనను ఆరాధిస్తున్నప్పుడు ఆయన హృదయాన్ని మళ్ళీ ప్రేమించడం నేర్చుకోండి. లోకంలోని శబ్దాల నుండి వైదొలగండి మరియు ఆయనతో ప్రార్థనలో నాణ్యమైన సమయాన్ని గడపండి. ఈ రోజు, ఆయనతో సహవాసం చేయడానికి సమయం కేటాయించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు నేను నా హృదయాన్ని దేవుని వైపు నూతనమైనదిగా తిప్పుకొనుచున్నాను. రాజుల రాజు పట్ల నా ప్రేమను పునఃనిర్మించుకొని పునరుద్ధాటిస్తున్నాను. నేను ఆయనతో పెనవేసుకొని ఉన్నాను మరియు నేను ఆయనచే ఎంతగానో ప్రేమించబడ్డాను! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
2 దినవృత్తాంతములు 7:14

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 31:48–33:56



ఆదివారం, ఫిబ్రవరి 23

# బుల్డోజరు

అపొస్తలుల కార్యములు 17:28
**మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె—మన మాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు.**

చాలాసార్లు, క్రైస్తవులు కేవలం జీవితాన్ని నిలదొక్కుకోవడం, మనుగడ సాగించడం, విరిగిపోయిన, విఫలమైన మరియు అసహ్యించుకునే జీవితాన్ని గడుపుతారు. కొంతమంది "ఈ పరిస్థితుల కింద, నేను ఫిర్యాదు చేయలేను" అని చెప్పడం కూడా మీరు విని ఉంటారు లేదా మీరు ఎవరిని అయిన ఎలా ఉన్నారని అడిగితే వారు "మాదిరిగా ఉన్నానని" చెబుతారు. మీరు మాదిరిగా ఉంటే, మీరు మంచిగానే ఉన్నారు. మీరు మంచిగా ఉన్నారని చెప్పడం నేరం కాదు లేదా గొప్పలు చెప్పుకోవడం కాదు.

ఏదేమైనా మనము మాట్లాడుకుంటున్న విషయానికి వద్దాం. మీరు ఈ లోకమునకు చెందినవారు కానందున ఈ లోకపు పోకడలతో వెళ్ళకండి. పరిస్థితుల క్రింద ఉండడం మానండి. మీరు ఎవరో మరియు ఎవరి వారో మీరు తెలుసుకోండి. నేటి లేఖనాన్ని చూడండి: "మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము." క్రీస్తులో మనము ఉనికిని కలిగి ఉన్నాము. సహోదారుడా, సహోదరి మీరు అంతిమ బుల్డోజరు లో ఉన్నారు! మీరు చెమట కూడా పట్టకుండా కఠినమైన పరిస్థితిని అధిగమించవచ్చు. శత్రువు మిమ్మల్ని కట్టడి చేశాడని భావించినప్పుడు లేదా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలినప్పుడు లేదా మరొక మహమ్మారి వచ్చినప్పుడు...క్రీస్తులో మీ స్థానమును బట్టి మీరు వీటన్నిటికీ అతీతులు! అది మీలో వాస్తవరూపం దాల్చే వరకు మీరు ధ్యానించవలసిన లేఖన భాగము ఇది. మీరు అరుస్తూ మరియు కేకలు వేస్తూ, యేసు నామములో గోడ గుండా కూడా పరుగెత్తగలరు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను అజేయుడిని, విరిగిపోను! నేను రాజైన క్రీస్తు యేసులో ఉన్నాను కాబట్టి నా మార్గములో ఏది నిలిచినా, ఎలాంటి అడ్డంకులు ఎదురైనా, అధిగమిస్తూ ముందుకు సాగుతూనే ఉంటాను. హల్లెలూయా!

**తదుపరి అధ్యయనం**
యోహాను 15:4–5

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: సంఖ్యాకాండము 34–36; ద్వితీయోపదేశకాండము 1:1–15



సోమవారం, ఫిబ్రవరి 24

# అత్యంత విలువైన ఆటగాడు

అపొస్తలుల కార్యములు 9:36-40
మరియు యొప్పేలో తబితా అను ఒక శిష్యురాలు ఉండెను; ఆమెకు భాషాంతరమున దొర్కా అని పేరు. ఆమె సత్క్రియలను ధర్మకార్యములను బహుగా చేసి యుండెను. ఆ దినములయందామె కాయిలాపడి చనిపోగా, వారు శవమును కడిగి మేడ గదిలో పరుండ బెట్టిరి. లుద్ద యొప్పేకు దగ్గరగా ఉండుటచేత పేతురు అక్కడ ఉన్నాడని శిష్యులు విని, అతడు తడవుచేయక తమయొద్దకు రావలెనని వేడుకొనుటకు ఇద్దరు మనుష్యులను అతని యొద్దకు పంపిరి. పేతురు లేచి వారితోకూడ వెళ్లి అక్కడ చేరినప్పుడు, వారు మేడగదిలోనికి అతనిని తీసికొనివచ్చిరి; విధవరాండ్రందరు వచ్చి యేడ్చుచు, దొర్కా తమతోకూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలును వస్త్రములును చూపుచు అతని యెదుట నిలిచిరి. పేతురు అందరిని వెలుపలికి పంపి మోకాళ్లూని ప్రార్థనచేసి శవమువైపు తిరిగి—తబితా, లెమ్మనగా ఆమె కన్నులు తెరచి పేతురును చూచి లేచి కూర్చుండెను.

ఉదాహరణకు, జాతీయ ఫుట్ బాల్ లీగ్ (NFL)లో, అత్యంత విలువైన ఆటగాడు అవార్డు(MVP) అని పిలువబడే ప్రతిష్టాత్మక అవార్డు అసాధారణ ప్రదర్శన చేసిన ఆటగాడికి ఇవ్వబడుతుంది. వారు పెద్ద చెల్లింపు చెక్కును పొందుతారు మరియు భవిష్యత్తులో చెల్లించే చెక్కులకు కూడా వారి విలువ పెరుగుతుంది.

ఇప్పుడు ఎంవీపీ(MVP) దొర్కాను చూడండి. ఆమె అనారోగ్యంతో మరణించింది మరియు ఆమె లేకుండా ఆమె 'బృందం' మనుగడ సాగించలేకపోయింది, కాబట్టి వారు ఆమెను బ్రతికించడానికి అపొస్తలుడైన పేతురును పిలిచారు. మీ గురించి కూడా అలా చెబుతారా? ఈ రోజు మీ కుటుంబములో, మీ సంఘములో మరియు మీరు పని చేసే విభాగములో ఆ MVPగా ఉండటానికి కృషిచేయండి. మీ దాతృత్వమునకు మరియు మీ సేవకు ప్రసిద్ధి చెందండి. దేవుని రాజ్యములో మీ విలువ పెరుగుతున్న కొద్దీ మీరు మీ భవిష్యత్తును కూడా భద్రపరుచుకుంటారు, మరణము కూడా మిమ్మల్ని తాకడానికి అనుమతించబడదు.

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు నేను నా ప్రపంచంలో MVP అయ్యే మార్గంలో పయనిస్తున్నాను. నేను నా వృత్తిలో అవసరమైన వాడిని మరియు భర్తీ చేయలేనివాడిని. ఆ కారణంగా, యేసు నామములో నా భవిష్యత్తు చాలా ప్రకాశవంతంగా ఉంది!

తదుపరి అధ్యయనం
అపొస్తలుల కార్యములు 10:1-4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ద్వితీయోపదేశకాండము 1:16-3:29



మంగళవారం, ఫిబ్రవరి 25

# మీ సోదరుడికి కావలివాడుగా ఉండండి

హెబ్రీయులకు10:24-25

**కొందరు మానుకొను చున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగుచేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము.**

స్నేహితులు మరియు సహోద్యోగుల నుండి వచ్చే ఒత్తిడి గురించి ప్రజలు తరచుగా ప్రతికూలంగా మాట్లాడతారు, కానీ నేటి లేఖనం మనల్ని ప్రభావితం చేయమని ప్రోత్సహిస్తుంది మరియు మన ప్రేమను వ్యక్తీకరించడానికి, మనము ఎక్కడ ఉన్నా సానుకూలంగా ప్రభావితం చేయడానికి ఒకరినొకరు ప్రోత్సహించండి. బైబిలు చెప్తుంది, **"ఇనుముచేత ఇనుము పదునగును; అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును"** (సామెతలు 27:17).

అందుకే సెల్ గ్రూపులో లేదా సహవాసములో భాగం కావడం చాలా ముఖ్యం, ఇందులో ఒకే రకమైన ఆలోచనలు గల వ్యక్తుల చిన్న సమూహం ఉంటుంది, ఆ సమూహం లో మీరు వాక్యాన్ని నెమరువేస్తూ మరియు ఆచరణలో పెట్టవచ్చు. ఉదాహరణకు, మీరు స్వస్థత గురించిన లేఖనాలను చదివి, ఆ తర్వాత బయటకు వెళ్ళి రోగుల కొరకు ప్రార్థించి, మీ ఫలితాలను పంచుకోవడానికి మీరు తిరిగి వస్తారు. సంఘము లేదా చర్చి మానకుండా ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని వాక్యము చెబుతోంది! కాబట్టి, చర్చికి రావడం మానవద్దని ప్రోత్సహించడానికి మీరు ఎవరిని పిలుస్తున్నారు? ఈ రోజు మీ సోదరుడికి కావలివాడుగా ఉండండి, ఈ రోజు మీ సహోదరుడు మరియు సహోదరిని పరిశీలించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను నా సహోదరుడికి కావలివాడిని. యేసు నామములో నా సోదరులు మరియు సోదరీమణులు నన్ను ప్రోత్సహిస్తున్నట్లే, క్రీస్తులో మరింత ఉన్నత శిఖరాలను మరియు లోతులను చేరుకోమని నేనును ప్రోత్సహిస్తున్నాను! ఆమేన్.

**తదుపరి అధ్యయనం**

అపొస్తలుల కార్యములు 2:46-47

365 రోజుల బైబిల్ పఠన సవాలు

నేటి మీ లేఖనము: ద్వితీయోపదేశకాండము 4:1-6:15



బుధవారం, ఫిబ్రవరి 26

# అసాధారణ గొప్ప కార్యములు

దానియేలు 11:32
**అందుకతడు ఇచ్చకపుమాటలు చెప్పి నిబంధన నతిక్రమించువారిని వశపరచుకొనును; అయితే తమ దేవుని నెరుగువారు బలముకలిగి గొప్ప కార్యములు చేసెదరు.**

ప్రపంచ ప్రమాణాల ప్రకారం, జ్ఞానమే శక్తి అని మనము చెబుతాము మరియు మీరు పనిచేస్తున్న రంగంలో మీకు తెలిసిన వాటి గురించే మీకు వేతనం లభిస్తుంది. పై లేఖనము చెబుతోంది తమ దేవుని నెరుగువారు బలముకలిగి ఉంటారు, వారు ఆధ్యాత్మిక దిగ్గజాలుగా ఉండి గొప్ప కార్యములు చేసెదరు! బైబిలు ఇక్కడ పదాల ఎంపికలో చాలా ఉద్దేశపూర్వకంగా ఉంది. అది 'గొప్ప కార్యములు' అని చెబుతుంది, అంటే మీరు ప్రత్యేక ప్రభావములు లేకుండా అసాధారణమైన పనులను చేస్తారు!

మీరు వాక్యము ద్వారా దేవుని గురించి తెలుసుకున్నప్పుడు ఈ స్థాయిలను చేరుకోవడం సులభం. మీరు మొదటి నుండి చివరి వరకు ఆయన చరిత్రను పరిశీలిస్తే, ఆయన ఏ యుద్ధంలోనూ ఓడిపోలేదని మీరు గ్రహిస్తారు. వాస్తవానికి, బైబిలు ఆయనకు వ్యతిరేకంగా నిలబడి పూర్తిగా ఓడిపోయిన వ్యక్తుల యొక్క కథల సేకరణ అని మీరు చూస్తారు. అటువంటి చరిత్రతో, ఎప్పుడూ ఓడిపోని వ్యక్తి మీకు మద్దతు ఇస్తున్నారని తెలుసుకోవడం ద్వారా మీరు ఏ సవాలునైనా స్వీకరించవచ్చు. "పౌలును ఎరుగుదును" (అపొస్తలుల కార్యములు 19:15) అని దయ్యము కూడా ఒప్పుకున్నట్లు, పౌలు వలె మీరు కూడా ఆత్మలో ప్రకాశిస్తూ మీ శత్రువును భయభ్రాంతులకు గురిచేస్తారు. మరింత లోతుగా వెళ్ళి ప్రత్యక్షతల ద్వారా మీ దేవునిని తెలుసుకోండి మరియు మీరు క్రిస్మస్ కు ఏమి పొందుతారో మీరు చూస్తారు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను సేవించే దేవుని గురించిన జ్ఞానాన్ని లోతుగా వెదకినప్పుడు, నేను బలపడుతున్నాను. యేసు నామములో అసాధారణమైన వాటిని చేయగల నా సామర్థ్యము అభివృద్ధి చెందింది! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 13:5-6

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ద్వితీయోపదేశకాండము 6:16-9:21



గురువారం, ఫిబ్రవరి 27

# వ్యవస్థ మోసం చేయబడింది

2 కొరింథీయులు 5:6
**వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము**

ఈ లోకములో మన నడక మన ప్రయోజనం కొరకు మోసపూరితం చేయబడింది అది శత్రువుకు కూడా న్యాయంగా లేదు! పై లేఖనము ఇలా చెబుతోంది: మనము వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము, ఇది నిజముగా సత్యం, ఎందుకంటే నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును. కానీ ఇక్కడ ఒక మెరుపు వార్త ఉంది: ఈ ప్రవచన పరిచర్యలో ఉండుటవల్ల, మీరు ప్రవచింపబడిన వాతావరణంలో నడుస్తున్నారు. సాంకేతికంగా, మీకు తెలియని భవిష్యత్తులోకి గుడ్డిగా నడవడం లేదు, లేదు, నేను ఇప్పటికే సంవత్సరం మొత్తం నడిచాను మరియు అది మంచిదని, శ్రేయస్సు ఎదురుచూస్తుందని చూశాను.

నాతో కలిసి ఉండడం ద్వారా, నా జీవితంపై ఉన్న కృపలో మీరు భాగస్వాములయ్యారు. నా జీవితంలో మీరు చూసే ప్రతి దానికీ మీకు ప్రవేశము ఉంది. అది చాలదన్నట్లు, సమస్త సృష్టి మీ స్వరము విని మీ ఆజ్ఞలను పాటించాలని ఆజ్ఞాపించబడింది. మీరు ఒక విత్తనాన్ని భూమిలో నాటినప్పుడు, అది విస్తరించడానికి ఉద్దేశించబడింది. అదేవిధంగా, మీరు మాట్లాడేదాన్ని సృష్టించడానికి మీ స్వరము ఉద్దేశించబడింది. కాబట్టి నాకు చెప్పండి, మీరు ఎల్లప్పుడూ గెలవడానికి ప్రతిదీ ఏర్పాటు చేయబడినప్పుడు మీరు ఎలా ఓడిపోతారు!?

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు నుండి, నా వద్ద ఉన్న ప్రతి సదవకాశమును నేను ఉపయోగిస్తాను. ప్రవక్త యూబర్ట్ ఏంజెల్ నా సదవకాశమును. నేను ఆయనతో భాగస్వామిగా ఉండుటవల్ల, ఆయన జీవితంపై ఉన్న కృపలో నేను పాలుపంచుకుంటున్నాను. యేసు నామములో ఆయన చూపిన ఫలితాలనే నేను కూడా చూపిస్తాను! దేవునికి మహిమ కలుగుగాక.

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 1:7

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ద్వితీయోపదేశకాండము 9:22-12:32



శుక్రవారం, ఫిబ్రవరి 28

# ప్రక్రియను విశ్వసించండి

హెబ్రీయులకు 4:11
**కాబట్టి అవిధే యతవలనవారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము.**

కొన్ని సంవత్సరాలుగా, మీరు మీ మాన్యువల్ కారును నడుపుతున్నారు, దానిలో మీరు స్టీరింగ్, గేర్లు, బ్రేక్ మరియు యాక్సిలరేటరును ఉపయోగించాల్సి ఉంటుంది. తర్వాత అకస్మాత్తుగా మీరు దేవుని ఆశీర్వాదాల పరిమాణాలకి మేల్కొన్నారు మరియు ఇప్పుడు మీకు టెస్లా సైబరుట్రక్కు ఉంది. ఇది మీరు కూర్చొని టీ తాగుతున్నప్పుడు తనంతట తాను డ్రైవింగ్ చేస్తుంది. మొదట్లో, ఇది ఒక సవాలుగా ఉంటుంది ఎందుకంటే మీకు అలవాటైన పనిని మీరే చేయాలనుకుంటారు.

అందుకే నేటి లేఖనం చెబుతోంది ఆయన విశ్రాంతిలోకి ప్రవేశించడానికి జాగ్రత్తపడమని. మీరు చేయవలసిన కృషి ఏమిటంటే మంచి చేయడానికి, సరిగ్గా జీవించడానికి, దేవునితో సరైన స్థితిని సంపాదించడానికి మీ మనస్సును నిలువరించకుండా ప్రయత్నించడం. ప్రభువు మన కొరకు ఏమి చేసాడో దానికి మేల్కొమని చెప్పబడుతున్నాము, తద్వారా మనం పనిచేసే అవసరం లేకుండా ఆయనలో విశ్రాంతి పొందాలి మరియు మనకు అనుగ్రహించిన కృపను సద్వినియోగం చేసుకోవాలి. మీరు ఆయన విశ్రాంతిలోకి ప్రవేశించినప్పుడు ఇకపై పని చేసేది మీరు కాదు కానీ దేవుని కృప ఇప్పుడు మీ ద్వారా మీ మనస్సును కదిలించే మార్గాల్లో పనిచేస్తుంది. ఇప్పుడు అదే శుభ సమాచారము!

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు, నేను నా సామర్థ్యంతో పనులు చేయడానికి ప్రయత్నించడం మానేస్తాను. నేను ఆయన విశ్రాంతిలోకి ప్రవేశిస్తాను. యేసు నామములో ఇకనుండి నేను చేసే ప్రతి పని పరిశుద్ధాత్మచే శక్తిపొందుచున్నది! ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 2:13

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: ద్వితీయోపదేశకాండము 13:1–16:8




శనివారం, మార్చి 1

# ఒక్క సంఘటన

**అపొస్తలుల కార్యములు 9:3**
**అతడు ప్రయాణము చేయుచు దమస్కుదగ్గరకు వచ్చినప్పుడు, అకస్మాత్తుగా ఆకాశమునుండి యొక వెలుగు అతనిచుట్టు ప్రకాశించెను.**

మా పరిచర్యకు టన్నులకొద్దీ ప్రజలు తరలిరావడం చూసినప్పుడు నేను ఎప్పుడూ విస్మయం చెందుతాను. కొందరు నేను ఉచ్చరించడానికి లేదా పలకడానికి కూడా కష్టంగా ఉన్న దేశాల నుండి వస్తారు. నేను ఇవన్నీ చూస్తుంటే నా మనసు ఒక అడవి సీతాఫలం చెట్టు నుండి దేవుని స్వరము విన్న ఆ రోజుకి తిరిగి వెళ్తుంది. జింబాబ్వేలోని చివాంబ అనే మారుమూల ప్రాంతంలో నేను చిన్నవాడిగా ఉన్నప్పుడు నాకు ఆ ఒక్క సంఘటన జరిగింది. కాబట్టి, మన పరిచర్యకు తరలి వచ్చే ప్రజలందరూ ఆ ఒక్క సంఘటన యొక్క ఫలితము.

మీకు కేవలం ఒక్క సంఘటన మాత్రము అవసరం! అపొస్తలుడైన పౌలు ఆ దర్శనాన్ని కాదనలేనని చెప్పాడు. ఆ దర్శనము యొక్క బలీయమైన శక్తి అతని పరిచర్యకు అంతిమ ఉద్దేశ్యం. దమస్కునకు వెళ్లే మార్గంలో జరిగిన ఆ ఒక్క సంఘటన సమస్తమును మార్చి వేసింది. ఈ ప్రవచనాత్మక సందేశాన్ని మీరు చదువుతున్నప్పుడు, ఈ రోజు ఇది మీ స్వంత సంఘటన. అన్ని చింతలు, పాపాలు, తప్పులు మరియు అసమర్థతలను మరచిపోండి. దేవుడు మిమ్మల్ని గొప్పతనం కొరకు సన్నద్ధం చేస్తున్నాడు మరియు ఆయనతో, యేసు నామములో ఏదీ అసాధ్యం కాదు.

## ప్రవచనాత్మక ప్రకటన

ఈ రోజు నా సంఘటన రోజు. నా జీవితము పూర్తిగా మారిపోయింది. యేసు మహోన్నత నామములో స్తబ్దత, తప్పిదము లేదా అవమానము ఇక లేవు.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 126:1

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 16:9–19:21



ఆదివారం, మార్చి 2

# సీయోనులో జన్మించారు

కీర్తనలు 87:5
ప్రతి జనము దానిలోనే జన్మించెననియు సర్వోన్నతుడు తానే దాని స్థిరపరచెననియు సీయోనునుగూర్చి చెప్పుకొందురు.

అనేక మంది తమ వైఫల్యాలను తమ కుటుంబ నేపథ్యాలు మరియు వంశపారంపర్యతకు కారణమని భావిస్తారు. అయితే, ఒక నూతన వాస్తవం ఇంకా వారి మనస్సులలో మునగవలసి ఉంది. దేవుని రాజ్యములో ఉన్నవారు సీయోనులో జన్మించారు అని బైబిలు చెప్తుంది. మీ జనన ధృవీకరణ పత్రం మీరు ఫలానా పట్టణం లేదా గ్రామంలో జన్మించారని చెప్పవచ్చు, కానీ అది పట్టింపు లేదు ఎందుకంటే మీ నూతన వ్యక్తి ఆ గ్రామము నుండి జన్మించలేదు. మీ గుర్తింపు పత్రాలు వాస్తవానికి అలా చెప్పవచ్చు, కానీ మీరు సీయోను పౌరులు. బైబిలు ప్రకారం అది మీ సరైన గుర్తింపు.

మిమ్మల్ని ఆపడానికి మీ వంశపారంపర్యం నుండి ప్రతికూల శక్తులకు ఎటువంటి ఆస్కారం లేదు. మీరు ఒక నూతన సృష్టి మరియు సమస్తము క్రొత్తవాయెను. మీరు క్రీస్తు జీవమును మీలో కలిగి ఉన్నారు. మీ జీవితంలో సామాన్యత లేదు, అపజయము లేదు. ఇతరులు చేయని పనిని మీరు చేస్తారు ఎందుకంటే, మీరు పరలోకపు పౌరులు, పై నుండి మరియు అక్షయబీజము నుండి జన్మించారు. ఈ రోజు బయటకు వెళ్లి కదలని పర్వతాలన్నింటినీ సవాలు చేయండి మరియు అవన్నీ మైదానములుగా మారడం మీరు ఖచ్చితంగా చూస్తారు.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను పైనుండి జన్మించాను; నేను ఒక నిజమైన సీయోను పౌరుడను. ఏ విధమైన పేదరికం, లేమి లేదా బాధలకు నా జీవితంలో ప్రవేశం లేదు. యేసు నామములో నేను దయ్యాలకు నిరోధకం. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 3:20-21

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 20:1-23:14



సోమవారం, మార్చి 3

# దేవుని పదార్థాలు

1 యోహాను 4:4
చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు; మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు గనుక మీరు వారిని జయించియున్నారు.

మనము ఒక వస్తువును "బంగారము" అని చెప్పినప్పుడు, అది బంగారానికి చెందినదని అర్థం కాదు. దాని అర్థం ఆ వస్తువు బంగారముతో తయారు చేయబడింది, బంగారు భాగాలతో నిండి ఉంది అని. అదేవిధంగా బైబిలు, మీరు దేవునికి చెందిన వారు అని చెప్పినప్పుడు, మీరు దేవుని పదార్థాలు లేదా దైవిక భాగాలతో తయారు చేయబడ్డారని అర్థం. తల నుండి కాలి వరకు, మీరు దైవిక స్వరూపులు; మీ గురించిన సమస్తము దేవుడే. మీరు నడుస్తున్నప్పుడు, కేవలం మీ శరీరం నడుస్తుందని ఎప్పుడూ అనుకోవద్దు. మీరు ఒక ఆధ్యాత్మిక అఖండ శక్తి కంటే ఎక్కువ.

దేవునిలో వ్యాధి, పేదరికం లేదా వైఫల్యానికి చోటు లేదు ఎందుకంటే ఆయనలో వెలుగు మాత్రమే ఉంది మరియు చీకటి లేదు. దయ్యము మరియు అతని సహచరులవలె, దేవుడు ఒకే చోట ఉండలేడు. ఆ అనారోగ్యం, పేదరికం, లేదా నిరాశ ఈ రోజు బహిష్కరణ దినము అని మీ నుండి వినాలి. అవి ఇకపై దేవుని ఆలయములో ఆశ్రయం పొందలేవు. మీరు మీ కార్యాలయములోకి లేదా పనిచేసే ప్రదేశంలోకి అడుగు పెట్టినప్పుడు, అడుగు పెట్టింది మీరు కాదుగానీ స్వయంగా దేవుడే అని తెలుసుకోండి. బయటకు వెళ్లి ప్రాంతాలను స్వాధీనం చేసుకోండి!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక ఆధ్యాత్మిక దిగ్గజమును మరియు నా ప్రాణములోని ప్రతి నరము దైవికమైనది. నేను విజయంలో జీవిస్తున్నాను మరియు సాక్ష్యములు నా ప్రతి దిన ఆహారము. నేను ఇప్పటికే నా చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అధిగమించాను. నా జీవిత సంగతులలో దేవుడు ఉన్నాడు. యేసు నామములో నేను జయించటానికి సిద్ధంగా ఉన్నాను!

**తదుపరి అధ్యయనం**
2 పేతురు 1:3–4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 23:15–27:10



మంగళవారం, మార్చి 4

# దేవుని రాయబార కార్యాలయము

2 కొరింథీయులకు 5:20
**కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై—దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము.**

రాయబార కార్యాలయము యొక్క నిజమైన అర్థము చాలా మందికి అర్థం కావడం లేదు. రాయబార కార్యాలయము అంటే రాయబారి ఉపయోగించే భవనం లేదా కార్యాలయం అని వారు భావిస్తారు. ఒక రాయబార కార్యాలయం రాయబారి లోపల ఉన్నప్పుడు మాత్రమే రాయబార కార్యాలయము అవుతుంది. అతను భవనములో లేనప్పుడు, దానిని ఛాన్సలరీ అంటారు. ఒక భవనాన్ని రాయబార కార్యాలయంగా మార్చేది రాయబారి యొక్క ఉనికి. అదే విధంగా, అమెరికా అధ్యక్షుడు హెలికాప్టరు ఎక్కినప్పుడు, అది ఎయిర్ ఫోర్స్ వన్ అవుతుంది. ఎయిర్ ఫోర్స్ వన్ గా మార్చేది హెలికాప్టర్ డిజైన్ కాదుగానీ విమానంలో ఎక్కిన వారిని బట్టి.

బైబిలు మిమ్మల్ని పరలోక రాయబారి అని పిలిచినప్పుడు, మీరు ప్రవేశించే ఏ వాతావరణమైనా దేవుని రాయబార కార్యాలయముగా మారుతుందని అర్థం. దేవుని బిడ్డగా మీ ఉనికి మొత్తం పర్యావరణాన్ని దేవుని సన్నిధితో నింపుతుంది. దేవుని వాతావరణంలో పేదరికం, కొరత లేదా బాధ లేదు. ఈ రోజు, మీరు ఎక్కడికి వెళ్లినా, మీరు సానుకూల ఫలితాలను మాత్రమే చూస్తారు ఎందుకంటే మీరు పరలోక రాయబారి అయినందున మరియు మీ ఉనికి దైవిక వాతావరణాన్ని సృష్టిస్తుంది.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను పరలోక రాయబారిని. దేవుని యొక్క సన్నిధి నా సన్నిధి. యేసు నామములో కొరత, నిస్సహాయత లేదా అనారోగ్యమునకు నా జీవితములో చోటు లేదు. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
1 యోహాను 4:17

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 27:11–28:68



బుధవారం, మార్చి 5

# అగ్ని ఉత్పాదకులు

మార్కు 1:35

**ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను.**

ఈ ప్రపంచము ఆహారము, సాంకేతికత మరియు మందుగుండు సామగ్రి వంటి వివిధ ఉత్పత్తుల తయారీదారులతో నిండి ఉంది. క్రైస్తవులుగా మనము తాకిన ఒక అంశము వారు ఎన్నడూ ముట్టుకోలేదు. యేసు ప్రజలను కలుసుకోక ముందు, ఆయన ఉదయాన్నే మేల్కొని ప్రార్థించారని బైబిల్ చెబుతుంది. అతను తెల్లవారుజామున ఏమి చేస్తున్నారు? ఆయన అగ్నిని ఉత్పత్తిచేస్తు దానితో నింపబడుతున్నారు. ఆయన అగ్నితో నింపబడకుండా రోజువారీ పనులను ఎదుర్కోవడానికి ఇష్టపడలేదు. మీ లోపల అగ్నితో నింపబడకుండా మీ రోజును ఎదుర్కోవడం సురక్షితం కాదు.

మీరు ప్రార్థిస్తున్నప్పుడు, మీరు మీ వ్యవస్థలో అగ్నిని తయారు చేస్తున్నారు మరియు అగ్నితో నింపుతున్నారు, తద్వారా మీరు దెయ్యానికి, అతని సహచరులకు అజేయులు అవుతారు. అగ్నిని ఏది తట్టుకోలేదు. అది బలమైన దుర్గములలోకి చొచ్చుకునిపోతుంది మరియు నాశనం చేస్తుంది. ఈ ప్రవచనాత్మక సందేశాన్ని మీరు చదువుతున్నప్పుడు, విజ్ఞాపన మరియు ప్రార్థన చేయడం ప్రారంభించండి, తద్వారా మీరు పూర్తిగా అగ్నితో నింపబడతారు. ప్రార్థన అనేది అగ్ని సమాహారం. ఈరోజు మీరు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ ప్రార్థనలో అలసిపోకండి. కేవలం ప్రార్థనతో నింపబడి మీరు జయించలేమని భావించిన ఆ ప్రాంతాలను ఎదుర్కోవడానికి బయటకు వెళ్ళండి. యేసు నామములో మిమ్మల్ని లేదా దేవుడు మీకు ఇచ్చిన ఉద్దేశ్యాన్ని ఏదీ మరియు ఎవరూ ఆపలేరు.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక అగ్ని ఉత్పాదకుడిని. నేను ప్రార్థించినప్పుడు, సమస్తము కదిలించబడుతుంది. యేసు నామములో ప్రతి పర్వతము ఒక చదును భూమిగా మారమని నేను ఆజ్ఞాపిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**

యూదా 1:20

365 రోజుల బైబిల్ పఠన సవాలు

నేటి మీ లేఖనము: నిర్గమకాండము 29:1–32:14



గురువారం, మార్చి 6

# తైలము

1 సమూయేలు 16:13
**సమూయేలు తైలపు కొమ్మును తీసి వాని సహోదరుల యెదుట వానికి అభిషేకము చేసెను. నాటనుండి యెహోవా ఆత్మ దావీదుమీదికి బలముగా వచ్చెను. తరువాత సమూయేలు లేచి రామాకు వెళ్లిపోయెను.**

సమూయేలు దావీదును అభిషేకించినప్పుడు, అతన్ని చూసినవారు అది అతని తలపై ఉన్న తైలము మాత్రమే అనుకున్నారు. కానీ అది తైలము కంటే ఎక్కువ. ఆరోజు లభించిన దేవుని అభిషేకము అతనిని తన సహోదరుల నుండి వేరు చేసింది. అతను యుద్ధభూమిలో సాహసకృత్యాలు చేయడం ప్రారంభించినప్పుడు, తైలము అతనికి అధికారమిచ్చింది. మీలో ఉన్న దేవుని అభిషేకము మిమ్మల్ని సామాన్యుల నుండి వేరు చేస్తుంది మరియు ఆ అభిషేకము శాశ్వతముగా నిలిచి ఉంటుంది. ఈ రోజు నుండి ఆ దేవుని తైలమును ఉపయోగించండి. దేవుని యొక్క ప్రతి బిడ్డకు దేవుని తైలము ఉంటుంది; అది పాస్టర్లకు మాత్రమే కాదు.

మీరు వాక్యము ద్వారా దేవుని కృపను పొందినప్పుడు, అదే అభిషేకము మీ వ్యాపారము, కుటుంబము, ఆరోగ్యము మరియు మీ జీవితములోని అన్ని రంగాలకు వ్యాపిస్తుంది. మీరు తైలమును కలిగి ఉన్నందున మిమ్మల్ని ఎవరు ఆపలేరు మరియు దేవుని కృప మీ జీవితముపై బలంగా ఉంది. ప్రభువైన యేసు కూడా– ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త(శుభ సమాచారము) ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను అని ప్రకటించెను. ఆయన తన పనిని పూర్తి చేయడానికి తైలమును కలిగి ఉన్నాడు. ఈ రోజు, మీ జీవితముపై ఉన్న ఆ తైలము ప్రవచనాత్మక పరివర్తనకు కారణమవుతోంది.

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుని యొక్క అభిషేకం నా జీవితముపై ఉంది. నేను అభివృద్ధి చెందడానికి మరియు ఆధిపత్యం వహించడానికి తైలమును కలిగియున్నాను. నా జీవితానికి సంబంధించిన ప్రతిదీ యేసు నామములో సరైన స్థానానికి రావాలని నేను ఆజ్ఞాపిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
యెషయా 10:27

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: నిర్గమకాండము 32:15–34:12; యెహోషువ 1:1–9



శుక్రవారం, మార్చి 7

# క్రియాశీలక శక్తి

2 కొరింథీయులకు 3:18
**మన మందరమును ముసుకులేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలిక గానే మార్చబడుచున్నాము.**

దేవుని రాజ్యము నిశ్చలమైనది కాదు. మనము మహిమ నుండి అధిక మహిమకు వెళతామని బైబిలు ధృవీకరిస్తుంది, అంటే మహిమ యొక్క ఏ రూపం దేవునికి ఆఖరిది కాదు. మీరు నిరంతరం మహిమను చూడాలని ఆయన కోరుకుంటున్నాడు. దేవుడు మీ కొరకు ఏమి చేశాడో అదే ఆయన సామర్థ్యంలో ఉత్తమమైనదని మీరు అనుకోవచ్చు, కానీ ఆయన తనను తాను పునరావృతం చేసుకోకుండా ప్రతి నిమిషం మిమ్మల్ని ఆశ్చర్యపరచగలడు. మీ కుటుంబములో ఆయన ఒక నూతనమైన క్రియ చేయగలడు.

మీరు పోషించబడే కొద్దీ ఈ ప్రవచనాత్మక వాక్యము మీ జీవితములో రెక్కలను అభివృద్ధి చేస్తోంది. యేసు నామములో ఇక నిశ్చలత్వం అనేది మీ జీవితంలో లేదు. మీరు మహిమలో ఒక స్థాయి నుండి మరొక స్థాయికి వెళుతున్నారు. మీలో ఉన్నవాడు గొప్పవాడు మరియు వెనక్కి తగ్గడానికి ఎటువంటి కారణం లేదు. పరిశుద్ధాత్మ శక్తితో మీరు రాజ్యాలను జయిస్తున్నారు. మీ భుజాలను సరిపరచుకొని, బయటకు వెళ్లండి మరియు సర్వశక్తిమంతుడు మీ జీవితంలో చేస్తున్న ఒక నూతనమైన కార్యమును చూడండి.

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుడు నా జీవితంలో ఒక నూతనమైన కార్యమును చేస్తున్నాడు. నా జీవితములో లేమి, నెరవేరుపు, పాపము, లేదా పేదరికమునకు స్థలం లేదు. నేను సర్వోన్నతుని యొక్క సంతానము మరియు నా జీవితము మహిమ నుండి అధిక మహిమకు వెళ్తుంది.

**తదుపరి అధ్యయనం**
ఎఫెసీయులకు 3:20

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 1:10-4:24



శనివారం, మార్చి 8

# మాటల యుద్ధం

మత్తయి 12:37
నీ మాటలనుబట్టి నీతిమంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలనుబట్టియే అపరాధివని తీర్పునొందుదువు.

మీరు మాట్లాడుతున్న ప్రతి మాటకు చావు లేదు. మీరు చెప్పినది నెరవేర్చడానికి వెళుతుంది మరియు వేచి ఉంటుంది. మీరు చెప్పినది వాస్తవమైన కాకపోయిన, అది జరిగేలా చేయడానికి మీ మాట నిలబడుతుంది. మీరు పరిస్థితులు కష్టంగా ఉన్నాయని చెబితే, మీ మాట మీరు ముట్టిన ప్రతిదీ కష్టంగా ఉండేలా చూస్తుంది. అందరూ మిమ్మల్ని ద్వేషిస్తున్నారని మీరు చెబితే, ఆ మాట అందరూ మిమ్మల్ని ద్వేషించేలా చూసుకుంటుంది. ఇలా జరగడం చూచినప్పుడు మీరు ప్రవచనాత్మకంగా ఉన్నారని మీరు అనుకోవచ్చు, అయితే మీరు కేవలం మిమ్మల్ని భ్రమ పెట్టుచున్నారు మరియు మీ జీవితాన్ని సంక్లిష్టం చేసుకుంటున్నారు.

ఒక ప్రతికూల మాటతో పోరాడటానికి సులభమైన మార్గం దానిని ఒక సానుకూల మాటతో భర్తీ చేయడం. బైబిలు చెప్తుంది నీకు వ్యతిరేకంగా లేచిన ప్రతి మాటను నీవు ఖండిస్తావని(యెషయా 54:17), అంటే మాటలు ఎవరికైనా వ్యతిరేకంగా లేవగలవు. మాటలు మాటలతో పోరాడుతాయి. మీ గురించి మీరు గతంలో ఏదైనా ప్రతికూలంగా లేదా చెడుగా మాట్లాడి ఉండవచ్చు, కానీ ఈ రోజు ఏదైనా సానుకూలంగా లేదా మంచిగా చెప్పడానికి ఎంచుకోండి. మీరు దేవునిచే ఏర్పర్చబడిన వ్యక్తి, మరియు మీరు మాట్లాడేది జీవాన్ని ఇస్తుంది. యేసు నామములో శ్రేయస్సు, అధికారం, పదోన్నతి మరియు మంచి ఆరోగ్యాన్ని అజ్ఞాపిస్తూ ప్రకటించండి. మీరు ఈ మాటలను పలుకుతున్నప్పుడు మనోహరమైన స్థలాలలో మీకు పాలు ప్రాపిస్తుంది.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను జీవము, ప్రశాంతత మరియు శ్రేయస్సును పలుకుతున్నాను. మనోహరమైన స్థలాలలో నాకు పాలు ప్రాపించెను. యేసు నామములో నిశ్చయముగా నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములు నా వెంట వస్తూనే ఉంటాయి . ఆమెన్.

తదుపరి అధ్యయనం
సామెతలు 18:21

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 5:1–8:23



ఆదివారం, మార్చి 9

# పరిష్కారాలను విడుదల చేయండి

యోహాను 7:38
నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను.

నేను పరిచర్యలో ఇలా చెప్పే చాలా మందిని చూశాను, దైవజనుడా, మా మామయ్య, అత్త, యజమాని లేదా స్నేహితుడు నన్ను గుర్తుచేసుకునేల నా కొరకు ప్రార్థన చేయండి. వారు తమ క్లిష్ట పరిస్థితుల నుండి వేరొకరు తమను కాపాడాలని బలంగా నమ్ముతారు. బైబిలు చెప్తుంది మీ కడుపులో నుండి జీవజల నదులు ప్రవహిస్తాయని. ఈ నది దేవుని నుండి గానీ, మరొక దేశము నుండి గానీ రావడం లేదు; అది మీ లోపలి నుండి వస్తుంది. మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడు. ఏది మీకు నిద్రలేని రాత్రులు ఇస్తుందో, దానికి సమాధానం మీలోనే ఉంది.

జ్ఞాపకముంచుకోండి, నీరు ఎక్కడకు చేరినా, అక్కడ జీవం పుట్టుకొస్తుంది. నీరు ప్రవహించినప్పుడు అత్యంత ఎండిన ప్రదేశాలకు కూడా జీవం వస్తుంది. మీ జీవితంలో ఎండిన, నిర్జీవ ప్రాంతం ఉండవచ్చు, కానీ మీ ప్రకటన ద్వారా నేడు ఆ జీవ జలాన్ని విడుదల చేయండి. మీ జీవితంలోని ప్రతి అంశమునకు సమాధాన విడుదల మీలోనే వేచి ఉంది. యేసు నామములో మీ ఆత్మ నుండి పరిష్కారాలు వస్తున్నందున మీ పరిస్థితి మంచిగా మారుతోంది.

## ప్రవచనాత్మక ప్రకటన

నా జీవితమునకు కావలసిన సమాధానాలన్నీ నాలోనే ఉన్నాయి. నా వ్యాపారం, వివాహం, ఆరోగ్యం, విద్య మరియు నా జీవితానికి సంబంధించిన ప్రతిదానికీ పరిష్కారాలు రావాలని నేను ఆదేశిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కొలొస్సయులకు 1:27

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 8:24–11:9



సోమవారం, మార్చి 10

# పారంపర్యాచారం నిర్మూలించండి

మార్కు 7:13
**మీరు నియమించిన మీ పారంపర్యాచారమువలన దేవుని వాక్యమును నిరర్థకము చేయుదురు. ఇటువంటివి అనేకములు మీరు చేయుదురని చెప్పెను.**

పారంపర్యాచారానికి లేదా సాంప్రదాయానికి నా నిర్వచనం స్తంభించిన విజయం. గతంలో పనిచేసిన పద్ధతులు నేడు పనిచేయకపోవచ్చు. ప్రాథమిక పాఠశాలలో మనము ఒకటిలో నుండి రెండును తీసి వేయలేమని చెప్పేవాళ్లం. తర్వాత మీరు సమాధానం మైనస్ ఒకటి అని గ్రహించే స్థాయికి చేరుకుంటారు. మొదటి సమాధానం ఉన్నత స్థాయిలో కాకుండా ఒక నిర్దిష్ట స్థాయిలో పనిచేసింది. మీ ముందస్తు ఆలోచనల ప్రకారం పనిచేయమని దేవుడిని బలవంతం చేయడం ద్వారా ఆయనను ఒక పెట్టెలో ఉంచవద్దు. ఆయన మీ జీవితంలో ఒక నూతన కార్యమును చేయగలడు, మీ కుటుంబంలో ఎన్నడూ చూడని ఒక సరికొత్త అద్భుతం చేయగలడు.

బైబిలు చెప్తుంది వారు దేవుని వాక్యమును నియమించిన తమ పారంపర్యాచారమువలన తమ అవిశ్వాసం వలన నిరర్థకము చేశారని. ఒకప్పుడు మరియు గర్భంలో ఉన్న బాలుడు ఇప్పుడు అద్భుతాలు, సూచనలు మరియు ఆశ్చర్య కార్యములు చేయగలడని వారు నమ్మలేకపోయారు. వారు, వారి విశ్వాసంలో ఆయన ఏదైనా చేయాలని ఆశించారు, కాని ఆయన వాటన్నింటినీ తిరస్కరించారు. ఈ రోజు దేవుడు మీ జీవితంలో ఒక నూతన కార్యమును చేస్తున్నాడు. ఇంతకు ముందెన్నడూ లేనిది యేసు నామములో మీ ముందుకు రాబోతోంది. కేవలం నమ్మండి.

## ప్రవచనాత్మక ప్రకటన

అవిశ్వాసమువలన దేవుని వాక్యమును నిరర్థకము చేయుట నేను నిరాకరిస్తున్నాను. నా జీవితంలోని ప్రతి పర్వతం చదునుగా చేయబడుతుందని నేను నమ్ముతున్నాను. నా పూర్వీకులు చేయలేకపోయిన కార్యమును శక్తివంతమైన యేసు నామములో నేను చేయబోతున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
రోమా 15:4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 11:10–14:15



మంగళవారం, మార్చి 11

# సిలువ యొక్క ఉప–ఫలములు

2 కొరింథీయులకు 5:17
**కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

యేసుక్రీస్తు సిలువ వేయబడటానికి వారు కారణం కాదని నేను కొంతమందికి చెప్పినప్పుడు, అది నమ్మశక్యంగా అనిపించలేదు. మీరు ఆయన మరణము యొక్క ఫలితం, ఉప–ఫలము. మీరు ఆయన మరణానికి కారణం కాదు; ఆయన మరణానికి కారణం మీ ప్రాచీన స్వభావం లేదా ప్రాచీన పురుషుడు. బైబిలు చెప్తుంది ఎవడైనను క్రీస్తునందున్న ఎడల వాడు నూతన సృష్టి. 'నూతన' అనే మాట గ్రీకు భాషలో కైనోస్ అంటారు, అంటే ఇంతకు ముందెన్నడూ లేనిది అని అర్థం.

మీరు ఇంతకు ముందెన్నడూ ఉనికిలో లేని సరికొత్త జీవి. సమస్త పాపాలు మరియు తప్పులు మీ ప్రాచీన స్వభావము ద్వారా చేయబడ్డాయి. మీరు గతంలో చేసిన పనులను బట్టి మిమ్మల్ని నిందిస్తున్న వారు, మిమ్మల్ని దోచుకోవడానికి దొంగలు మీ పాత చిరునామాకు వెళుతున్నట్లు ఉన్నారు. మీరు దేవుని నీతిని కలిగి ఉన్నారు. మీరు దీనిని అర్థం చేసుకున్నప్పుడు అన్ని విషయాలు నూతనంగా మార్పుచెందుతాయి. మీ జీవితంపై ఏ దెయ్యంకు లేదా శాపానికి అధికారం లేదు; మీకు యేసుక్రీస్తులో నూతన జీవతం ఉంది. బయటకు వెళ్లి ఆయన అమూల్యమైన మహిమ మీ జీవితంలో వ్యక్తమవడాన్ని చూడండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక నూతనమైన సృష్టిని. నేను యేసుక్రీస్తు నీతిని నాలో కలిగి ఉన్నాను. నా జీవితానికి సంబంధించిన అన్ని విషయాలు యేసు నామములో నూతనముగా మార్చబడుతున్నాయి అని ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
గలతీయులకు 2:20

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 15–17



బుధవారం, మార్చి 12

# రాజ్య అవసరత

1 సమూయేలు 1:11
సైన్యములకధిపతివగు యెహోవా, నీ సేవకురాలనైన నాకు కలిగియున్నశ్రమను చూచి, నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసికొని, నీ సేవకురాలనైన నాకు మగపిల్లను దయచేసినయెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకు దినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుబడి చేసి కొనెను.

దేవుని పరిష్కారాలను పొందడానికి సులభమైన మార్గం ఆయన అవసరతలను పరిష్కరించడం. మనలో చాలామంది, దేవుడు ఏమి కోరుకుంటున్నాడో అడగకుండానే అభ్యర్థనలు, మొఱలు, ఫిర్యాదులతో పరలోకాన్ని నింపుతారు. మీరు దేవుని అవసరత కొరకు వెళ్లినప్పుడు, ఆయన మీ అవసరత కొరకు వెళతారు. దేవుడు సర్వ-సమృద్ధిగా ఉన్నను, ఈ భూమీ మీద తన ప్రజలు చేయవలసిన విషయాలను ఆయన విడిచిపెట్టారు.

1సమూయేలులో-ఆ దినములలో యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట అరుదు, అంటే ప్రవక్త ఎవరూ లేరు లేదా దేవుని యొక్క నమ్మకమైన స్వరము లేదని అర్థం. హన్నా దేవుని అవసరతను తెలుసుకొని, "మీరు నా గొడ్రాలుతనము తొలగిస్తే, నేను మీకు ఒక ప్రవక్తను తిరిగి ఇస్తాను" అని చెప్పింది. ఇది పూర్తిగా ఒక లావాదేవీ; ఆమె దేవుని అవసరతను తీర్చడానికి ముందుకొచ్చింది, మరియు ఆయన ఆమె అవసరతను తీర్చారు. నేడు, దేవుని రాజ్యము కొరకు చేయవలసిన ఒక పనిని చూడండి-దాతృత్వం, ఇవ్వడం, లేదా దేవుని మందిరంలో ఏదైనా సేవ చేయడం. దేవునికి ఒక పరిష్కారముగా ఉండండి మరియు మీరు మీ స్వంత పరిష్కారాన్ని పొందుతారు.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను దేవుని మందిరంలో ఒక విలువైన ఆస్తిని, భారమును బాధ్యతను కాదు. నా గురించిన సమస్తము దేవునిదే మరియు ఆయన కర్తవ్యమే నా ప్రాధాన్యత. ఆత్మలను గెలుచుకొని రప్చర్ అయ్యే (ప్రభువును కలుసుకునే) వరకు దేవుని మందిరములో సేవ చేస్తాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 4:19

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 18:1-21:12




గురువారం, మార్చి 13

# ముందుకు సాగిపోవుడి

నిర్గమకాండము 14:15
**అంతలో యెహోవా మోషేతో—నీవేల నాకు మొఱ పెట్టుచున్నావు?—సాగిపోవుడి అని ఇశ్రాయేలీయులతో చెప్పుము.**

ఇశ్రాయేలీయులు తమ ముందు ఘోషిస్తున్న ఎర్రసముద్రాన్ని మరియు తమ వెనుక ఉన్న ఐగుప్తీయులను చూచినప్పుడు, అది వారి అంతం అని వారు భావించారు. వారి పరిస్థితి నిస్సహాయంగా మరియు ప్రాణాంతకంగా కనిపించింది. ప్రవక్తయైన మోషే దేవునికి మొఱపెట్టుకున్నాడు కానీ దేవుడు, ప్రజలను ముందుకు సాగనివ్వమని చెప్పడం తప్ప అతని విన్నపాన్ని వినడానికి సిద్ధంగా లేడు. మన ముందు నీరు ఉన్నప్పుడు మనం ఎలా ముందుకు సాగగలం? ఇదే ప్రశ్న చాలా మంది అడిగి ఉండవచ్చు. వారు ఆదేశం ఇచ్చిన వ్యక్తిని కేవలం విశ్వసిస్తే చాలు.

ప్రస్తుతం, మీరు పరిష్కరించలేని పరిస్థితులను ఎదుర్కొనవచ్చు కానీ దేవుడు, కేవలం ముందుకు సాగమని చెప్తున్నాడు. కదలిక విశ్వాసానికి సూచన. మేల్కొనండి, అవసరమైన చోట దరఖాస్తు చేయండి, ఒక చిన్న వ్యాపారమైన చేయండి లేదా ఏదైనా విశ్వాసంతో చేయండి, మరియు పర్వతాలు కదలడం మీరు చూస్తారు. దేవుని బిడ్డగా మిమ్మల్ని ఏదీ ఆపదు. ముందుకు సాగిపోవుడి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ముందుకు సాగిపోతూనే ఉంటాను. నాలో ఉన్న క్రీస్తు మహిమకు నిరీక్షణయై యున్నాడు. యేసు నామములో నా జీవితములోని ప్రతి పర్వతం చదునుగా అవుతుంది. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
నిర్గమకాండము 28:12

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 21:13–23:16



శుక్రవారం, మార్చి 14

# దృష్టి కేంద్రీకరించు

మత్తయి 14:30
**గాలిని చూచి భయపడి మునిగిపోసాగి — ప్రభువా, నన్ను రక్షించుమని కేకలువేసెను.**

దేనినైనా సాధించే శక్తి దృష్టి కేంద్రీకరించడంలో దాగి ఉంటుంది. మీ ఆసక్తి పూర్తిగా మీ లక్ష్యముపై ఉన్నప్పుడు, అది మీ ప్రవర్తన, ఎంపికలు మరియు కదలికలకు మార్గ నిర్దేశం చేస్తుంది. పరిచర్యలో అయినా మరి ఏ విషయంలో అయిన సరే దృష్టి కేంద్రీకరించడం కీలకం. యేసు పేతురును దోనెనుండి బయటకు రమ్మని పిలిచినప్పుడు, అతను నీళ్లమీద నడచుట ప్రారంభించెను అని బైబిలు నిర్ధారిస్తోంది. నీటి యొక్క పరమాణువు సాంద్రత ఏమైందో నాకు తెలియదు కాని, ప్రభువు మిమ్మల్ని పిలిచినప్పుడు, అన్ని చట్టాలు స్తంభింపజేయబడతాయి. విచారకరమైనదేమంటే, పేతురు గాలిని చూడగానే, అతను మునిగిపోసాగెను. అతను యేసుపై దృష్టి కేంద్రీకరించినప్పుడు అతను తేలుతూనే ఉన్నాడు, కాని అతను గాలిని చూసిన మరుక్షణం, అతను మునిగిపోవడం ప్రారంభించాడు.

గాలి వైపు చూడవద్దు. మీ లక్ష్యముపై దృష్టి కేంద్రీకరించండి. మీడియా లేదా మీ స్నేహితులు ఏమి చెబుతున్నారో అని ఆందోళన చెందవద్దు. అది అంతా గాలి. మీ దృష్టిని దొంగిలించడానికి ప్రతికూలతను ఎప్పుడూ అనుమతించవద్దు; మీ గమనములో ఉండండి. ద్వేషించేవారు మరియు పరధ్యానాలు ఉంటాయి, కానీ అవి మీ దృష్టి కేంద్రీకరించుట నుండి మిమ్మల్ని కదిలించడానికి అనుమతించవద్దు. మీ పిలుపు మరియు ఏర్పాటు కొరకు వెళ్ళండి మరియు ఈ క్షణం నుండి దేవుని శక్తివంతమైన హస్తము యేసు నామంలో మీరు చూస్తారు.

## ప్రవచనాత్మక ప్రకటన

నా మనస్సు స్పష్టంగా ఉంది మరియు నా దృష్టి ఖచ్చితమైనది. నా జీవితమును గురించిన దేవుని చిత్తము మరియు ఉద్దేశము నుండి నేను దృష్టి మరల్చను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
సామెతలు 4:25

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: యెహోషువ 24; న్యాయాధిపతులు 1–2



శనివారం, మార్చి 15

# సులభమైన ఔషధం

సామెతలు 17:22
**సంతోషముగల మనస్సు ఆరోగ్యకారణము. నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును.**

ప్రతిరోజూ లక్షలాది మంది వివిధ వ్యాధుల కారణంగా మరణిస్తున్నారు. వైద్య పరిశోధనలకు వివిధ సంస్థలు వనరులను వెచ్చిస్తున్నప్పటికీ, కొన్ని వ్యాధులకు భౌతిక నివారణ లేదు. మీకు తెలుసా, మీరు నవ్వుతు, సంతోషంగా ఉన్న ప్రతిసారీ ఆసుపత్రుల నుంచి పారిపోతున్నారని? చాలా వ్యాధులు ఒత్తిడి మరియు భావోద్వేగ అసమతుల్యత వల్ల సంభవిస్తాయి.

సామెతలు–ఆనందంగా, ఉల్లాసంగా ఉండండి మరియు మీ స్వంత ఔషధాన్ని మీరు సృష్టిస్తారు అని చెబుతున్నాయి. ప్రతిరోజూ డజన్ల కొద్దీ మందులు తీసుకోవడం కంటే సంతోషంగా ఉండటం ద్వారా మీ శరీరం మరింత సులభంగా నయం అవుతుంది. ఎవరైనా మిమ్మల్ని గాయపర్చి ఉండవచ్చు, కానీ ఆనందాన్ని ఎంచుకోండి. మీకు అన్యాయం చేసిన వ్యక్తి మీ హృదయంలో అద్దె లేకుండా జీవిస్తున్నాడు మరియు కోపంతో మిమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. వారిని క్షమించి, సంతోషంగా ఉండటానికి ఎంచుకోండి. ఆపదలలో కుడా చిరునవ్వు నవ్వండి మరియు మీ ఆరోగ్యం పునరుద్ధరించబడుతుంది. మీరు దైవిక ఆరోగ్యంతో కొనసాగుతారు.

## ప్రవచనాత్మక ప్రకటన

ప్రేమ, శాంతి మరియు శ్రేయస్సు నాకు చెందినవి. నేను సంతోషంగా ఉండటానికి ఎంచుకున్నాను. నా సంతోషమే నా ప్రాధాన్యత మరియు యేసు నామములో నా నుండి ఏదీ దానిని తీసుకోదు. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఫిలిప్పీయులకు 4:4

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 3-5



ఆదివారం, మార్చి 16

# మంచి పోరాటము

1 తిమోతి 1:18
నా కుమారుడవైన తిమోతీ, నీవు విశ్వాసమును మంచి మనస్సాక్షియు కలిగినవాడవై, నిన్నుగూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటినిబట్టి యీ ఆజ్ఞను నీకు అప్పగించుచున్నాను.

"మంచి పోరాటము" అని మీరు విన్నప్పుడు, చెడు పోరాటము కూడా ఉందని అర్థం. పౌలు తిమోతిని, తన గురించి చెప్పబడిన ప్రవచనాలన్నిటినీ ఉపయోగించి మంచి పోరాటము పోరాడమని ప్రోత్సహిస్తున్నాడు. ప్రవచనము ఒక ఆయుధము, పోరాడటానికి అది ఒక ఫిరంగి. ప్రవచనమును మీరు పొందుకున్న మరుక్షణం, మీరు పోరాడటానికి సిద్ధంగా ఉన్నారు. మీరు దేని కొరకు పోరాడుతున్నారో దానిపై మీకు విశ్వాసం ఉంది కాబట్టి దయ్యాలు లేదా మరి ఏదైనా మిమ్మల్ని ఆపలేవు.

బైబిలు, ప్రవచనము యొక్క మరింత ఖచ్చితమైన వాక్యము, కాబట్టి బైబిలును విశ్వసించే వారు తాము ఎన్నడూ ప్రవచనము పొందలేదని చెప్పలేరు. పవిత్ర గ్రంథాలలో ఉన్న ప్రతి దేవుని వాగ్దానాన్ని లేదా మీ గురించి మాట్లాడిన ఏదైనా సానుకూల మాటను పోరాటమునకు ఉపయోగించండి. మీ ప్రవచనము కారణంగా మీరు ఆపబడలేనివారు అని మీ పరిస్థితులకు మరియు మీ జీవితానికి సంబంధించిన ప్రతి విషయానికి చెప్పండి. యేసు నామములో అది వ్యక్తమయ్యేవరకు మీరు చనిపోరు.

## ప్రవచనాత్మక ప్రకటన

నా పరిచర్య, కుటుంబం, వ్యాపారం మరియు అన్నింటినీ గురించి నేను ఒక ప్రవచన వాక్యాన్ని కలిగి ఉన్నాను. మరణం నా భాగము కాదు. నా ప్రవచనము యొక్క నెరవేర్పు చూడడానికి నేను జీవిస్తున్నాను. హల్లెలూయా.

**తదుపరి అధ్యయనం**
యిర్మీయా 1:12

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 6-7



సోమవారం, మార్చి 17

# ఆయన వాక్యము యొక్క శక్తి

కీర్తనలు 138:2
నీ పరిశుద్ధాలయముతట్టు నేను నమస్కారముచేయు చున్నాను నీ నామమంతటికంటె నీవిచ్చిన వాక్యమును నీవు గొప్పచేసియున్నావు. నీ కృపాసత్యములనుబట్టి నీ నామమునకు కృతజ్ఞతా స్తుతులు నేను చెల్లించెదను.

నేను శక్తిని గురించి ప్రస్తావించినప్పుడు, మీరు భౌతిక ప్రపంచానికి అతీతమైన దేవదూతలు మరియు మానవాతీతమైన శక్తుల గురించి ఆలోచించవచ్చు. కానీ దేవుని నామమునకు మించిన శక్తివంతమైనది మరొకటి ఉంది–అది ఆయన వాక్యము. ఇది సాధారణంగా అనిపించినప్పటికీ, దేవుడు తన స్వంత వాక్య ప్రమాణాల ప్రకారం పనిచేస్తాడు. ఆయన తన స్వంత వాక్యమునకు వెలుపల ఏమీ చేయడు. అది ఆయన నామముకంటే ఘనమైనది, అందుకే మీరు వాక్యాన్ని వెదకినప్పుడు, మీరు ఎల్లప్పుడూ సాక్ష్యముతో తిరిగి వస్తారు.

ఈ ప్రవచన సందేశాన్ని మీరు చదువుతున్నప్పుడు, మీరు దేవుని శక్తితో నింపబడుతున్నారు. వాక్యమును చదవడానికి మరియు దానిని అర్థము చేసుకోవడానికి ఎంచుకోండి. ఆయన వాక్యము ద్వారా కృపలో ఎదగండి. అది ప్రవచనము యొక్క మరింత ఖచ్చితమైన వాక్యము. మీరు ఈ వాక్యమును చదువుతున్నప్పుడు యేసు నామములో మీ జీవితములో ఒక మార్పు మరియు గొప్ప మలుపును నేను ఆజ్ఞాపిస్తూ, ప్రకటిస్తున్నాను.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను వాక్యము కొరకు వెళ్తాను మరియు నా సాక్ష్యము ఖచ్చితమైనది. నేను దేవుని వాక్యము ద్వారా అనుసరించవలసిన మార్గములో ఉన్నానని ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
2 తిమోతి 3:16–17

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 8–9



మంగళవారం, మార్చి 18

# కోత సిద్ధము

మత్తయి 9:37

**ఆయన సమూహములను చూచి,..కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు**

ఆత్మలను గెలుచుకోలేని క్రైస్తవం లోకానుసారమైనది. ఆత్మలను గెలుచుకునే బాధ్యత పాస్టర్లకే కాదు, ప్రతి క్రైస్తవునికి ఉంది. ప్రభువైన యేసుక్రీస్తు, **"మీ కన్నులెత్తి పొలములను చూడుడి; అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవి"**(యోహాను 4:35) అని అనెను. అయినప్పటికీ చాలా మంది నేల లేదా భూమి కష్టంగా ఉందని సాకులు చెబుతారు, పాస్టర్లు కూడా. గమనించండి, యేసు ఎప్పుడూ నేలవైపు చూడమని చెప్పలేదు, కానీ **'కన్నులెత్తి'** చూడమని చెప్పెను. ఆయన కోత సిద్ధముగా ఉందని చెప్పారు; మీ కర్తవ్యం ఈ సందేశాన్ని నోటి మాట ద్వారా పంచుకోవడం లేదా ఈ భక్తి సంచికను పంపిణీ చేయడం.

ఈ సందేశాన్ని వృథా చేయవద్దు. ఈ గడియ నుండి, ఈ సందేశాన్ని ఎవరితోనైనా పంచుకోండి. క్రీస్తును స్వీకరించడానికి ఒక సహోదరుడు లేదా సహోదరికి సహాయం చేయండి. ఆత్మలను గెలుచుకునే సాధనంగా ఉండండి. మీరు ఎంత మంది ఆత్మలను దేవుని రాజ్యములోకి తీసుకువచ్చారో జాబితాను చేసుకోండి. ఈ సందేశాన్ని పంచండి, వృథా చేయవద్దు!

## ప్రవచనాత్మక ప్రకటన

నేను ఒక సమాధానపరచు పరిచారకుడిని. నా జీవితం పరలోకాన్ని నింపడం మరియు నరకాన్ని నిర్మూలించడం. మన ప్రభువైన యేసుక్రీస్తు సువార్తను పరిచర్య చేయుటకు నన్ను నేను రప్చర్ వరకు (ప్రభువును కలుసుకునే) అప్పగించుకొని ఉన్నాను. దేవునికి మహిమ కలుగును గాక.

**తదుపరి అధ్యయనం**

సామెతలు 11:30

365 రోజుల బైబిల్ పఠన సవాలు

నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 10-13



బుధవారం, మార్చి 19

# క్రీస్తు కొరకు తిరుగుబాటుదారులు

**అపొస్తలుల కార్యములు 15:26**
**మన ప్రభువైన యేసుక్రీస్తు పేరుకొరకు తమ్మును తాము అప్పగించుకొనిన**

ప్రభువు మందిరంలో తాము చేసే పనులను బట్టి, దేవుని కొరకు ఎంతో త్యాగము చేస్తున్నామని చాలా మంది చెప్పుకోవడం నేను విన్నాను. అర్థం చేసుకోండి, మీ స్వంత జీవితము కూడా మీది కాదు; అది మీ సృష్టికర్తకు చెందినది, అందువలన ఆయనకు పూర్తిగా అప్పగించుకోవాల్సిన అవసరం ఉంది. నేటి లేఖనము మన ప్రభువైన యేసుక్రీస్తు నామము కొరకు తమ ప్రాణాలను పణంగా పెట్టిన మనుష్యుల గురించి మాట్లాడుతుంది. వారు సువార్త కొరకు సర్వస్వం కోల్పోవడానికి సిద్ధపడ్డారు.

మీరు సువార్త కొరకు ఏదైనా పణంగా పెట్టారా? క్రీస్తు మార్గాన్ని ఎంచుకుని, ఆయన సందేశాన్ని దూకుడుగా ప్రచురము చేయండి. అది హింసను, ద్వేషాన్ని మరియు నిందను తీసుకురావచ్చు కానీ, అంతిమ ప్రతిఫలం గొప్పగా ఉంటుంది. మన ప్రభువైన యేసుక్రీస్తు సందేశాన్ని ప్రచురము చేయడానికి మీకు ఉన్నతమైన పిలుపు ఉంది. మీరు ఈ సందేశాన్ని చదువుతూ యేసును స్వీకరించి ఉండవచ్చు; తదుపరి అడుగు దానిని ఎవరితోనైనా పంచుకోవడం. రాజ్య పనికోరకై వెళ్ళండి; రప్చర్(ప్రభువును కలుసుకునే) వరకు ఆత్మలను గెలుచుకోండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను బయటకు వెళ్లి అనేక మంది ఆత్మలను దేవుని రాజ్యములోకి తీసుకురావడానికి దేవుని కృప నాకు అందుబాటులో ఉంది. ఇంకా రక్షింపబడని నా సహోదర, సహోదరీలు నా ద్వారా రక్షింపబడతారు. దేవుని రాజ్యము కొరకు ఆత్మలను గెలుచుకునే కృప అనుగ్రహించినందుకు ప్రభువైన యేసుకు ధన్యవాదములు. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
అపొస్తలుల కార్యములు 17:6

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 14-16




గురువారం, మార్చి 20

# భూతద్దాలు

కీర్తనలు 69:30
**కీర్తనలతో నేను దేవుని నామమును స్తుతించెదను కృతజ్ఞతాస్తుతులతో నేనాయనను ఘనపరచెదను**

భూతద్దాలు దేనినైనా మరింత మెరుగ్గా చూడటానికి ఉపయోగిస్తాము. మీరు ఒక చీమని భూతద్దములో నుండి చూచినట్లైతే, ఇంతకు ముందెన్నడూ గమనించని విషయాలు మీరు చూస్తారు. బైబిలు, దేవున్ని ఘనపరచమని చెప్పినప్పుడు, ఆయనను మెరుగైన దృక్పథంతో చూడాలని అర్థం. మీ సమస్యలు చాలా పెద్దవిగా అనిపించినప్పుడు, భూమిని శూన్యం నుండి సృష్టించిన ఒక గొప్ప దేవుని గురించి వాటికి చెప్పండి– సృష్టించబడలేని విశ్వ సృష్టికర్త.

మీరు మీ సమస్యల గురించి దేవునికి చెబుతూనే ఉన్నారు, కానీ ఈ రోజు మీ గొప్ప దేవుని గురించి మీ సమస్యలకు చెప్పండి. ఆపద సమయాలలో ఆయనను ఘనపరచుడి. సమస్త బలహీనతలను నయం చేయగల దేవుని గురించి ఆ రోగానికి బోధించండి. పేదరికం మీ భాగం కాదు; మీరు వెయ్యి కొండలమీది పశువులను కలిగిన దేవునిని ఆరాధిస్తున్నారు. మీకు నిద్రలేని రాత్రులు ఇచ్చే ఆ పరిస్థితికి బోధించండి మరియు అది ఈరోజు యేసు నామంలో నమస్కరించుట మీరు చూడండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నా దేవునికి మించిన పెద్ద పర్వతం ఏది లేదు. నా జీవితానికి సంబంధించిన అన్ని విషయాలు యేసు నామములో సమకూర్చబడ్డాయి మరియు సమృద్ధిగా ఉన్నాయి. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
కీర్తనలు 34:1

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 17:1–20:11



శుక్రవారం, మార్చి 21

# అల్ఫాయు మరియు ఓమెగయు

ప్రకటన 22:13
**నేనే అల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నాను.**

బైబిలు యొక్క అసలైన భాష ఎడమ నుండి కుడికి కాకుండా కుడి నుండి ఎడమకు చదువబడుతుందని వేదాంతశాస్త్రం యొక్క ప్రాథమిక అవగాహన మీకు అర్థమయ్యేలా చేస్తుంది. "ఆల్ఫా మరియు ఒమేగా" అనే వాక్యభాగము వాస్తవానికి ఒమేగా మరియు ఆల్ఫా గా సూచిస్తుంది. మనము ఆరాధించే దేవుడు ఆరంభము కంటే ముందు ముగింపుతో ప్రారంభించేవాడు. క్రీస్తు భూమికి పునాది వేయక ముందే సిలువ వేయబడ్డాడని వాస్తవానికి బైబిలు చెప్తుంది, అంటే మరియ నుండి ఆయన జన్మించక ముందే ముగింపు పూర్తయింది. దేవుడు మీ గురించిన సమస్తము పూర్తి చేసాడు మరియు మీరు కనిపించకముందే అన్ని భౌతిక మరియు ఆధ్యాత్మిక ఆశీర్వాదాలతో ఆశీర్వదించబడ్డారు.

దేవుని దృష్టిలో మీరు వెతుకుతున్న ఆ లక్షలు ఇప్పటికే మీకు విడుదల చేయబడ్డాయి, అదేవిధంగా మీ పరిపూర్ణ ఆరోగ్యం కూడా. మీరు ఆధ్యాత్మిక ఆదేశాలు మరియు ప్రకటనలు చేస్తున్నప్పుడు ఈ రోజు మీ ఆశీర్వాదాలను పొందండి. దేవుడు మీకు పూర్తి ప్యాకేజిని ఇచ్చాడు మరియు యేసు నామంలో ఏదీ తప్పిపోలేదు లేదా లోపించలేదు.

## ప్రవచనాత్మక ప్రకటన

యేసు నామములో నా ధనము, స్వస్థత, పదోన్నతి మరియు సమస్తము సమకూర్చబడ్డాయి. నేను నా సేకరణలను సేకరిస్తున్నాను. యేసు నామములో నాకు ఏ లోటు లేదు. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
2 పేతురు 1:3

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: న్యాయాధిపతులు 20:12-21:25; రూతు 1:1-2:13



శనివారం, మార్చి 22

# ఆధ్యాత్మిక ప్రముఖులు

అపొస్తలుల కార్యములు 19:15
**అందుకు ఆ దయ్యము నేను యేసును గుర్తెరుగుదును, పౌలును కూడ ఎరుగుదును, గాని మీరెవరని అడుగగా**

భౌతిక ప్రపంచం వివిధ కారణాల వల్ల ప్రసిద్ధి చెందిన 'ప్రముఖులు' అని పిలువబడే వారితో నిండి ఉంది. ఈ భౌతిక ప్రపంచంలో ప్రముఖులు ఉన్నారు కానీ, భూమిపై ప్రముఖులుగా ఉండి ఆధ్యాత్మిక ప్రపంచంలో తెలియని వారిగా ఉండటము సాధ్యమే. ఈ రోజు మన లేఖనాన్ని చూడండి-స్కెవ కుమారులు వారి తండ్రి పాస్టరు అయిన కారణమును బట్టి వారు సంఘములో ప్రసిద్ధి చెంది ఉండవచ్చు, కానీ ఆధ్యాత్మిక ప్రపంచంలో, వారు కనీసం తెలియదు.

ఆ దెయ్యము "పౌలును కూడ ఎరుగుదును" అని చెప్పినప్పుడు, 'ఎరుగుదును' అనే పదానికి అర్థం ఎవరితోనైనా పరిచయం మరియు అనుభవపూర్వక జ్ఞానాన్ని కలిగి ఉండటం. పౌలు ఆత్మీయంగా చాలా ప్రసిద్ధి చెందాడు, దయ్యాలకు కూడా అతని గురించి తెలుసు మరియు అవి భౌతిక రాజ్యంలో కూడా అతనితో వాదించలేకపోయాయి. మీరు దేవుని వాక్యముతో పోషించబడండి మరియు ఆత్మలో గుర్తింపు పొందే వరకు ప్రార్థించండి. ఆధ్యాత్మిక ప్రముఖులుగా ఉండండి మరియు మీరు ఆత్మలో ప్రసిద్ధి చెందితే, ఏ భౌతిక శక్తి మీ ముందు నిలబడదు. మీరు యేసు నామములో గమ్యము దాటువారు.

## ప్రవచనాత్మక ప్రకటన

దేవుని వాక్యమే నా ప్రమాణము. నేను వాక్యము ద్వారా కృపలో ఎదుగుతాను. యేసు నామములో నేను ఆత్మీయంగా మరియు భౌతికంగా ఆధిపత్యం చెలాయిస్తాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
రోమా 15:17

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: రూతు 2:14-4:22; 1 సమూయేలు 1



ఆదివారం, మార్చి 23

# ప్రపంచవ్యాప్త ప్రేక్షకులు

మత్తయి 28:19-20
**కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను.**

ప్రభావ గోళం అనేది ఒక వ్యక్తి లేదా సంస్థ ప్రభావితం చేసే ప్రాంతాన్ని సూచిస్తుంది. అది ఒక వ్యాపారము కావచ్చు, ఎంతవరకు ఆ సంస్థ ప్రభావితం చేయగలదో సూచిస్తుంది. ఈ రోజు మన లేఖనం, దేవుడు మనల్ని ప్రపంచవ్యాప్త ప్రేక్షకుల కొరకు పిలిచాడని చూపిస్తుంది. ఆయన మనల్ని సమస్త జనులను శిష్యులనుగా చేయడానికి పిలిచాడు, చిన్న గ్రామాలు లేదా చిన్న సమూహాలు మాత్రమే కాదు. ఆయన అమెరికా, ఆఫ్రికా లేదా ఆసియా మొత్తాన్ని మీ సమూహాలు లాగా మార్చాలని కోరుకుంటున్నారు.

మీరు స్థానికంగా ఉండలేనంత ప్రపంచ వ్యాప్తి చెందిన వారు. మీ స్థానిక పరిసరాలకు మిమ్మల్ని మీరు పరిమితం చేయవద్దు. ప్రతిదానిపై దేవుని-రకమైన (God-Kind) దృక్పథాన్ని కలిగి ఉండండి; మీరు గొప్ప దాని కొరకు పిలువబడ్డారు. మీ దర్శనము లేదా ఆలోచన, దానిని స్థానికంగా కాకుండా ప్రపంచవ్యాప్తం చేయండి. మీరు సేవించే దేవుడు పట్టుపురుగు గూడులో లేడు; ఆయన అన్నింటినీ యేలుచున్నారు మరియు అన్నింటికీ ఆయనే యజమాని. ఈ రోజు బయటకు వెళ్లి యేసు నామములో ప్రాంతాలను జయించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

సమస్త దేశములు నా కొరకు వేచి ఉన్నాయి మరియు ఈ రోజు నేను దేవుని మహిమ బయలుపర్చబడుట కొరకు ఎంచుకున్నాను. యేసు నామములో ఏదీ నన్ను అడ్డగించదని నేను ఆజ్ఞాపిస్తూ, ప్రకటిస్తున్నాను. ఆమెన్

**తదుపరి అధ్యయనం**
యిర్మీయా 1:10

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 2-4




సోమవారం, మార్చి 24

# అసాధారణ వ్యూహకర్త

యోహాను 14:26
ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.

గొప్ప సంస్థలు లేదా దేశాలు గొప్ప వ్యూహాల యొక్క ఫలితం. సరైన వ్యూహాలు గొప్పవారిని సామాన్యుల నుండి వేరు చేయడానికి మూలకం. ప్రస్తుతం, మీరు మీ పరిస్థితి నుండి బయటకు రావడానికి కావాల్సినది ఒక ఖచ్చితమైన వ్యూహం. మీ ప్రశ్న ఏమిటంటే, మరి ఆ గొప్ప వ్యూహం ఏమిటి లేదా నేను ఆ వ్యూహాన్ని ఎక్కడ పొందగలను?

బైబిలు పరిశుద్ధాత్మను ఆశ్చర్యకరుడు ఆలోచనకర్తగా నిర్వచిస్తుంది, పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణమైన అర్థము అసాధారణ వ్యూహకర్త అని. ఆయనకు మీ పరిస్థితుల నుండి మిమ్మల్ని బయటకు తీసుకురావడానికి అన్ని మార్గాలు ఉన్నాయి. ప్రార్థించండి మరియు పరిశుద్ధాత్మతో సంభాషించడానికి సమయం కేటాయించండి; ఆయన అన్నింటిలో మీ సహచరుడు, మరియు ఆయన మీకు అన్ని విషయాల్లో మార్గనిర్దేశం చేస్తాడు. దేవునికి ప్రార్థించండి మరియు పరిశుద్ధాత్మను సంప్రదించండి, తద్వారా మీరు ప్రతి విషయంలోనూ మార్గనిర్దేశం పొందుతారు. యేసు నామంలో విజయం మరియు సఫలత మీదే.

## ప్రవచనాత్మక ప్రకటన

పరిశుద్ధాత్మ నా సహచరుడు; నా జీవితకాలమంతయు నేను సరైన మార్గనిర్దేశం చేయబడతాను. యేసు నామములో నా వ్యాపారం వర్ధిల్లుతూనే ఉంటుంది. విజయం నాదే మరియు అభివృద్ధి నా రోజువారీ సాక్ష్యం. ఆమేన్.

తదుపరి అధ్యయనం
యోహాను 16:13

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 5:1-9:10



మంగళవారం, మార్చి 25

# క్రొత్త ద్రాక్షారసము

లూకా 5:37
**ఎవడును పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షారసము పోయడు; పోసినయెడల క్రొత్త ద్రాక్షారసము తిత్తులను పిగుల్చును, రసము కారిపోవును, తిత్తులును పాడగును.**

దేవుడు క్రియాశీలి. మిమ్మల్ని మరియు మీ కుటుంబాన్ని ఆశ్చర్యపరిచేందుకు ఏదో ఒక నూతనమైన దాన్ని ఎల్లప్పుడూ కలిగి ఉంటాడు. దేవుడు మీ మధ్య ఒక నూతనమైన కార్యము చేస్తాను అని చెప్పాడని తెలియక చాలా మంది పాత పద్ధతుల్లో మరియు కార్యకలాపాల్లో చిక్కుకుని ఉన్నారు. బైబిలు చెప్తుంది, ఎవడును పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షారసము పోయడని; పోసినయెడల తిత్తులు పిగుల్చును. దేవుడు ఆశీర్వదించడానికి ముందు మిలో మీరు స్వీకరించే సామర్థ్యాన్ని సృష్టించుకోవాలి. మీ ఆత్మలో ముందుగా ఊహించిన పాత పద్ధతులన్నీ తొలగించి, మీ జీవితములో నూతనమైన కార్యము చేయడానికి దేవునిని అనుమతించండి. కొత్త ఆశీర్వాదాలను కలిగి ఉండటానికి కొత్త తిత్తులుగా ఉండండి.

మీ పాత స్వభావం సోమరితనం మరియు పిరికితనముతో నిండి ఉండవచ్చు, కానీ నేడు, పరిశుద్ధాత్మ శక్తి ద్వారా నియమాన్ని మార్చండి. మీరు ఈ మాటను స్వీకరించినప్పుడు, మీ ఆత్మలో నవీకరణ జరుగుతోంది, తద్వారా మీరు ప్రభువు యొక్క సరికొత్త ఆశీర్వాదాలను పొందగలరు. మీరు సామాన్యులు కాదు, ఇతరుల మాదిరిగా కాదు; అన్ని రకాల లౌకిక నియమాలను విసర్జించి, దైవత్వానికి చోటు కల్పించండి. దేవుడు తప్పకుండా మీ జీవితంలో నూతనమైన కార్యము చేస్తాడని ఈ రోజు నేను ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను కొత్త ద్రాక్షా రసమును కలిగి ఉండే కొత్త పాత్రను. యేసు నామములో ఆస్తులు, వ్యాపారాలు, పరిచర్య మరియు సమస్తమును స్వాధీనము చేసుకునే కృప నాకు అందుబాటులో ఉంది. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
ఎఫెసీయులకు 4:23-24

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 9:11-12:18




బుధవారం, మార్చి 26

# ఆధ్యాత్మిక గుర్తింపు

1 కొరింథీయులకు 13:12
ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము; అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగియున్నాను; అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును.

మీ గుర్తింపు అనేది అంతా నిశ్శబ్దంగా ఉన్నప్పుడు మీ కొరకు తలుపులు తెరిచే ఒక శక్తి. మీ దేశ అధ్యక్షుడు రోడ్డు మీద డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, అన్నీ స్తంభింపజేయడానికి కారణమేమిటంటే వస్తున్న వ్యక్తి యొక్క గుర్తింపును తెలుసుకోవడం. ఎవరైనా ఉన్నతమైన వ్యక్తి వస్తున్నారనే అవగాహన మిమ్మల్ని ఒక నిర్దిష్ట రీతిలో సులభంగా ప్రవర్తించేలా చేస్తుంది. దేవుని బిడ్డలుగా మన గుర్తింపు అనేది ఆధ్యాత్మిక మరియు భౌతిక ప్రపంచాలను నియంత్రించడానికి ఆత్మలో మనకు శక్తిని ఇస్తుంది.

లేఖనాలు మరియు ప్రసంగాల ద్వారా మనము దేవుని వాక్యాన్ని ఎంత ఎక్కువగా గ్రహిస్తామో, అంతా ఎక్కువగా మనము దేవుని స్వరూపంలోకి రూపాంతరం చెందుతామని బైబిలు నిర్ధారిస్తోంది. మనము దేవుని స్వరూపంలో సృష్టించబడినందున మన అసలు గుర్తింపు మనకు లభిస్తుంది. అపజయానికి చోటు లేదు; దేవుని దృష్టిలో మీరు ఎవరో మీకు తెలుసు. మీరు తీర్పు తీర్చబడలేదు; మీరు ప్రేమించబడ్డారు మరియు మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు. లేచి మీ జీవితానికి బాధ్యత వహించండి. యేసు నామములో మీరు దేవుని కనుపాప వలె ఉన్నారు. ఆమెన్.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను పైనుండి జన్మించాను, మరియు పరిస్థితులకు అతీతంగా జీవిస్తున్నాను. అపజయము నా భాగము కాదు. నేను యేసు నామములో సమృద్ధిగా జీవించడం కొనసాగిస్తాను. ఆమెన్.

తదుపరి అధ్యయనం
2 పేతురు 2:9

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 12:19-14:42



గురువారం, మార్చి 27

# పరలోక మద్దతు

1 సమూయేలు 17:45
**దావీదు—నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి వచ్చుచున్నాను.**

మీరు రహదారి మూసివేయుబడిన చోట ఒక చిన్న పోలీసు మహిళను చూచినప్పుడు, ఆమె మిమ్మల్ని సులభంగా ఆపగలదు మరియు మీరు ఖచ్చితంగా విధేయత చూపుతారు. మీరు విధేయత చూపడానికి కారణం ఆమె ఒక అధికారి కావడంవల్ల కాదుకానీ ఆమెకు మద్దతునిచ్చే దానివల్ల. ఆమె ఆకారములో చిన్నదిగా ఉండవచ్చు, కానీ ఆమె వెనుక అన్ని అధికార శ్రేణులతో కూడిన మొత్తం ప్రభుత్వం ఉంది. ఇదంతా మీకు ఏది మద్దతు ఇస్తుంది అనే దాని గురించి. దావీదు గొల్యాతుతో పోలిస్తే ఆకారంలో చాలా చిన్నవాడు, కానీ అతనికి పరలోకపు మద్దతు ఉంది.

మీరు కూడా పైనుండి శక్తిచే మద్దతు పొందారు మరియు మీలో ఉన్నవాడు గొప్పవాడు. యేసు నామములో ప్రతి సవాలును మరియు శక్తిని ఎదుర్కోండి. మీరు సులభంగా విజయం సాధిస్తారు ఎందుకంటే మీకు ఎలాంటి అర్హత లేదా భౌతిక శక్తి యొక్క మద్దతు లేదు కానీ పరలోక మద్దతు ఉంది. బయటకు వెళ్లి జయించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

పరలోకమే నా మద్దతు. నేను ప్రతికూలత యొక్క శక్తులకు వ్యతిరేకంగా వస్తున్నాను. పరిశుద్ధాత్మ శక్తి మరియు అభిషేకం ద్వారా నా ద్వారాలు తెరవబడ్డాయి. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 13:5

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 14:43-17:25



శుక్రవారం, మార్చి 28

# అత్యధిక విజేతలు

రోమా 8:37
అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.

యుద్ధాలు దశలవారీగా ఉంటాయి: సన్నాహము లేదా సిద్ధపాటు, యుద్ధము మరియు యుద్ధానంతర లేదా విజయ దశ. మనము అత్యధిక విజయము పొందుచున్నాము అని బైబిలు చెప్పినప్పుడు, ఇది ఒక నూతన పరిమాణాన్ని పరిచయం చేస్తుంది. విజేతలు ఇప్పటికీ శత్రువుతో యుద్ధముచేస్తూ పోరాడుతూన్నారు, కాని అత్యధిక విజేతలు ఇప్పటికే గెలిచి విజయంతో కూర్చొని ఉన్నారు. వారు పోరాడే స్థాయిని మించిపోయారు కాబట్టి వారు ఇతరులు పోరాడడాన్ని చూస్తారు.

శత్రువు వేల సంవత్సరాల క్రితం సిలువపై ఓడిపోయాడు. ఇప్పుడు యుద్ధం యొక్క దోపుడు సొమ్మును అనుభవించడానికి ఇది మన సమయం. సాతాను మరియు అతని సహచరులందరూ మన పాదాల క్రింద ఉన్నారు–వారు అక్కడికే చెందినవారు. యేసు నామములో మీరు విజయ స్థానంలో కూర్చొన్నందున ఏదీ మిమ్మల్ని ఎదిరించదు.

## ప్రవచనాత్మక ప్రకటన

నేను శత్రువుతో పోరాడే స్థాయిని దాటిపోయాను. యేసు నామములో ఇప్పటికే అతనిని ఓడించాను. యేసుక్రీస్తు నామములో నా విజయం, అభివృద్ధి మరియు ఎదుగుదల నిశ్చయం. ఆమెన్.

తదుపరి అధ్యయనం
యోహాను 19:30

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 17:26–19:24



శనివారం, మార్చి 29

# ప్రాంతీయ నియంత్రణ

అపొస్తలుల కార్యములు 9:10
**దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు—అననీయా, అని అతనిని పిలువగా అతడు—ప్రభువా, యిదిగో నేనున్నాననెను.**

ఒక రాష్ట్ర అధిపతి ఒక ప్రదేశానికి ప్రయాణిస్తున్నప్పుడు, ఆ ప్రాంతము అధిక భద్రతా ప్రదేశంగా మారుతుంది. ఎక్కడికక్కడ పోలీసులు మరియు భద్రతా సిబ్బంది ఉంటారు. అటువంటి వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు, పలుకుబడిగల ఎవరో వ్యక్తి సమీపంలో ఉన్నారని మీరు వెంటనే గ్రహిస్తారు. ఇది ఒక ప్రాంతముపై భౌతిక ఆధిపత్యం, కానీ దేవుని బిడ్డగా మీరు కలిగి ఉండగలిగే ఆధ్యాత్మిక ఆధిపత్యం కూడా ఉంది.

అననీయా ప్రార్థనల ద్వారా నియంత్రించబడే ప్రాంతంలోకి పౌలు ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు, అతను వెలుగుతో కొట్టబడ్డాడు. దేవుని బిడ్డగా మీ జీవితము, సాతాను మరియు అతని సహచరులకు నిషేధించబడిన ప్రదేశం. ఆధ్యాత్మిక ప్రపంచంలో ప్రార్థనలు నిల్వ చేయండి మరియు శత్రువుల కుతంత్రాలకు వ్యతిరేకంగా ఒక అడ్డును నిర్మించండి. మీరు ఈ రోజు ప్రార్థన చేస్తున్నప్పుడు, మీరు దెయ్యానికి మరియు అతని అన్ని పరికరాలకు వ్యతిరేకంగా ఒక కోటను సృష్టిస్తున్నారు. యేసు నామములో మీరు విజయం మరియు అధికారంలో నడుస్తూనే ఉంటారు.

## ప్రవచనాత్మక ప్రకటన

నా జీవితము దెయ్యానికి మరియు అతని సహచరులకు ఒక నిషేధించబడిన ప్రదేశం. యేసు నామములో నా జీవితాన్ని లక్ష్యంగా చేసుకున్న చీకటి యొక్క ప్రతి పనిని నేను ఎదిరిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
యిర్మీయా 1:10

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 20-22



ఆదివారం, మార్చి 30

# పర్యావరణ నిర్విషీకరణ(శుద్ధి)

మార్కు 5:10
**తమ్మును ఆ దేశములోనుండి తోలివేయవద్దని ఆయనను మిగుల బతిమాలుకొనెను.**

యేసు అపవిత్రాత్మ పట్టినవానినుండి దయ్యములను(సేన) వెళ్లగొట్టుచుండగా, అవి ఆ దేశములోనుండి తోలివేయవద్దని ఆయనను మిగుల బతిమాలుకొనెను. అవి ఆ మనిషిలో ఉండటం చర్చించలేని విషయమైనప్పటికి ఆ ప్రాంతంలో ఉండటానికి యేసుక్రీస్తుతో చర్చించడానికి ప్రయత్నించాయి. అవి ఆ వ్యక్తిని వదిలిపెట్టడానికి సిద్దంగా ఉన్నాయి, కాని ఆ వాతావరణాన్ని కాదు. మీరు ఒక వ్యక్తిగా విడుదల పొంది ఉండవచ్చు, కానీ ఇప్పటికీ కలుషితమైన వాతావరణంలో పని చేస్తు లేదా జీవిస్తు ఉండవచ్చు. మీ పిల్లలు విడుదల పొంది ఉండవచ్చు, కానీ దెయ్యాలతో నిండిన పాఠశాలలో నేర్చుకుంటున్నారు.

దేవుని వాక్యము మరియు ప్రార్థన నిర్విషీకరణకు ఒక ఔషధము. మీరు వాక్యములోను, యేసుక్రీస్తు గురించిన జ్ఞానములోను ఎదిగినప్పుడు మీ పర్యావరణం మొత్తం మీ వాతావరణానికి ప్రతిస్పందిస్తుంది. మీరు చిన్నవారు కాదు కానీ, కోటలను కూల్చగల శక్తివంతులు. మీ కార్యాలయం, గృహము మరియు మీకు అనుసంధానించబడిన ప్రతి వాతావరణం యేసు నామములో విడుదల పొంది ఉందని ఆజ్ఞాపించండి మరియు ప్రకటించండి.

## ప్రవచనాత్మక ప్రకటన

నా కుటుంబం అన్ని రకాల దెయ్యముల నుండి విడుదల పొంది ఉంది. నేను నా ప్రాంతాన్ని దేవుని ఆత్మతో నింపమని ఆజ్ఞాపిస్తున్నాను. నేను ఎక్కడ అడుగు పెట్టినా దెయ్యాలు వణికిపోతాయి. నా వ్యాసార్థం దెయ్యాలకు నిషేధించబడిన ప్రదేశం. హల్లెలూయా.

**తదుపరి అధ్యయనం**
హెబ్రీయులకు 4:12

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 23:1–25:31



సోమవారం, మార్చి 31

# గతాన్ని వెనుక విడిచిపెట్టి

నిర్గమకాండము 14:29
**అయితే ఇశ్రాయేలీయులు ఆరిననేలను సముద్రము మధ్యనున్నప్పుడు ఆ నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను గోడవలె నుండెను.**

ఇశ్రాయేలీయులు ఐగుప్తు బానిసత్వపు కాడి నుండి దూరంగా వెళ్తున్నపుడు, వారు ఆరిన నేలపై ఎర్ర సముద్రమును దాటేలా ప్రభువు చూసుకున్నాడు. వారు ఐగుప్తు బురదతో కనానులోకి ప్రవేశించడం ఆయనకు ఇష్టం లేదు. వారు బానిసత్వాన్ని, పేదరికాన్ని మరియు బాధను వెనుక విడిచిపెట్టారు. దేవుడు, వారి కొత్త జీవితంలో అలాంటివేవీ వెంబడించాలని కోరలేదు. మీరు ఈ లోకంలో ఉండి ఉండవచ్చు, లేదా మీరు ఇప్పుడే క్రీస్తును స్వీకరించి ఉండవచ్చు–ఐగుప్తు యొక్క అవశేషాలకు ఇక చోటు లేదు. మీరు రూపాంతరం చెందుతున్నారు–యేసు యొక్క జీవితంగా రూపాంతరం చెందుతున్నారు.

యేసుక్రీస్తులో, మీరు ఖచ్చితంగా ఒక నూతనమైన సృష్టి. మీ గత పాపాలకు మరియు తప్పులకు ఎక్కడా చోటు లేదు. మీ ప్రాచీన స్వభావం పాపం చేసింది మరియు అది ఎప్పుడో పోయింది. ఇకపై ఐగుప్తు బురద మీతో కనానులోకి అనుసరించదు. యేసులోని మీ నూతన జీవితంలో అనారోగ్యానికి మరియు పేదరికానికి చోటు లేదు. మనము ఈ మాసాన్ని ముగించి క్రొత్త మాసంలోకి ప్రవేశిస్తున్నప్పుడు, యేసు నామములో ఎటువంటి అపజయము, ఆలస్యము లేదా తిరస్కారము ఈ క్రొత్త మాసములోకి ప్రవేశించదు.

## ప్రవచనాత్మక ప్రకటన

నా గతం ముగిసింది; నాలో క్రీస్తు జీవము ఉంది. ఆయనే సమస్త మహిమకు నిరీక్షణయైయున్నాడు. దేవుడు నా జీవితంలోని ప్రతి అంశంలో ఒక నూతనమైన కార్యము చేస్తున్నాడని నేను ఆజ్ఞాపిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. ఆమెన్.

**తదుపరి అధ్యయనం**
యెషయా 43:19

365 రోజుల బైబిల్ పఠన సవాలు
నేటి మీ లేఖనము: 1 సమూయేలు 25:32–30:10

- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

# మన ప్రభువైన యేసుక్రీస్తు

మన ప్రభువైన యేసుక్రీస్తు క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం, ఆయన జీవితం మరియు బోధనలు చరిత్ర గమనాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. మన ప్రభువైన యేసుక్రీస్తు తన అసమాన కరుణకు, జ్ఞానానికి, ఆయన చేసిన అద్భుత కార్యాలకు ప్రసిద్ధి చెందారు. ఆయన సందేశం ప్రేమ, క్షమాపణ మరియు నిత్యజీవం యొక్క వాగ్దానంపై కేంద్రీకృతమై ఉంటు, ఆయనను విశ్వసించే వారందరికీ నిరీక్షణ మరియు విమోచనను ఇస్తుంది. తన పరిచర్యలో, ఆయన యూదయ దేశాల్లో పర్యటిస్తు, రోగులను స్వస్థపరిచారు, బాధలో ఉన్నవారిని ఓదార్చారు మరియు దేవుని శాశ్వతమైన రాజ్యం గురించి బోధించారు.

యేసుక్రీస్తును మీ వ్యక్తిగత ప్రభువుగా మరియు రక్షకునిగా స్వీకరించడం అంటే ఆయన బోధనలను అంగీకరించడం మరియు మీ జీవితంలోకి ఆయన రూపాంతరమైన ఉనికిని ఆహ్వానించడం. ఇది విశ్వాసం, ప్రేమ మరియు మోక్షానికి సంబంధించిన వాగ్దానంపై ఆధారపడిన ఆధ్యాత్మిక నెరవేర్పు దిశగా ప్రయాణం.

మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము బలమును, నిరీక్షణను, నిత్య శాంతికి మార్గాన్ని కనుగొంటాము. సంపూర్ణముగా చేయబడుట, లేదా రక్షింపబడుట, అంటే దేవునికి మరియు మన జీవితముల కొరకు ఆయన ప్రణాళికకు మరియు ఉద్దేశ్యమునకు లోబడియుండుట. ఇది మన పాత మార్గాలను విడిచిపెట్టి, యేసుక్రీస్తు వైపు తిరగడం, మన పాపాలను క్షమించమని మరియు ఆయనలో మనకు కొత్త జీవితాన్ని ఇవ్వమని అడగడం.

రోమీయులకు 10:9 ఇలా చెప్తుంది:
"అదేమనగా–యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు."

రక్షణ అనేది దేవుడు మనకు ఇచ్చిన ఉచిత వరం మరియు మనం ఆయన పిల్లలు అవుతాము. ఇది దేవుని కుటుంబంలో తిరుగులేని అంగీకారం మరియు ఆయన సృష్టిలోని మిగిలిన వాటికి భగవంతుని ప్రతిబింబించే ఉద్దేశ్యంతో జీవితాన్ని పూర్తిగా మరియు సంపూర్ణంగా జీవించడానికి ఇది ఒక సాధికారత.

# మీరు యేసు క్రీస్తును స్వీకరించారా?

ఈ ప్రార్థనను ప్రార్థించుట ద్వారా యేసు క్రీస్తును మీ జీవితములోనికి ప్రభువుగా స్వీకరించుటకు మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము

"ఓ ప్రభువైన దేవ, యేసు క్రీస్తు నామములో నేను మీ దగ్గరకు వచ్చుచున్నాను, సజీవుడగు దేవుని కుమారుడైన యేసు క్రీస్తు నందు నేను నా పూర్ణ హృదయముతో విశ్వసిస్తున్నాను. ఆయన నా కోసం మరణించాడనియు దేవుడు ఆయనను మృతులలో నుండి తిరిగి లేపారనియు నేను నమ్ముచున్నాను. ఆయన ఈ రోజు సజీవుడిగా ఉన్నారని నేను నమ్ముచున్నాను. ఈ రోజు నుండి యేసు క్రీస్తుని నా జీవితమునకు ప్రభువుగా నా నోటితో ఒప్పుకొనుచున్నాను. ఆయన ద్వారా మరియు ఆయన నామములో నాకు నిత్యజీవమున్నది. నేను క్రొత్తగా జన్మించి ఉన్నాను. నా ఆత్మను రక్షించినందుకు ప్రభువా నీకు వందనములు! నేను ఇప్పుడు దేవుని బిడ్డను. హల్లెలూయ!"

అభినందనలు! మీరు ఇప్పుడు దేవుని బిడ్డగా ఉన్నారు


To receive more information on how you can grow as a Christian, please get in touch with us on

**UK: +44 3333 448 612 / USA +1 240 781 6942**
**RSA +27 51 004 0209**

www.uebertangel.org | www.goodnewsworld.com

# సంరక్షణ కొరకు లేఖన భాగం

## యెషయా 54.

14 నేను ధృడంగా నిర్మించబడ్డాను, నీతిగలవాడనై
స్థాపింపబడ్డాను. ప్రతి సమస్యకు దూరంగా ఉన్నాను-
భయపడటానికి ఏమీ లేదు! భీతికి లేదా బెదురుకు దూరంగా
ఉన్నాను – అది దగ్గరకు కూడా రాదు !

15 నాపై ఎవరైనా దాడి చేస్తే, దేవుడు వారిని పంపాడని నేను
ఒక్క క్షణం కూడా ఆలోచించను. మరియు ఎవరైనా నాపై
దాడిచేయవలసి వస్తే, దాని వల్ల ఏమీ జరగదు.

16. అగ్నిగల కొలిమి నుండి మరణాయుధమును రూపింప గల
కుమ్మరిని సృజించిన దేవుడు, దాని నాశనము చేయు వానిని
కూడ సృజించెను.

17 కానీ నాకు హాని కలిగించే ఏ ఆయుధము ఎన్నడును
రూపింపబడలేదు. నన్ను నిందించు వారెవరైనను
అబద్ధికులుగా కొట్టివేయబడుదురు. నేను దేవుని సేవకుడిని
గనుక దేవుడు నాకు ప్రతిదీ ఉత్తమమైనదిగా చేయునని
ఆశించుచున్నాను.

దేవుడు నాతో చెప్పునది ఇదే మరియు
యేసు నామములో ఇది విఫలము కాదు

TRANSLATED FROM THE MESSAGE BIBLE IN ENGLISH

# మీ రోజువారీ ప్రవచన మార్గదర్శి

ఈ రోజువారీ శుభ సమాచారము, ప్రధాన సంచిక తో పాటు ఇప్పుడు యవ్వనుల మరియు పిల్లల సంచికగా అందుబాటులో ఉన్నాయి, ఈ రోజువారీ ప్రవచన వాక్యము ప్రవక్తయైన యూబర్ట్ ఏంజెల్ గారి హృదయం నుండి నేరుగా మీకు అందించబడుతుంది. ఈ సంచికలు దేవుని వాక్యాన్ని మీ కుటుంబంలోని ప్రతి ఒక్కరికి జీవముగా ఇవ్వడానికి రూపొందించబడ్డాయి. పిల్లల సంచిక: విశ్వాసము, ప్రేమ మరియు దేవుని వాగ్దానాలను ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన రీతిలో పరిచయం చేస్తుంది, అయితే యవ్వనుల సంచిక: ఆధ్యాత్మిక జ్ఞానము మరియు బలముతో జీవితాన్ని నడిపించడానికి లోతైన అవగాహనను వారికి అందిస్తుంది. ప్రతిరోజూ, మీ వయస్సుతో సంబంధం లేకుండా, దేవునితో మీ నడకకు అనుగుణంగా ప్రవచనాత్మక మార్గదర్శకత్వం పొందండి! ఈ రోజు మీ ఉచిత ప్రతిని పొందండి మరియు ఈ అవకాశాన్ని వదులుకోవద్దు.




SCAN ME

- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

@GOODNEWSDAILYDEVOTIONAL

WWW.GOODNEWSDAILYDEVOTIONAL.COM

# ఒక ప్రపంచవ్యాప్త దార్శనికతకు ఒక ప్రపంచవ్యాప్త బడ్జెట్ అవసరం

**రోజువారీ శుభ సమాచారము యొక్క భాగస్వామిగా చేరండి**



మీ ఉదార భాగస్వామ్యం మరియు ఆర్థిక సహకారం ద్వారా మేము రోజువారీ శుభ సమాచారమును ప్రపంచంలోని నలుమూలల పంచుకోగలుగుతున్నాము మరియు అత్యంత గౌరవనీయులైన ప్రవక్త యుబెర్ట్ ఏంజెల్ గారి బోధనల ద్వారా మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శుభ సమాచార ప్రత్యక్షత గురించి తెలియని వారికి తెలియజేయండి.

సువార్తను మరింత వ్యాప్తి చేయడంలో సహాయపడేందుకు మేము మా మిషనరీ ప్రయాణాలైన గుడ్ న్యూస్ ఆన్-ది-గో కార్యక్రమం మరియు అడాప్ట్ ఎ నేషన్/లాంగ్వేజ్(ఒక దేశంను/భాషను దత్తత తీసుకో) ద్వారా రోజువారీ శుభ సమాచారమును అనువదించి, ముద్రించి మరియు పంపిణీ చేయుచున్నాము. ఈ ప్రపంచవ్యాప్త దార్శనికతలో భాగస్వామిగా, వాటాదారుగా అవ్వండి మరియు రోజువారీ శుభ సమాచారము అను మా సందేశకుడైన ఏంజెల్ ద్వారా దేవుని దివ్య సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలకు తీసుకువెళ్ళడంలో మాతో చేరండి.

\- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

@GOODNEWSDAILYDEVOTIONAL

**PARTNER AT: WWW.GOODNEWSDAILYDEVOTIONAL.COM**



# స్వస్థత సులభం

ప్రవక్తయైన యూబర్ట్ ఏంజెల్ గారు, ప్రభువుతో మానవాతీతమైన సంఘటనలో పొందిన దైవిక ఆదేశమును నెరవేర్చడానికి దేవుడు ఏర్పరచుకొనిన సాధనమైయున్నారు. ఈ దర్శనములో దేవుడు, స్వస్థత పరిచర్య చేయమని మరియు ఆయన యొక్క స్వస్థతా శక్తిని లోకమంట వ్యాపింప చేయమని ఆదేశించారు. ఈ ఆదేశము ద్వారా, దేవుని స్వస్థపరిచే శక్తిని లోకానికి తెలియజేసే బాధ్యతను ప్రవక్తయైన యూబర్ట్ ఏంజెల్ గారికి అప్పగించబడింది. పరిశుద్ధాత్మ ద్వారా మార్గనిర్దేశనం చేయబడి ఆయన విశేషమైన మార్గాల్లో స్వస్థతా పరిచర్యను చేస్తున్నారు, దీని ఫలితంగా లెక్క లేనన్ని అద్భుతాలు జరిగాయి. ప్రజలు భౌతిక స్వస్థతను పొందడము మాత్రమే కాకుండా దేవుని తిరుగులేని మహిమ, మరియు శక్తికి సాక్ష్యామిస్తున్నారు.

ప్రవక్త యూబర్ట్ ఏంజెల్ గారు తన ప్రవచనాత్మక పిలుపుతో పాటు, స్వస్థత మరియు రక్షణ యొక్క ప్రపంచ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో ప్రముఖులుగా ఉన్నారు. ఆయన పరిచర్యలో అనేక ఆత్మలు లోతైన భౌతిక మరియు ఆధ్యాత్మిక మార్పులను అనుభవించారు. ప్రజలు తమ స్వస్థతను పొందుతున్నప్పుడు అనేకులు రక్షణను కూడా స్వీకరించారు, దేవుని ప్రేమ మరియు విమోచన యొక్క పరిపూర్ణతను అనుభవిస్తున్నారు. ప్రభువు ఆజ్ఞకు విధేయత చూపడం ద్వారా ప్రవక్త యూబర్ట్ ఏంజెల్ గారు అడ్డంకులను అధిగమించి దేవుని దివ్యశక్తిని ప్రదర్శిస్తూ, ప్రపంచవ్యాప్తంగా జీవితాలను రూపాంతర పరుస్తున్నారు.

- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

FOR MORE VISIT: WWW.HEALINGINSTITUTE.ORG









# ఒక భాషకు ఆర్థిక ప్రదాతగా ఉండండి

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హృదయాలలోకి ప్రవేశించగలిగేలా ఈ రోజువారీ శుభ సమాచారమునకు ఆర్థిక ప్రదాతగా మరియు పంచుకోవడం ద్వారా ఈ అద్భుతమైన పయనంలో మాతో చేరండి. మనందరము కలిసి దేవుని కృప యొక్క సువార్త సందేశాన్ని ప్రతి నగరానికి, ప్రతి వీధికి మరియు ప్రతి ఇంటికి ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలలో వ్యాప్తి చేయవచ్చు. ప్రతి నెలా, మా అంకితమైన భాగస్వాములు ఈ రోజువారీ శుభ సమాచారము యొక్క ప్రతులను అనాథాశ్రమాలలో, జైళ్లలో, ఆసుపత్రులలో, వృద్ధ ఆశ్రమంలో, పాఠశాలలలో, ప్రభుత్వ సంస్థలలో మరియు ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని ఇతర ప్రదేశాలలో ప్రజలకు ఉచితముగా పంపిణీ చేస్తారు. ఈ ప్రపంచవ్యాప్త పంపిణీ కార్యక్రమము ఫలితంగా రక్షణ, స్వస్థత, దైవిక వనరు, మరెన్నో సాక్ష్యాలు పొందుచున్నాము. ఒక నూతన ఆరంభం మరియు రేపటి కొరకైనా తాజా ఆశతో ఉన్న వారెవరికైనా అవకాశం ఇవ్వడానికి దేవుని మహిమగల చర్యలో భాగంగా ఉండండి.

- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

**@GOODNEWSDAILYDEVOTIONAL**

**SPONSOR AT: WWW.GOODNEWSDAILY DEVOTIONAL.COM**

బహుళ భాషలలో అందుబాటులో ఉంది

# రోజువారీ శుభ సమాచార సంకలనం




మీ ప్రతిని నేడే
కొనుగోలు చేయండి!

దేవుని వాక్య అన్వేషణ: రోజువారీ శుభ సమాచార సంకలనం ద్వారా ఆధ్యాత్మిక సంపదలను వెలికితీయుట. క్రీస్తులో లోతుగా నాటబడిన జీవితాన్ని అన్వేషించడంలో దేవుని వాక్యానికి అచంచలమైన సమర్పణ మూలస్తంభంగా ఉంటుంది. రోజువారీ శుభ సమాచార సంకలనం సంపుటి-1 ఈ ప్రయాణానికి అసమానమైన వనరును అందిస్తుంది, సువార్తను సుసంపన్నమైన అధ్యయనం చేయడానికి మరియు సులభంగా అర్థం చేసుకోవడానికి నేపథ్య విభాగాలుగా నైపుణ్యంగా నిర్వహిస్తుంది.

- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

WWW.GOODNEWSDAILYDEVOTIONAL.COM

# మా ఆన్ లైన్ హబ్ కు స్వాగతం!
# - ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

మా వెబ్ సైట్ ని సందర్శించండి

WWW.GOODNEWSDAILYDEVOTIONAL.COM


@GOODNEWSDAILYDEVOTIONAL




గుడ్ న్యూస్ డైలీ వెబ్ సైట్ ను సందర్శించడం ద్వారా ప్రతి దినము ప్రేరణ మరియు ఆధ్యాత్మిక అభివృద్ధిని అనుభవించండి. మీ జీవితాన్ని మార్చగల మీ రోజువారీ ప్రవచనాత్మక వాక్యములో మరియు సంపన్నమైన విషయములో అవగాహన పొందండి. మీ విశ్వాసాన్ని బలపర్చడానికి మరియు దేవుని వాక్యములో ఉన్న ఆనందాన్ని కనుగొనడానికి ఉన్న అవకాశాన్ని వదులుకోవద్దు. నేడు గుడ్ న్యూస్ డైలీ వెబ్ సైట్ సందర్శించండి!


For more information visit: www.goodnewsdailydevotional.com
You can also send an email to: gnd@goodnewsworld.com
Or Call At: **USA: +1 (240) 781-6942 UK: +44 333 344 8612**
**ZW: +263 773 195 955 RSA: +27 (51) 004-0209**

ప్రతిరోజూ




Spotify

రోజువారీ శుభ సమాచారముతో తమ దినమును ప్రారంభించే ప్రపంచవ్యాప్త ప్రేక్షకుల సమాజములో చేరండి. స్పాటిఫైలో శుభ సమాచారమును(సువార్తను) వినండి మరియు ప్రవక్తయైన యూబర్ట్ ఏంజెల్ గారి ప్రత్యక్షతలు మరియు బోధనలు ద్వారా ఆధ్యాత్మిక ఎదుగుదల మరియు బైబిలు సత్యాల మార్గంలో ఇది మీ సహచరుడుగా ఉండనివ్వండి.




ప్రతిరోజూ

Youtube

మా యూట్యూబ్ ఛానెల్ ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ శుభ సమాచారము యొక్క ప్రభావమును గురించి నిజ-జీవిత సాక్ష్యాలను మీకు అందిస్తున్నాము. మొదటి స్థానంలో ఉన్న సంచికగా, ఇది లెక్కలేనన్ని జీవితాలను ప్రభావితం చేసింది, నిరీక్షణ, ప్రేమ మరియు విశ్వాసం యొక్క సందేశాన్ని వ్యాపింప చేస్తుంది. ప్రవక్తయైన యూబర్ట్ ఏంజెల్ గారి యొక్క లోతైన బోధనల ద్వారా, రోజువారీ శుభ సమాచారము వ్యక్తిగత పరివర్తనకు, వ్యక్తులు, కుటుంబాలు మరియు పిల్లలను లక్ష్యము మరియు నెరవేర్పుతో జీవించడానికి ప్రేరేపిస్తూ ఒక శక్తివంతమైన సాధనముగా ఉంది.

- ప్రవక్త యూబర్ట్ ఏంజెల్

SUBCRIBE NOW

@GOODNEWSDAILYDEVOTIONAL

WWW.GOODNEWSDAILYDEVOTIONAL.COM


TheGoodNewsWorld Helplines
USA: +1 (240) 781-6942
UK: +44 333 344 8612
ZW: +263 773 195 955
RSA: +27 (51) 004-0209
www.goodnewsworld.com